**గవర్నర్ ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు**

- ఐదురోజుల పాటు సమావేశాల నిర్వహణ
- బిఎసి సమావేశంలో నిర్ణయం
- సమావేశానికి వైకాపా గైర్హాజరు

2



# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక



**తడకమళ్ళ గ్రామంలో ఉన్నటువంటి ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని భూమిలేని దళితులకు పంచాలి - జూలకంటి రంగారెడ్డి**

3



సూర్యాపేట | మంగళవారం | 23-07-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 149 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి

# రూ.పది వేల కోట్లు ఇవ్వండి

- జల్ జీవన్ మిషన్ నిధులు విడుదల చేయండి..
- గ్యాస్ సబ్సిడీ ఓఎంసీలకు ముందుగానే చెల్లించేయండి
- పౌరసరఫరాల శాఖ బకాయిలు విడుదల చేయండి...
- కేంద్ర మంత్రులు సీఆర్ పాటిల్, హర్‌దీప్ సింగ్ పూరీ, జోషిలకు సిఎం రేవంత్ వినతి



న్యూఢిల్లీ,జూలై22(( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు జాతీయ నది పరిరక్షణ ప్డణాళిక కింద రూ.పది వేల కోట్లు కేటాయించాలని జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న మూసీ నదిని దేశంలో మరెక్కడ లేని విధంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులు సి.ఆర్.పాటిల్, హర్ దీప్ సింగ్ పూరీ, ప్రహ్లాద్ జోషిలను ముఖ్యమంత్రి సోమవారం కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలోని మురికి నీరు అంతా మూసీలో చేరుతోందని, దానిని శుద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీలో చేరే మురికి నీరును శుద్ధి చేయడం, వరద నీటి కాల్వల నిర్మాణం, స్థాయి పెంపు, మూసీ సుందరీకరణకు సహకరించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక కింద దక్కన్ పీఠభూమిలోని నదుల పరిరక్షణ, అభివృద్ధికి కేంద్రం యోచిస్తున్నందున మూసీలో కలిసే మురికి నీటి శుద్ధి పనులకు రూ.4 వేల కోట్లు కోట్లు కేటాయించాలని కోరారు. గోదావరి జలాలను ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లతో నింపేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టులకు రూ.6 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ రెండు చెరువులను గోదావరి నీటితో నింపితే హైదరాబాద్ నీటి ఇబ్బందులు తీరడంతో పాటు మూసీ నది పునరుజ్జీవనానికి తోడ్పడుతుందని


మిగతా 2వ పేజిలో..




### నేటినుంచి తెలంగాణ అసెంబ్లీ

## బడ్జెట్ సమావేశాలు

**దివంగత లాస్య నందితకు నివాళి**

హైదరాబాద్,జూలై22(( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 11 గంటలకు శాసనసభ ప్రారంభమవుతుంది. అనంతరం దివంగత ఎమ్మెల్యే లాస్య నందితకు అసెంబ్లీ సంతాపం తెలుపునున్నది. లాస్య నందితకు సంతాపం తెలిపే తీర్మానాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సభలో ప్రవేశపెడుతారు. సంతాపం అనంతరం శాసనసభ నిరవధికంగా వాయిదాపడనున్నది. సభ వాయిదా అనంతరం సభా వ్యవహారాల కమిటీ భేటీ కానున్నది. ఈ సందర్భంగా బడ్జెట్ సమావేశాల పనిదినాలు, అజెండాను బిజినెస్ అడ్వైజరీ కమిటీ ఖరారు చేయనున్నది. శాసనమండలి బుధవారం నుంచి ప్రారంభం అవుతుంది. తాజా సమాచారం ప్రకారం సమావేశాలు ఆగస్ట్ 2 వరకు జరిగే అవకాశం ఉంది. రైతురుణమాఫీ, రైతుభరోసా, ఇతర పలు అంశాలపై సభలో చర్చించే అవకాశం ఉంది. ఆర్థికస్థితి సమా మేడిగడ్డ, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. సమావేశాలకు సంబంధించి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.


మిగతా 2వ పేజిలో..


# రాహుల్‌తో సిఎం, మంత్రుల భేటీ

**రైతురుణమాఫీని వివరించిన సిఎం రేవంత్**

**వరంగల్‌లో కృతజ్ఞత సభకు ఆహ్వానం**



న్యూఢిల్లీ,జూలై22(( నిజం చెపుతాం న్యూస్ )

రెండ్రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తాజాగా అమలు చేసిన రైతు రుణమాఫీ సహా పలు అంశాలపై చర్చించారు. రుణమాఫీ మూడు దఫాలుగా ఇవ్వనున్నామని, మెదటి విడతలో భాగంగా రూ.6వేల కోట్లతో రూ.లక్ష లోపు రుణాలు మాఫీ చేసినట్లు రాహుల్‌కు ముఖ్యమంత్రి వివరించారు. ఈ నెలాఖరున నిర్వహించే వరంగల్ కృతజ్ఞతా సభకు రావాలంటూ రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. సమావేశం అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను మర్యాదపూర్వకంగా కలిసినట్లు డిప్యూటీ సీఎం చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల హామీల్లో


మిగతా 2వ పేజిలో..


# సభలో విపక్షాలు సమయాన్ని వృధా చేస్తున్నాయ్



- సమస్యలను ప్రస్తావించకుండా అడ్డుకునే యత్నాలు
- బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగాలని ఆకాంక్ష : మోడీ

న్యూఢిల్లీ,జూలై22( నిజం చెపుతాం న్యూస్ )

కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన తరువాత ఎన్డీయే సర్కార్ తొలి బడ్జెట్‌ను మంగళవారం ప్రవేశపెట్టబో తోంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మీడియాతో మాట్లాడారు. పార్లమెంటు విలువైన సమయాన్ని ప్రతిపక్షాలు వృథా చేస్తున్నాయని ఆయన విమర్శించారు.'నేను

బరువెక్కిన హృదయంతో చెబుతున్నా... కొందరు ఎంపీలు, ఇతరులను తమ నియోజకవర్గ సమస్యలపై సభలో మాట్లాడే సమయం ఇవ్వకుండా చేస్తున్నారు. రాజకీయ విభేదాలను పక్కనబెట్టి నిర్మాణాత్మక చర్చల్లో పాల్గొనాలి. సభలో నిరసనలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని రాజ్యాంగ విరుద్ధంగా నిశ్శబ్దం చేసేందుకు ప్రయత్నించారని మోదీ అన్నారు. ఇదివరకు జరిగిన సభల్లో రెండున్నర గంటలు నాపై ప్రతిపక్షాలు నోటికొచ్చినట్లు మాట్లాడాయి. ప్రజాస్వామ్య సంప్రదాయాల్లో ఇలాంటి వ్యాఖ్యలకు తావుండదు. వీటన్నింటినీ దేశం నిశితంగా పరిశీలిస్తోంది. విపక్షాలు నిర్మాణాత్మక సలహాలు ఇవ్వాలి. కనీసం ఈ సమావేశాలైనా సజావుగా సాగుతాయని


మిగతా 2వ పేజిలో..




# సార్లూ...జర మమ్మల్ని పట్టించుకోండి....

- అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల మొర..?
- వర్షాకాలం వచ్చిందంటే బాధలు వర్ణనాతీతం
- క్లాస్ రూం,డైనింగ్ హాల్,డార్మేటరీ అన్నీ ఒకే చోట
- అధికారులు,రాజకీయ నాయకులు మీరు ఆలోచించి మాకు ప్రత్యామ్నాయం చూపండి


మిగతా 3వ పేజిలో..


# దేశ ఆర్థిక వృద్ధి 6.5 నుంచి 7 శాతంకు

- 2026 నాటికి ధరల సూచిని 4.1 శాతానికి తగ్గించే లక్ష్యం
- కల్తీ, అనారోగ్యకరమైన ఆహారమే వ్యాధులకు కారణం
- అంచనా వేసిన ఆర్థిక సర్వే..పార్లమెంట్‌కు సమర్పణ

న్యూఢిల్లీ,జూలై22( నిజం చెపుతాం న్యూస్ )

కేంద్ర బడ్జెట్ 2024..ప్రవేశపెట్టే ముందు.. ఆర్థిక సర్వేను పార్లమెంట్ లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టారు. తేదీ లోక్ సభలో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో చాలా కీలకమైన అంశాలు ఉన్నాయి. దేశ ఆర్థిక వృద్ధి 6.5 నుంచి 7 శాతంగా ఉంటుందని అంచనా. మార్కెట్ అంచనాలు చాలా ఎక్కువగా ఉన్నాయని.. అందుకు తగ్గట్టుగా రిస్క్ ఎక్కువగా ఉంటుందని.. అయినా వృద్ధి రేటును కొనసాగుతుందని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ద్రవ్యోల్బణం.. ధరల సూచి 4.5 శాతంగా ఉంటుందని.. 2026 నాటికి ధరల సూచిని 4.1 శాతానికి తగ్గించటమే లక్ష్యంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.

దేశంలోని ప్రజలు 54 శాతం వ్యాధులు, రోగాలకు కల్తీ, అనారోగ్యకరమైన ఆహారమే కారణం అని.. ఈ విషయంలో మార్పు అవసరం అని ఆర్థిక


మిగతా 2వ పేజిలో..


## మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం

**పూర్తిగా దగ్ధం అయిన ఆరికార్డులు**


మిగతా 2వ పేజిలో..


**అసెంబ్లీలో సమీక్షించిన సిఎం చంద్రబాబు**

# దెబ్బతిన్న ఏపిని పునరుజ్జీవింప చేస్తాం

- గత ఐదేళ్లలో విధ్వంస పాలనతో అభివృద్ధి కుదేలు
- 60 శాతం మేరకు తగ్గిన మూలధన వ్యయం
- మూడు రాజధానుల పేరుతో అమరావతి విధ్వంసం
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టడమే తమ ముందున్న లక్ష్యం
- ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగం



అమరావతి,జూలై22( నిజం చెపుతాం న్యూస్ )

ఆంధ్రప్రదేశ్ సమ్మిళిత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తెలిపారు. సీఎం చంద్రబాబు విజనరీ నాయకుడని కొనియాడారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. విభజన వల్ల ఏపీకి నష్టం కలిగింది. రాజధాని హైదరాబాద్‌ను కోల్పోయాం. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక ఏపీ అభివృద్ధి, రాజధాని నిర్మాణానికి ఆయన తీవ్రంగా కృషి చేశారు. 2014-19 మధ్య రాష్ట్రంలో పెట్టుబడుల వరద కొనసాగింది. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక అన్ని రంగాలు నష్టాలను చవిచూశాయి. ఎన్నికల పక్రియలో ప్రజలు చురుగ్గా పాల్గొన్నారు. మార్పు కావాలని ప్రజలు ఆకాంక్షించారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే


మిగతా 2వ పేజిలో..

# మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి రూ.పది వేల కోట్లు ఇవ్వండి

➢ మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి తెలిపారు. జల్ జీవన్ మిషన్ కింద తెలంగాణకు నిధులు విడుదల చేయాలని జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2019 లెక్కల ప్రకారం జల్‌జీవన్ మిషన్ కింద రాష్ట్రంలో 77.60 శాతం ఇళ్లకు నల్లా నీరు అందుతోందని, ఇటీవల తాము చేపట్టిన సర్వేలో 7.85 లక్షల ఇళ్లకు నల్లా కనెక్షన్ లేదని తేలిందని వివరించారు. ఆ ఇళ్లతో పాటు పీఎంఏవై (అర్బన్), (రూరల్) కింద చేపట్టే ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని, ఇందుకు మొత్తంగా రూ.16,100 కోట్లు అవసరమవుతాయని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. 2019లో జల్‌జీవన్ మిషన్ ప్రారంభించినా నేటి వరకు రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదని, ఈ ఏడాది నుంచి నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రిని కోరారు. తెలంగాణలో రూ.500కే గ్యాస్ సరఫరాకు సంబంధించిన సబ్సిడీని ముందుగానే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు (ఓఎంసీ) చెల్లించే సదుపాయాన్ని కల్పించాలని పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి పూరీని పార్లమెంట్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా తమ ప్రభుత్వం రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. తాము ముందుగానే సబ్సిడీ చెల్లిస్తామని.. రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయాలని గ్యాస్ ఏజెన్సీలను గతంలోనే కోరినా సానుకూలత వ్యక్తం కాలేదన్నారు. ప్రస్తుతం వినియోగదారులు సిలెండర్‌కు పూర్తిగా డబ్బులు చెల్లించిన తర్వాత సబ్సిడీ అందుతుండడంతో ఇబ్బందికరంగా ఉందన్నారు. గ్యాస్ సిలిండర్లకు చెందిన సబ్సిడీని ముందుగానే ఓఎంసీలకు చెల్లించేందుకు అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. అలా చేస్తే వినియోగదారులు రూ.500 చెల్లించి సిలిండర్ తీసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ముందుగానే రాయితీని తాము ఓఎంసీలకు చెల్లిస్తున్నందున ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. అలా వీలుకాని పక్షంలో వినియోగదారులకు తమ ప్రభుత్వం చెల్లించే సబ్సిడీని 48 గంటల్లోపు అందేలా చూడాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ధాన్యం సేకరణ, బియ్యం సరఫరాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ నుంచి రావల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి సోమవారం కలిశారు. 2014-15 ఖరీఫ్ కాలంలో అదనపు లెవీ సేకరణకు సంబంధించి రూ. 1468.94 కోట్ల రాయితీని పెండింగ్‌లో పెట్టారని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. అందుకు సంబంధించిన అన్ని పత్రాలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని గుర్తు చేశారు. అందువలన బకాయిపడిన ఆ మొత్తాన్ని విడుదల చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన 89,987.730 మెట్రిక్ టన్నుల బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకొని అందుకు సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రి పూరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. అలాగే 2021 మే నుంచి 2022 మార్చి వరకు నాన్ ఎన్ఎఫ్ఎస్ఏ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఖమ్మం, జహీరాబాద్ ఎంపీలు రామసహాయం రఘురామిరెడ్డి, సురేష్ షెట్కార్, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు.



# దెబ్బతిన్న ఎపిని పునరుజ్జీవంప చేస్తాం

అమరావతి,జూలై22( నిజం చెపుతాం న్యూస్ )

ఆంధ్రప్రదేశ్ సమ్మిళిత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తెలిపారు. సీఎం చంద్రబాబు విజనరీ నాయకుడని కొనియాడారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. విభజన వల్ల ఏపీకి నష్టం కలిగింది. రాజధాని హైదరాబాద్‌ను కోల్పోయాం. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక ఏపీ అభివృద్ధి, రాజధాని నిర్మాణానికి ఆయన తీవ్రంగా కృషి చేశారు. 2014-19 మధ్య రాష్ట్రంలో పెట్టుబడుల వరద కొనసాగింది. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక అన్ని రంగాలు నష్టాలను చవిచూశాయి. ఎన్నికల ప్రక్రియలో ప్రజలు చురుగ్గా పాల్గొన్నారు. మార్పు కావాలని ప్రజలు ఆకాంక్షించారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత సభ్యులపై ఉందని గవర్నర్ అన్నారు. గత ప్రభుత్వ ప్రతీకార రాజకీయాలకే ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని పట్టించుకోలేదు. రాష్ట్ర మూలధన వ్యయం 60 శాతం మేరకు తగ్గింది. జల వనరులు, రవాణా, రోడ్లు, భవనాలు వంటి శాఖలను నిధుల కొరత వెంటాడుతోంది. ఫలితంగా జల వనరులపై మూలధన వ్యయం 56 శాతం మేరకు తగ్గింది. రోడ్లు, భవనాల్లో 85 శాతానికి తగ్గింది. రాష్ట్ర సొంత పన్ను రెవెన్యూ వార్షిక వృద్ధి రేటు 12.8 శాతం నుంచి 8.1 శాతానికి పడిపోయింది. రెవెన్యూ వ్యయం 7.8 శాతం నుంచి 10.5 శాతానికి పెరగ్గా మూలధన వ్యయం వృద్ధి 26.4 శాతం నుంచి 3.4 శాతానికి క్షీణించిందని పేర్కొన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర బిందువుగా భావించిన అమరావతి రాజధాని ప్రాంతం పూర్తిగా నాశనమైంది. అమరావతి కలను నీరుగార్చే ప్రయత్నం చేస్తూ, ప్రభుత్వం వికేంద్రీకరణ పాలన ముసుగులో మూడు రాజధానుల ఆలోచనతో ప్రజలను గందరగోళానికి గురిచేసింది. ఇలాంటి విధ్వంసకర నిర్ణయాలు, వాటి పర్యవసానాలను పట్టించుకోకపోవడం యువతలో, ఉద్యోగార్థులలో అశాంతికి దారి తీసిందని అన్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు అనుకూలంగా చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు. భారతదేశపు రైస్ బౌల్ 'అన్నపూర్ణ'గా ప్రసిద్ధి చెందిన ఈ రాష్ట్రం ఆహార భద్రతను కల్పించడంలో ఇతర రాష్ట్రాలకు మద్దతునిస్తుంది. స్వయం సహాయక బృందం విధానంలో అగ్రగామిగా, పేద మహిళల్లో పారిశ్రామికతత్వం, ఆదాయ మరియు పొదుపు విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో ఆంధ్రప్రదేశ్ ఒక ఉదాహరణగా నిలిచింది. సంక్షేమం మరియు అభివృద్ధికి సంబంధించిన అన్ని రంగాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఉపయోగించడం అనేది రాష్ట్రం దార్శనికతకు మూలస్తంభం అన్నారు. పారదర్శకత లోపించిన గత ప్రభుత్వ దుష్పరిపాలన, గత ఐదేళ్ళ పాలనలో వ్యవస్థల వైఫల్యాలు వివరించేందుకు శ్వేతపత్రాలను విడుదల చేసింది. తగ్గిన రాష్ట్ర ఆదాయం ఫలితంగా అత్యవసరంగా చేయాల్సిన కనీస చెల్లింపు బాధ్యతా వ్యయాన్ని భరించడం నూతన ప్రభుత్వానికి కష్టతరంగా మారింది. జీతాలు, పింఛన్ల భారీ బకాయిలు, సుమారు రూ.10 లక్షల కోట్ల రుణ భారానికి రుణం తిరిగి చెల్లింపులు. విద్యుత్ రంగ బకాయిల చెల్లింపులు, పౌర సరఫరాలు, ఇతర అప్పుల చెల్లింపులు సవాలుగా మారడంతో గత ఐదేళ్లలో మొత్తం అప్పులు

రెట్టింపు కంటే మించిపోయాయని అన్నారు. ప్రభుత్వ పరిపాలనను తిరిగి గాడిలో పెట్టడం చాలా సవాలుతో కూడుకున్న పని అని పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చడం ప్రారంభిం చిందని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి మెగా డిఎస్సి, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, పింఛన్లను పెంపు స్కిల్ గణన ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చామని అన్నారు.

పేదలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు రూ.5 లకే అన్న క్యాంటీన్ల ద్వారా ఆహారం ఇవ్వడం వంటి ట్రేడ్మార్క్ పాలన ప్రారంభించామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో అన్ని ప్రయత్నాలను చేస్తుందని గవర్నర్ విశ్వసించారు. ఇప్పటికే ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి సహా కేంద్రమంత్రులతో సమావేశమై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వివరించామన్నారు. కేంద్ర ప్రభుత్వం చేయూతను అందించి రాష్ట్రానికి ఉదారంగా సహాయాన్ని అందించాలని విజ్ఞప్తులు చేసినట్టు పేర్కొన్నారు. ఆందోళనకరమైన ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకుని రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వానికి సహకరించాలని ప్రజలకు గవర్నర్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత సంక్షోభాన్ని అధిగమించే మార్గాలను అన్వేషించడానికి సమిష్టి ఆలోచన, మేధావులు, విద్యావేత్తలతో విస్తృతమైన చర్చలు అవసరమన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ అనే నూతన అభివృద్ధి నమూనా దృష్ట్యా స్వల్ప, మధ్యస్థ, దీర్ఘకాలిక ప్రణాళికల అభివృద్ధి వ్యవస్థను పునఃప్రారంభించే మార్గాలను అన్వేషించాలి. ఐదేళ్ళలో జరిగిన వాస్తవ నష్టం ఇంతవరకు బహిరంగ చర్చకు రాలేదని గుర్తు చేశారు. ఇప్పుడు విభిన్నమైన, క్లిష్టతరమైన పరిస్థితుల్లో ఉన్నామని, అధికారంలోకి వచ్చామన్న సంతోషం ఎవరిలో లేదన్నారు. ప్రజల ఆకాంక్షలు తక్షణమే నెరవేర్చే మార్గం కూడా లేదని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, అర్థవంతమైన చర్చల తరువాత బ్జడెట్‌కు వెళ్ళాలని ప్రభుత్వం తేల్చి చెప్పింది. కష్టాలను చూస్తూ కుంగిపోవడం కంటే ఉన్న అవకాశాలను వినియోగించుకొని ప్రజలకు న్యాయం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వం ముందు ఉన్న కర్తవ్యమని గవర్నర్ తన ప్రసంగంలో తెలిపారు.

## గవర్నర్ ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు

ఐదురోజుల పాటు సమావేశాల నిర్వహణ
బిఎసి సమావేశంలో నిర్ణయం
సమావేశానికి వైకాపా గైర్హాజరు
గవర్నర్‌ను రాచమార్గంలో రప్పించామన్న స్పీకర్

అమరావతి,జూలై22( నిజం చెపుతాం న్యూస్ )

ఏపీ అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. గవర్నర్ ప్రసంగం అనంతరం సభ మంగళవారానికి వాయిదా పడింది. అనంతరం స్పీకర్ అయ్యన్న పాత్రుడు అధ్యక్షతన బీఏసీ సమావేశం పూర్తయింది. ఈ సమావేశానికి హాజరైన సీఎం చంద్రబాబు, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, విష్ణు కుమార్ రాజు హాజరయ్యారు. సమావేశాల అజెండాను బీఏసీ ఖరారు చేసింది. 5 రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. కాగా సభలో శ్వేత పత్రాలను విడుదల చేసేలా అధికార పక్షం ప్రతిపాదించింది. కాగా బీఏసీ సమావేశానికి వైసీపీ సభ్యులు గైర్హాజరు అయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో భారీ భద్రత ఏర్పాటు చేశారు. గత సమావేశాల వరకూ గవర్నర్‌ను అసెంబ్లీకి దొడ్డిదారిన తెచ్చినట్లుగా చుట్టూ తిప్పి వెనుక నుంచి తీసుకొచ్చేవారని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. సోమవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ... ఈ సమావేశాలకు గవర్నర్‌ను రాచమార్గంలో ముందు వైపు నుంచీ తీసుకొచ్చామన్నారు. అసెంబ్లీకి రాచమార్గం ఉండాలనే గోడ కూల్చి గేట్-2 తలుపులు తీశామని తెలిపారు. నలుగురు ప్యానల్ స్పీకర్లను పెట్టుకోమని సీఎం సూచించారన్నారు. అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 26 వరకు జరుగుతాయన్నారు. రెండుబిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు బిల్లుతో పాటు ఆరోగ్య విశ్వవిద్యాలయాని కి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ బిల్లు కూడా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం కొన్ని శ్వేత పత్రాలు ప్రవేశ పెట్టనుందని తెలిపారు. 88మంది మొదటిసారి గెలుపొందిన ఎమ్మెల్యేలు ఉన్నందున వచ్చే సమావేశాల్లోపు వారికి శిక్షణ ఇస్తామన్నారు. అమరావతిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవనాలు 80 శాతం మేర పూర్తయ్యాని అన్నారు. ఆరు నెలల్లోగా వాటిని సభ్యులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. తొమ్మిది నెలల్లో అందుబాటులోకి తెస్తామని అధికారులు చెప్పారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. కాగా.. ఈరోజు ఉదయం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే ఉయయసభలను ఉద్దేశించిన గవర్నర్ నజీర్ ప్రసంగించారు.

# రాహుల్‌తో సిఎం, మంత్రుల భేటీ

➢ మొదటి పేజీ తరువాయి

భాగంగా ప్రజలకు ఇచ్చిన గ్యారంటీల అమలు తీరును వారికి వివరించినట్లు భట్టి చెప్పుకొచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ, గ్యాస్ సబ్సిడీ, ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ హామీల అమలుతీరు విధానాన్ని అగ్రనేతలకు వివరించామని తెలిపారు. తంలో గ్యాస్ కొనుగోలు చేసిన తర్వాత మాత్రమే ఖాతాదారుల అకౌంట్లలో సబ్సిడీ పడేదన్నారు. ప్రస్తుతం దీని కోసం ప్రభుత్వ ఖాతాలో ముందుగానే రూ.10 కోట్లు డిపాజిట్ చేసినట్లు వివరించినట్లు చెప్పారు. రూ.500రూపాయలకే సిలిండర్ ఇస్తున్నామని, భవిష్యత్తులో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయబోతున్నట్లు చెప్పామన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి తెలంగాణ పీసీసీ తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశామన్నారు. రాహుల్ గాంధీని త్వరలో రాష్ట్రానికి రావాలని ఆహ్వానించినట్లు డిప్యూటీ సీఎం భట్టి చెప్పుకొచ్చారు.

# సభలో విపక్షాలు సమయాన్ని వృధా చేస్తున్నాయ్

➢ మొదటి పేజీ తరువాయి

ఆశిస్తున్నా. 2014 తర్వాత కొంతమంది ఎంపీలు ఒకసారి, మరికొందరు రెండోసారి గెలిచారని అన్నారు. కానీ.. విపక్షాల అరుపుల మధ్య వారిలో చాలా మంది వారి సమస్యలను సభాసాక్షిగా వినిపించలేకపోయారు. ఇక నుంచైనా సమావేశాలను సజావుగా సాగనిస్తూ.. ప్రజల ఆకాంక్షలను సభలో వినిపించనివ్వండి. 60 సంవత్సరాల తరువాత వరుసగా మూడు సార్లు ఓ పార్టీ అధికారంలోకి రావడం ఇదే తొలిసారి. మూడోసారి అధికారం చేపట్టాక తొలి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాం అని మోదీ వ్యాఖ్యానించారు. సుపరిపాలనకు ఈ బడ్జెట్ ముఖ్యమైనది. రాబోయే 5 ఏళ్లకు ఇది దిశానిర్దేశం చేస్తుంది. 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి బలమైన పునాది అవుతుంది. గత మూడేళ్లలో దేశం 8 శాతం ఆర్థిక వృద్ధిని సాధించింది. దేశంలో పెట్టుబడిదారులకు సానుకూల వాతావరణం ఉంది. అందుకు తగినట్లు వేల సంఖ్యలో కంపెనీలు భారత్‌కి వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయ్. లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నాయ్' అని మోదీ పేర్కొన్నారు.

# దేశ ఆర్థిక వృద్ధి 6.5 నుంచి 7 శాతం

➢ మొదటి పేజీ తరువాయి

సర్వే స్పష్టం చేసింది. సమతుల్యమైన ఆహారం, నాణ్యమైన ఆహారం వైపు మార్పు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్థిక సర్వే చెబుతోంది. చైనా నుంచి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు భారీగా పెరిగినట్లు ఆర్థిక సర్వే వెల్లడించింది. దీని వల్ల దేశం నుంచి ఇతర దేశాలకు ఎగుమతులు పెంచటానికి ఈ పెట్టుబడులు ఎంతో ఉపయోగపడతాయని స్పష్టం చేసింది ఆర్థిక సర్వే. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్..ప్రభావం ఉద్యోగులు, కార్మికుల ఉపాధిపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. పప్పు ధాన్యాల లోటు కొనసాగటం వల్ల.. దిగుమతులు తప్పవు అనేది స్పష్టం చేసింది ఆర్థిక సర్వే. దేశంలోని బ్యాంకింగ్, ఆర్థిక రంగాలు అద్భుతమైన పనితీరు చూపించటంతో.. ఆర్థిక ఒడుదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు ఆర్థిక సర్వే స్పష్టం చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభాలు, దేశంలోని క్లిష్టమైన ఆర్థిక రంగాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే స్థానిక ఉత్పత్తులు, వినియోగం ద్వారానే అడ్డుకట్ట వేయొచ్చని అభిప్రాయపడింది ఆర్థిక సర్వే. దీంతో పాటు గణాంక అనుబంధాన్ని కూడా సభలో ప్రవేశపెట్టారు.బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనమిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనమిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్‌తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బడ్జెట్‌కు ఒక రోజు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. అంతర్జాతీయ భౌగోళిక పరిణామాలు, వాటి ప్రభావం ఆర్‌బీఐ ద్రవ్య విధాన నిర్ణయాలను ప్రభావితం చేయొచ్చు. ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కార్పొరేట్, బ్యాంకింగ్ బ్యాలెన్స్ షీట్స్ బలంగా ఉన్నాయి. ప్రైవేటు పెట్టుబడుల వృద్ధికి ఇది దోహదం చేస్తుంది. భారత వృద్ధిలో క్యాపిటల్ మార్కెట్‌లది కీలకపాత్ర. భౌగోళిక రాజకీయ, ఆర్థిక పరిణామాలను తట్టుకోలదని ఆర్థిక సర్వే అభిప్రాయం.

## మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం

పూర్తిగా దగ్ధం అయిన ఆరికార్డులు అసెంబ్లీలో సమీక్షించిన సిఎం చంద్రబాబు
వెటంనే విచారణకు ఆదేశం సంఘటనా స్థలానికి డిజిపి, సిఐడి చీఫ్
ఉద్యోగి గౌతమ్‌పై అనుమానాలతో అరెస్ట్

అమరావతి,జూలై22( నిజం చెపుతాం న్యూస్ )

అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో అగ్నిప్రమాదంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై అత్యవసర విచారణకు ఆదేశించారు. వెంటనే ఘటనాస్థలికి హెలికాప్టర్‌లో వెళ్లాలని డీజీపీ ద్వారకా తిరుమలరావుకు ఆదేశాలు జారీ చేశారు. సిఎం ఆదేశాలతో డీజీపీ, సీఐడీ చీఫ్ మదనపల్లెకు బయలుదేరారు. అగ్నిప్రమాదంలో కీలక దస్త్రాలు కాలిపోయినట్లు సమాచారం. నూతన సబ్‌కలెక్టర్ బాధ్యతలు చేపట్టడానికి కొన్ని గంటల ముందే ఈ ఘటన చోటు చేసుకోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అగ్నిప్రమాదమా? కుట్రపూరితమా? అనే అంశంపై విచారణకు సీఎం ఆదేశించారు. ఈ ఘటనలో ఉద్దేశపూర్వకంగానే భూముల దస్త్రాలు తగులబెట్టారని ఆరోపణలు వస్తున్నాయి. ఆదివారం అర్ధరాత్రి మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. ఇందులో విలువైన రెవెన్యూ రికార్డులు, కంప్యూటర్లు, సామగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. కార్యాలయం సిబ్బంది విషయం తెలుసుకుని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక కేంద్రం పక్కనే ఉండటంతో హుటాహుటిన అక్కడికి చేరుకుని మంటలను అదుపుచేశారు. అయితే ఈ మంటల్లో విలువైన రెవెన్యూ రికార్డులు దగ్ధమైనట్లు తెలుస్తోంది. ఇదే కార్యాలయంలో పనిచేసే గౌతమ్ అనే ఉద్యోగి కార్యాలయంలో రాత్రి 12 గంటల వరకు ఉన్నట్లు సమాచారం. అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఏఎస్పీ రాజ్‌కుమార్ ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో అగ్నిప్రమాదంపై సీఎం చంద్రబాబు అసెంబ్లీలోనే సమీక్ష నిర్వహించారు. తన ఛాంబర్‌లో ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. సమీక్షకు సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర లడ్హా, సీఎంవో అధికారులు హాజరయ్యారు. అగ్నిప్రమాదంలో అసైన్డ్ భూముల దస్త్రాలు దగ్ధమైనట్లు ప్రాథమిక సమాచారం. ఈ నేపథ్యంలో సీసీ ఫుటేజ్ సహా సమస్త వివరాలు బయటకు తీయాలని చంద్రబాబు ఆదేశించారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్‌తో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. రాత్రి 11.24 గంటలకు ప్రమాదం జరిగినట్లు ఆయనకు జిల్లా అధికారులు వివరించారు. ఘటనపై జిల్లా అధికారుల సత్వర స్పందన లేకపోవడంపై సీఎం ఆరా తీశారు.

## పారేబోయిన గోపయ్య ఆశయాలను సాధిస్తాం



గోపయ్యకు ఘన నివాళి – డబ్బి కార్

మిర్యాలగూడ ప్రతినిధి జులై 22(నిజం చెపుతాం). సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ పారెబోయిన గోపయ్య ఆశయాలను సాధించాలని కోరారు. మిర్యాలగూడ సీపీఎం కార్యాలయంలో గోపయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మల్లేష్ మాట్లాడుతూ, గోపయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించారని, ఆయన మిర్యాలగూడ డివిజన్‌లో సీపీఎం పార్టీ బలోపేతానికి చేసిన కృషిని గుర్తు చేశారు. గోపయ్య కడు పేదరికంలో ఉన్నప్పటికీ పేద ప్రజల సంక్షేమం కోసం రాజీలేని పోరాటాలు చేశారని, పోలీసుల నిర్బంధాలను ఎదుర్కొని ఉద్యమాలు నిర్వహించారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా నాయకులు భవాండ్ల పాండు, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు రేమిడల పరశురాములు, పోలేబోయిన వరలక్ష్మి, గాదె పద్మ, పగిడోజు రామ్మూర్తి, కోడిరెక్క మల్లయ్య, దేవయ్య, కె. రమేష్, బాషా తదితరులు పాల్గొన్నారు.

## కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



నారాయణపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ

సంస్థాన్ నారాయణపురం జులై 22 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం గత రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ సూచించారు.వర్షాల సమయంలో కరెంటు స్తంభాల వద్దకు వెళ్లకుండా ఉండాలని,తడిచిన మీటర్లను,తడిచిన చేతులతో కరెంటు పనులను చేయకూడదని సూచించారు.అదేవిధంగా వర్షాల కారణంగా ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండడంతో అధికంగా దోమలు,ఈగలు వచ్చే ప్రమాదం ఉందని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.పాత గోడలు ఉన్న ఇళ్లల్లో ఉండే వాళ్ళు జాగ్రత్తగా ఉండాలని,చిన్నపిల్లలను,వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు.ఒకటి రెండు రోజులకు మించి జ్వరం వచ్చినట్టయితే హాస్పిటల్ కి వెళ్ళి పరీక్షలు చేయించుకోవాలని నిర్లక్ష్యం చేయకూడదని ఖచ్చితమైన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.

## ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని నియంత్రించాలి -బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



మిర్యాలగూడ ప్రతినిధి జులై 22(నిజం చెపుతాం) మిర్యాలగూడలో ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ, మిర్యాలగూడ పట్టణంలో కొన్ని ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల నుండి భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరు కట్టినట్టు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఎల్ కే జి విద్యార్థుల నుండే 50,000 రూపాయల వరకు వసూలు చేస్తూ, విద్యా వ్యాపారం కొనసాగిస్తున్నారని, సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయించు నరసింహ, నరేష్, గంగాధర్, అజయ్, హరి, ఉపేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తడకమళ్ళ గ్రామంలో ఉన్నటువంటి ఐదు ఎకరాల ప్రభుత్వ భూమినీ భూమిలేని దళితులకు పంచాలి -జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి జులై 22 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామం 719 సర్వే నెంబర్ లో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి ని తక్షణమే నిరుపేదలైన భూమిలేని దళితులకు పంచాలని మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈరోజు అట్టి భూములను పరిశీలించి వారు మాట్లాడడం జరిగింది. గత ప్రభుత్వం దళితులకు మూడు ఎకరాల పొలం ఇస్తానని మొండి చేయి చూపిందని ఈ ప్రభుత్వమైన భూమి లేని దళితులకు ఎటువంటి ఇబ్బందులు సృష్టించకుండా తడకమళ్ల గ్రామం 719 సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూములను పంచాలని వారు కోరారు. లేకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భూములను పేదలకు పంచుతామని వారు తెలిపారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేషన్న, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, లిమండల కార్యదర్శి రవినాయక్, శాఖ కార్యదర్శి జిల్లా నగేష్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, సుధాకర్,మచ్చ వెంకన్న జిల్లా సైదులు మచ్చ మైసయ్య బొజ్జ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## మోటకొండూరు మండల ప్రాంతా రైతులకు విజ్ఞప్తి

మండల వ్యవసాయ అధికారిని సుజాత

మోటకొండూరు: జూలై 22(నిజం చెపుతాం)

2024–25 సంవత్సరంకు గాను రైతు భీమా దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది.జూన్ 28వ తేది వరకు డిజిటల్ సంతకం అయిన పట్టాదారు రైతులు అందరూ కూడ రైతు భీమా దరఖాస్తు చేసుకోగలరు. మరియు పట్టాదారు పాస్ పుస్తకము వచ్చి ఇప్పటి వరకు రైతు బీమా చేసుకోని రైతులందరు కూడా దరఖాస్తు చేసుకోవాలి. రైతు బీమాకు కావల్సిన డాకుమెంట్స్ ఈ క్రింది వివరిస్తున్నము..1.పట్టాదారు పాస్ పుస్తకము,2.ఆధార్3.నామినీ ఆధార్4.అప్లికేషన్ ఫారం,అన్ని కూడా జిరాక్స్ లను స్వయంగా దరఖాస్తుదారుడే వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలి అని తెలిపారు.

## మిర్యాలగూడ నుండి ఒక కళాకారుడిగా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం నా అదృష్టం-డాక్టర్ మూసా అలీ ఖాన్



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 22(నిజం చెబుతాం). దాశరథి ఫిలిం సొసైటీ వారుదాశరథి శతజయంతి సందర్భంగా లఘు చిత్రాల పోటీ బహుమతుల ప్రదానం కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా డాక్టర్ మూసా ఆలీ ఖాన్ మిర్యాలగూడ మాట్లాడుతూ ఆత్మీయ అతిథిగా ఆహ్వానించిన దాశరథి ఫిలిం సొసైటీ వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. లఘు చిత్రాల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం కార్యక్రమం లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నుండి ఒక కళాకారుడు గా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను. ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన నిర్వాహకులకుకళా సంస్థ లకునన్ను వెన్నంటి ప్రోత్సహిస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా మరియు ప్రింట్ మీడియా మరియు సినిమా జర్నలిస్టులకు నాతోటి సినీ కళాకారులకు గాయనీ గాయకులు సంగీత దర్శకులు కళాకారులకు మరియు యూట్యూబ్ ఛానెల్స్ వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. .మీడాక్టర్ మూసా ఆలీ ఖాన్మిర్యాలగూడజి

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందచేత...



సంస్థాన్ నారాయణపురం జూలై 22 (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన గోందిగళ్ళ కృష్ణయ్య కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.వారి దశ దిన ఖర్మకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం కుటుంబ సభ్యులకు అందించారు.అనంతరం కృష్ణయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ద్వారా సహాయ సహకారాలు అందచేస్తామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి అని పేద ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం మల్లయ్య,గడ్డం అంజయ్య,మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,యాదయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు చుక్క సైదులు,అనిల్,రాజు తదితరులు పాల్గొన్నారు..

## ఎంబీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలి



తెలంగాణ మందుల కుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మందుల రవి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 22(నిజం చెపుతాం)

ఎంబీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ మందుల కుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మందుల రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంచార జాతకులు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా భౌతికంగా విద్యా ఉద్యోగ ఉపాధి మరియు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు సంచార జాతులు ఒక కౌన్సిలర్ గా ఒక వార్డ్ మెంబర్ కనీస అయినా ఒక సర్పంచ్ ఒక నామినేట్ పోస్ట్ కూడా సంచార జాతకులకు లేని పరిస్థితి నెలకొన్నది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అయినా సంచార జాతులు స్థానిక సంస్థల ఎన్నికల్లో లేకపోవడం అత్యంత దురదృష్టకరం కడు విచారకరం అని ఆందోళన వ్యక్తం చేశారు. పాలకులకు ఎంబీసీ ఓట్లు కావాలి కానీ వారి సమస్యలు పట్టవా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇకనైనా సంచార జాతకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సహకార ఎన్నికల్లో జడ్పిటిసి ఎంపీటీసీ రెండు శాతం అలాగే విద్యా ఉద్యోగంలో కూడా రెండు శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఖమ్మం జిల్లాకు ఇద్దరూ మంత్రులు నీళ్ళను తెసుకెళు _ంటే మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్ మన జిల్లా కు ఉండడం సిగ్గుచేటు నల్లమోతు భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 22 (నిజం చెపుతాం)

ల్లగొండ జిల్లా సాగర్ ఆయకట్టు ప్రాంత రైతాంగానికి నీళ్ళు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాకు తరలించి పాలేరు నింపుతున్నారు, అయిన మన జిల్లా మంత్రులు అయిన కోమటిరెడ్డి, ఉత్తమ్ లకు సోయి లేదని, ఈ రోజు ఒక ప్రకటనలో మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

ఇంత సమృద్దిగా వర్షాలు కూరుస్తూ కృష్ణా లో పుష్కలంగా నీళ్ళు ఉన్న.. శ్రీశైలం నుంచి 1,50,000 క్యూసెక్కుల నీళ్ళు వస్తున్న మన జిల్లాకు నీళ్ళు విడుదల చేయకుండా పక్క జిల్లా అయిన ఖమ్మం కు తీసుకెళ్ళి పాలేరు నింపుతుంటే మన జిల్లా మంత్రులు చేతకాని దద్దమల్లగా చూస్తూ ఉన్నారు. ఇప్పటికీ మూడు సార్లు నీళ్ళను మనకు ఇవ్వకుండా నల్లగొండ జిల్లాను ఎండగట్టి.. ఖమ్మం జిల్లాకు తీసుకెళ్ళారు. వాళ్ళకు అత్యవసర పరిస్థితి ఏమైనా ఉందా అంటే అది కూడా లేదు, వాళ్ళకు తాగునీరుకు పుష్కలంగా లభ్యమ0గా ఉంది. అయిన కూడా మన రైతాంగానికి నీళ్ళు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అదే మనకు నీళ్ళు విడుదల చేస్తే రైతులు నాట్లు వేసుకోవడానికి అవకాశం ఉంటుంది. కావున ప్రజాప్రతినిధుల0దరికి ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్న, మీరందరూ రైతాంగానికి దృష్టి లో ఉంచుకొని సాధ్యమైనంత త్వరగా సాగర్ ఎడమ కాల్వకు నీళ్ళు విడుదల చేసి నల్లగొండ జిల్లా ప్రాంతం మరియు మిర్యాలగూడ నియోజకవర్గ ప్రాంత రైతులకు సాగు నీరు అంది0చగలరని కోరుతున్నాను. మనకు ఆలస్యంగా వర్షాలు వచ్చి రైతులకు సాగుకు ఇబ్బంది కలగకుండా ఇప్పటికి అయిన వెంటనే స్పందించి నీళ్ళు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

# సార్లూ...జర మమ్మల్ని పట్టించుకోండి....





- అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల మొర..?
- వర్షాకాలం వచ్చిందంటే బాధలు వర్ణనాతీతం
- క్లాస్ రూం,డైనింగ్ హాల్,డార్మేటరీ అన్నీ ఒకే చోట
- అధికారులు,రాజకీయ నాయకులు మీరు ఆలోచించి మాకు ప్రత్యామ్నాయం చూపండి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 22(నిజం చెపుతాం)

తల్లిదండ్రులు లేని అనాదలైన పిల్లలు చదువుకునే అవకాశానికి దూరం కాకూడదనే సదుద్దేశంతో ప్రభుత్వం 2017 సంవత్సరంలో జిల్లా కేంద్రంలోని భువనగిరి పట్టణ కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను (యుఆర్ఎస్) ప్రారంభించింది. తల్లిదండ్రులు ఇద్దరిని కోల్పోయిన వారికి మొదటి ప్రాధాన్యతగా, తల్లి లేదా తండ్రి లేనివారికి రెండవ ప్రాధాన్యతగా, పేద వారికి మూడవ ప్రాధాన్యతగా గుర్తించి పిల్లలను అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లో చేర్చుకుంటారు.ఆరవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు సుమారు 100 మంది పిల్లలను బడిలో చేర్చుకొని వారికి వసతి, భోజనం, నాణ్యమైన విద్యను అందించే అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రస్తుతం తాత్కాలిక అద్దె భవనంలో సమస్యలతో కొనసాగుతోంది. అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభమై ఎనిమిది సంవత్సరాలైనా స్వంత భవనం ఏర్పాటు చేయకపోవడం, పాలకుల, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పవచ్చు. అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు అరకొర సౌకర్యాలతో, ఇబ్బందులు పడుతూ విద్యను అభ్యసిస్తున్నారు. సరిపడా తరగతులు లేకున్నా, ఆడుకునే ఆటస్థలం లేకున్నా, తగినన్ని టాయిలెట్లు లేకున్నా, ఎవరికీ చెప్పుకోలేక, బిక్కు బిక్కు మంటూ విద్యా సంవత్సరాలు పూర్తి చేస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్న కొద్దిపాటి ఖాళీ స్థలంలోనే ఉదయం ప్రేయర్ చేయడం, సాయంత్రం ఆ స్థలంలోనే ఆటలు ఆడుకోవడం, స్టడీ అవర్స్ నిర్వహించుకోవడం జరుగుతుంది. వర్షాకాలం లో ఉతికిన బట్టలు ఆర్ వేసుకోవడానికి స్థలం లేక గదుల్లోనే ఆరేసుకోవడం, భోజనం చేసి గది పక్కనే వాష్ రూంలు, స్నానపు గదులు ఉండడం వల్ల విద్యార్థులు వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులకు గురవుతున్నారు. కొందరు విద్యార్థులు వ్యాదులు నయంకాక ఇండ్లకు వెళు తున్నారు.దీంతో విద్యార్థుల హాజరు శాతం తగ్గుతుంది.చదువులో వెనుకబడి పోతున్నారు. సమస్యల పద్మవ్యూహం లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు విముక్తి కోసం వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.

### వెంటనే సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు ఫిర్యాదు

జిల్లా విద్యాశాఖ అధికారులు,జిల్లా కలెక్టర్, భువనగిరి శాసనసభ్యులు వెంటనే భువనగిరిలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించి,విద్యార్థుల సమస్యలు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని బాలల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను అన్ని వసతులు ఉన్న ఇతర భవనం లోనికి బదిలీ చేయాలని,తగిన నిధులు మంజూరు చేసి, నూతన భవనం నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.



## గురు పౌర్ణమి సందర్భంగా గురువులను సన్మానించిన హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ



సంస్థాన్ నారాయణపురం జులై 22 (నిజంచెపుతాం):తెలంగాణ సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో గురు పౌర్ణమి సందర్భంగా గురువులను సన్మానించి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గురుకుల విద్యాలయంలో చిన్నతనంలో తనకు విద్యానీ నేర్పిన గురువులను విశిష్ట అతిథులుగా ఆహ్వానించి శాలువులతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి గురువులను గురు పౌర్ణమి సన్మానించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాం నేటితరం యువత గురువుని గౌరవించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని నైతిక విలువలు పాటించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథిగా వచ్చిన గురుకుల విద్యాలయం గురువులు వెంకటేశ్వర్లు సార్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి లీడర్షిప్ యాక్టివిటీస్ లో చదువులో కూడా చాలా చురుకుగా ఉండే స్వామి హైకోర్టు న్యాయవాది గా రాణిస్తూనే సామాజికవేత్తగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నందుకు ఎంతో సంతోషకరంగా ఉంది భవిష్యత్తులో అతను అనేక పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నానము ఆశీర్వదిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర మీడియా ఇన్చార్జ్ కెవి శంకర్,రామ్ ప్రతిజ్ఞ చారి,మోసం చంద్రశేఖర్,కొలను ఈశ్వర్, వీరస్వామి,అనేకమంది గురుకుల విద్యాలయం పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలకు పౌష్టికాహారం అందించినప్పుడే మంచిగా ఎదుగుతారు, మంచిగా చదువుకుంటారు -ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి జులై 22(నిజం చెపుతాం). బాలికల గురుకుల పాఠశాల/కళాశాల ఆకస్మికంగా సందర్శించిన బి ఎల్ ఆర్

ఈరోజు దామరచర్ల మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల/ కళాశాల(బాలికల) లో అకస్మికంగా సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి . మరియు ఎం ఈ ఓ లిబాలాజీ నాయక్ గారు.. హాస్టల్ లోని డైనిన్ హాల్ సందర్శించి మధ్యాహ్న బోజనాల నాణ్యతను పరిశీలించారు .. రోజు వారి బోజన పట్టికలోని పదార్థాలు అన్ని సక్రమంగా వస్తున్నాయా లేదా అని విద్యార్థులతో మాట్లాడి అడిగి తెలుసుకోవడం జరిగింది.. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసారు అనంతరం పాఠశాల/కళాశాల లోని క్లాస్ రూమ్ లో సందర్శించి విద్యార్థులతో మాట్లాడి క్లాస్ రూమ్ లలో ఉన్న సదుపాయాలు విద్యార్థుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు ... అలాగే విద్యార్థులు ప్రతిఒక్కరూ నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటి వారి విద్యా సంవత్సరం పూర్తయ్యే వరకు దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలి అని కోరారు.. ఈ సందర్భంగా మొక్కల యొక్క ప్రాధాన్యత, మిర్యాలగూడ నియోజకవర్గ పర్యావరణం, కాలుష్యం పై విద్యార్థులకు వివరించారు .. అలాగే విద్యార్థులకు ఎలాంటి అవసరాలు ఉన్నా నాకు సంప్రదించండి నేను ఏర్పాటు చేస్తాను కానీ మీరు మాత్రం మంచిగా చదువుకొని నేను నా మిర్యాలగూడ అని గర్వంగా చెప్పుకునే విధంగా ఎదగాలి అని అన్నారు.. .అనంతరం పాఠశాల/ కళాశాల హాస్టల్ యాజమాన్యంతో మాటా డుతూ పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలి , మెనూ లో ఉన్న ప్రతీ ఒక్కటి వారికి అందించాలి పోషకాహారం అందించినప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు మంచిగా చదువుకుంటారు .. నేను మరోసారి సంధర్శిస్తాని మరలా ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు...

## ప్రభుత్వాలు మారినా ,పాలకులు మారిన,ఎంఎల్ఏలు మారిన మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం పూర్తి కాదా-ఎస్ఎఫ్ఐ

మిర్యాలగూడ ప్రతినిధి జూలై 22 (నిజం చెపుతాం)




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్లో ఉండి చదువుకుంటున్న నిరుపేద కుటుంబా విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడువుస్తున్నా ఇప్పటివరకు నోట్ పుస్తకాలు బట్టలు దుప్పట్లు ఇవ్వకపోవడం తో పేద మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను విద్యార్థులు తాటికమ్మలపై రాయలనా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కరువు విలయా తాండవం చేస్తుంటే వ్యవసాయానికి పెట్టుబడి లేక నిరుపేద కుంటుబాలు ఇబ్బందులు పడుతూ తమ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ హాస్టల్లో ఎలాంటి ఇబ్బందులు ఉండవని పిల్లలను తీసుకొని వచ్చి హాస్టల్లో వేసిన తల్లిదండ్రులు ,విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం గాంధీ పార్క్ ప్రభుత్వ పాఠశాల భవనం పూర్తి చేయాలి. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సోంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షా, కార్యదర్శులు మూడవత్ జగన్ కుర్ర సైదా నాయక్ పట్టణ కార్యదర్శి న్యూమాన్,దామరచర్ల, వేములపల్లి మండల కార్యదర్శులు ధీరావత్ వీరన్న పుట్ట సంపత్, ప్రసన్న, నాగపుష్ప,మణి,వంశీ, రవి, శ్రీకాంత్ , దత్తు, వేంకటేష్,కావ్య, స్పందన శిరీష సంధ్యా కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్టియు నిరంతరం కృషి..

సుధీర్ బాబు

చింతపల్లి. జూలై 22 నిజం చెపుతాం.



తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పిఆర్టియు నిరంతరం కృషి చేస్తుందని చింతపల్లి పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు వో లి సుధీర్ బాబు అన్నారు. సోమవారం చింతపల్లి మండల పరిధిలోని పలు పాఠశాలలో ని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కలుసుకొని పిఆర్టియు సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పలువురు ఉపాధ్యాయులకు అందజేశారు. పిఆర్టియు సంఘం ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ పిఆర్టియు మండల శాఖ సంఘాన్ని బలోపేతం చేస్తుందన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సభ్యత్వం నమోదు కలిగిన ఏకైక సంఘం పిఆర్టియు అని వారన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై ఎప్పటికప్పుడు సంఘం బాధ్యతాయుతంగా పనిచేస్తూ ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. జనరల్ సెక్రెటరీ బసవరాజు శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు గడ్డం దేవేందర్ రెడ్డి, నారాయణరెడ్డి, రాష్ట్ర నాయకులు వాసుదేవ రెడ్డి, జగ్రామ్, మల్లేశం, లక్ష్మణ్ కుమార్, జిల్లా బాధ్యులు కృష్ణారెడ్డి, బి,యాదయ్య ధూపాటి రమేష్, ఎల్, ఇంద్రకరణ్ రెడ్డి,మాధవరెడ్డి, గౌతం బాబు, సి.డి రవికుమార్,బి.సుధీర్ రాజు. నాగవరం దేవేందర్ రావు, మాతంగి మల్లికార్జున్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పద్మశాలి చేనేత కార్మికుల సమస్యలగురించి..

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేత



సంస్థాన్ నారాయణపురం జులై 22 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం పద్మశాలి చేనేత కార్మికుల సమస్యల పట్ల ప్రస్తుతం చేనేత కార్మికులు తయారుచేసిన చీరలు అమ్ముడు పోవడం లేదని చేనేత కార్మికులకు రావలసిన పథకాల గురించి కార్మికుల ఆర్థిక ఇబ్బందుల గురించి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సంస్థాన్ నారాయణపురం పద్మశాలి చేనేత కార్మికులు వినతిపత్రం అందించారు. ఈ విషయాలపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విడం సాయి కిషోర్,చెరిపెల్లి లక్ష్మయ్య,సింగం కృష్ణ,గుర్రం సత్యనారాయణ,గంజి అంజయ్య,దోర్నాల కృష్ణ బాబు,సింగం భాస్కర్, సంగిశెట్టి నరేష్,పద్మశాలి చిరుత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని ధర్నా



భువనగిరిలో 5వేల మంది పైగా విద్యార్థులతో మహార్యాలీ రాస్తారోకో

2024 బడ్జెట్లో విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలి

జిల్లా బీసీ విద్యార్థి సంఘం నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 22(నిజం చెపుతాం)

విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 7వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వేలాదిమంది విద్యార్థులు భువనగిరి బాయ్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ,రాస్తారోకో, పోలీసులు ఆపడంతో ధర్నా చేశారు,ఎడ్ల మహాలింగం,మణికంఠ గౌడ్,వట్టెం మధు,నితీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ..విద్యార్థులకు రావాల్సిన 7వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుందిఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి లేనియెడల పెద్ద ఎత్తున ఎంపీ ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం,మణికంఠ గౌడ్,వట్టెం మధు,నితీష్ కుమార్,నుచు మహేష్,నవీన్,సిద్దు, ఆకాష్,సతీష్,రమేష్, శ్రీకాంత్ మనోజ్,ఓం ప్రకాష్,బింగి దీపక్, రమాదేవి,మానస, సుప్రియ,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కు వినతి పత్రం అందజేస్తున్న కిష్టరాయన పల్లి భూ నిర్వాసితులు...

చింతపల్లి. జూలై 22 నిజం చెపుతాం.



డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా కిష్టరాయన పల్లి ప్రాజెక్టు కింద భూములు కోల్పోయి నిర్వాసితులైన గ్రామ రైతులు, ఈదుల గండి గ్రామ బాధితులు సోమవారం దేవరకొండ ఆర్డీవో శ్రీరాములకు తగిన అన్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిష్టరాని పల్లి గ్రామం లోని ఈదుల గండిలోని కిష్టారాయన పల్లి రిజర్వాయర్లు సుమారు వెయ్యి ఎకరాల భూములు కోల్పోయామని, అదేవిధంగా 100 కుటుంబాలు పూర్తిగా గ్రామాన్ని వదిలి నిలువ నీడ లేకుండా బయటికి వెళ్లిపోయామని ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు కిష్టరాయనపల్లి ప్రాజెక్టు కింద 25 మందికి మాత్రమే ఎకరాకు 4 లక్షలు 50 వేల చొప్పున అందజేసి మిగతా వారిని పట్టించుకోలేదు అని ఆర్డీవోకు విన్నవించారు. ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకటించి, ప్రస్తుతం ఉన్న ధర ప్రకారం పది నుండి 20 లక్షల వరకు ఒక్కో ఎకరానికి రైతులకు అందించి ప్రతి ఒక్క నిరుపేద రైతును ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు నేరటి వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ గొ డ్డేటి రమేష్, చక్కని యాదగిరి, కృష్ణయ్య, శ్రీను, నగేష్, యాదయ్య, అంజయ్య, భాస్కర్, భద్రయ్య,శ్రీనివాస్,విష్ణు, ఏర్పుల యాదగిరి, తదితరులు ఆర్డీవోను కలిసిన వారిలో ఉన్నారు.

## ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజల కష్టాలు పట్టించుకునే నాధుడే లేడు



గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వము తక్షణం స్పందించి పరిష్కరించాలి,సిపిఎం డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 22(నిజం చెపుతాం)


గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు పెద్ద ఎత్తున పేర్కపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము స్పందించి తగిన నిధులు కేటాయించి గ్రామాల్లో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం పెంచికల్ పహాడ్,బస్వాపురం గ్రామాలలో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం ఆయా గ్రామాలలోని పంచాయతీ కార్యదర్శులకు, ప్రత్యేక అధికారులకు మెమోరాండాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ్మలు పాల్గొని మాట్లాడుతూ..గత ఫిబ్రవరి నుండి సర్పంచ్ పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలన వచ్చిన తర్వాత గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎవరిని అడగాలను అర్థం కాని పరిస్థితులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామాలలో రోజురోజుకు మురికి కాలువలు, వీధిలైట్లు, మంచినీళ్ల సమస్యలు పెరుగుతున్నాయని వాటిని తక్షణం పరిష్కారం చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. పెంచికల్ పహాడ్ గ్రామంలో మంచినీళ్ల ఫిల్టర్ రిపేరుకు వచ్చి వారం కావస్తున్నా నేటికీ దానిని బాగు చేయించే పరిస్థితి లేదని దాంతో మంచినీళు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ,మండల కమిటీ సభ్యులు సిలివేరి ఎల్లయ్య,రాసాల వెంకటేష్,హనుమాపురం సిపిఎం శాఖ కార్యదర్శి మోటె ఎల్లయ్య, బసవపురం శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య,పెంచికల్ పహాడ్ శాఖ కార్యదర్శి సుబ్బురు పోచయ్య, నాయకులు ప్రజలు బండి శ్రీను, తెల్జీరి మాణిక్యం, కుసుమ మధు,బాల్ద మల్లయ్య,ఉడుత విష్ణు, మచ్చ భాస్కర్,సిల్వేరు జెమ్మయ్య, చిన్నం బాలరాజు,గోపి స్వామి, సిలువేరు జమదగ్ని, చిన్నం సబితా,గోపె సంధ్య,చాట్ల భారతమ్మ, సిలువేరు సత్యలక్ష్మి,నల్ల నవీన్,చిందం నరసింహ, నరాల కృష్ణ,రాసాల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు పట్టణంలో మురుగునీరు నిల్వ ఉంటే ఉపేక్షించను... కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు జులై 22 (నిజం చెబుతాం):మునుగోడు మండల కేంద్రంలోని వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే ముందుగా మరుగు నీటి నిలువ లేకుండా చేయాలన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం మునుగోడు పట్టణంలోని పలు వీధులలో మురుగునీరు నిల్వ ఉన్న డ్రైనేజీలను పరిశీలించారు... చుక్క వర్షం వచ్చినా నీరు నిలవకుండా కిందికి వెళ్లే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. గృహ సముదాయాల మధ్య కాలి ప్లాట్లలో నీటి నిల్వ చేరి పందులకు, దోమలకి నిలియంగా మారడంతో ఫ్లాట్ యజమానికి వెంటనే నీటి నిలువ లేకుండా చేయాలని చెప్పారు... ఇరుకుగా ఉన్న డ్రైనేజీ లను వెడల్పు చేయాలని, డ్రైనేజీల మీద కట్టడాలను కూల్చివేసి మురుగునీరు సాఫీగా వెళ్లేలా చూడాలని స్పెషల్ ఆఫీసర్, జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు... స్థానిక నాయకులతో కలిసి పలు వీధుల్లో తిరుగుతూ డ్రైనేజీలను పరిశీలించి మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని... ఆ పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు...

## ఆశాలకు ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి



–సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 22(నిజం చెపుతాం)

ఆశాలకు కనీస వేతనం 18వేల రూపాయాల ఫిక్స్ వేతనం ఇవ్వాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశాల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆశాలతో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దాసరి పండు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ..ఆశాలకు నేటికీ ఫిక్స్ వేతనం లేదని వెంటనే ఫిక్స్ వేతనాన్ని నిర్ణయించాలని,గత సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు 15 రోజులపాటు ఆశలు సమ్మె చేశారని ఆ సమ్మె కాలపు వేతనం కూడా నేటికి ఇవ్వలేదని సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఆశాలకు పని భారం పెరుగుతుందని తగ్గించాలని ప్రమాద బీమా సౌకర్యం ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కసగొని లలిత జిల్లా ఉపాధ్యక్షురాలు రంగ సంతోష జిల్లా కోశాధికారి పుష్ప బోనగిరి పిహెచ్సి అధ్యక్షురాలు పల్లెపాటి జ్యోతి నాయకులు జమున,కల్పన, పావని, సుజాత హైమావతి,ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి



పార్వతీపురం , జూలై 22 (నిజం చెపుతాం ప్రతినిధి) : సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ వైద్యులకు సూచించారు. సోమవారం సాలూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించుటకు విచ్చేసిన జిల్లా కలెక్టరు సాలూరు ఏరియా హాస్పిటల్ ను తనిఖీ చేశారు. చికిత్స పొందుతున్న చిన్నారులు, పెద్దలతో మాట్లాడారు. వైద్య సేవల పట్ల ఆరా తీశారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఏరియా ఆసుపత్రి పరిధిలో రక్తహీనత సమస్యలపై ఆరా తీసారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ రక్త నమూనా సేకరించి రక్త హీనతను పరిశీలించాలని ఆయన ఆదేశించారు. రక్త హీనత నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. గర్భిణీలలో రక్త హీనతపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తద్వారా ప్రసవ సమయంలో ఇబ్బందులు రాకుండా చూడవచ్చని చెప్పారు. చిన్నారుల్లో సైతం రక్త హీనత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అంగన్వాడీలలో చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టిక ఆహారం విధిగా అందాలని, దీనిని పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించి సేకరిస్తామని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో రక్త కణాల విభజన యూనిట్ (%దీశ్రీశీస ఎశీఎజూశీఅవత్‌ం ంవజూఋతీఫ్‌శీతీ%) ఏర్పాటు చేస్తామని తెలిపారు. రక్త నిధి కేంద్రాలు ఎక్కువ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని ఆయన అన్నారు. సాలూరులో ప్రస్తుతం 50 పడకలు ఉన్నాయని, వంద పడకలకు పెంచడం జరిగిందని, నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. నిర్మాణాలు త్వరగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. రోగుల తాకిడి ఎక్కువగా ఉన్నందున తాత్కాలిక షెడ్ ను రూ.10 లక్షలతో నిర్మించుటకు మంజూరు చేశామని ఆయన చెప్పారు. రోగులకు మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, మందులు సమయానికి ఇవ్వాలని ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయని, నియంత్రణలో ఉన్నప్పటికీ పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శివ కుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బలిజిపేట మండలం లో ఘనంగా శిక్షా సప్తాహ్ కార్యక్రమం ప్రారంభం




టీఎల్ఎం ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతో ఉపయోగం

బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి సామల సింహాచలం


పార్వతీపురం జూలై 22, (నిజం చెపుతాం ప్రతినిధి) :

టీఎల్ఎం ప్రదర్శనలు విద్యార్థులకు

ఎంతగానో ఉపయోగ పడతాయనిబలిజిపేట మండల విద్యాశాఖ అధికారి 1 సామల సింహాచలం అన్నారు. శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శన ను ఎంఈవో ప్రారంభించారు.

ఈ ప్రదర్శనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తయారు చేసిన వివిధ సబ్జెక్టులకు సంబంధించిన ప్రోజెక్టులు,పాఠ్యఅంశాల ఆధారిత పరికరాలను హెచ్ఎం తో కలిసి ఎంఈవో పరిశీలించారు. విజ్ఞాన దాయకమైన ప్రోజెక్టు లను తయారు చేసిన విద్యార్థులను, టీచర్లను అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఈ నెల 28 వ తేదీ వరకు అన్ని పాఠశాలల్లో శిక్షా సప్తాహ్ లో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం పి శ్రీనివాసరావు, ఎం పైడపు నాయుడు,అజయ్ ప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడాభివృద్ధికి సౌకర్యాలు కల్పించండి- ఎమ్మెల్యే పార్థసారథి



ఆదోని జూలై22 (నిజం చెబుతాం)నియోజకవర్గంలో ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియంలు, ప్లేగ్రౌండ్‌లు, ప్రేక్షకులకు కూర్చోవడానికి సౌకర్యాలు కల్పించాలని ఆదోని ఎంఎల్ఏ డా!! పార్థ సారథి యువత మరియు క్రీడా శాఖ ముఖ్య కార్యదర్శి వినయ్ చంద్ ను సోమవారం సెక్రటేరియట్లో కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్యాడ్మింటన్ కోర్ట్‌ల కోసం అధిక నాణ్యత గల మలేషియన్ వుడ్ ఫ్లోరింగ్‌తో సహా సమగ్ర క్రీడా సౌకర్యాలను తమ నియోజకవర్గంలో సమకూర్చాలని . లైటింగ్, టర్బో ఫ్యాన్లు, క్రికెట్ పిచ్, గడ్డి, ఫెన్సింగ్, ఫుట్‌బాల్, టెన్నిస్, షటిల్, క్రికెట్, అథ్లెటిక్స్ గ్రౌండ్‌లకు అవసరమైన పరికరాలు కూడా సమకూర్చలన్నారు. నెట్‌లు, గోల్‌పోస్టులు, ట్రాక్ లైన్‌లు, ఫుట్‌బాల్, టెన్నిస్, బ్యాడ్మింటన్, క్రికెట్ మరియు అథ్లెటిక్స్ కోసం అవసరమైన ఇతర పరికరాలతో సహా సమగ్ర సౌకర్యాలు సమకూర్చలన్నారు. దీనివల్ల యువత, క్రీడా ఔత్సాహికులకు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందనని ముఖ్య కార్యదర్శికి.వివరించినట్లు తెలిపారు

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి గారి ఆశీర్వాదం తీసుకున్న... ఊట్కూరి వకీల్ సాబ్



సూర్యాపేట్ జులై 22 నిజం చెపుతాం న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ నందు ఎన్రోల్మెంట్ చేసుకున్న సందర్భంగా ఊట్కూరి సైదులు సోమవారం మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు సీనియర్ అడ్వకేట్ గుంట కండ్ల జగదీష్ రెడ్డి గారి ని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా %మీూ% గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి స్ఫూర్తితో, సమాజంలో గౌరవప్రదమైన న్యాయవాద వృత్తిపట్ల అభిమానంతో లా కోర్సు చదవడం చాలా సంతోషించదగ్గ విషయమని ఈ న్యాయవాద విద్య తో సమాజంలో న్యాయ సేవలు అందక ఇబ్బంది పడుతున్న అణగారిన వర్గాలైన దళిత గిరిజన బహుజన మైనార్టీ అగ్రకుల పేదలకు ఉచితంగా న్యాయ సేవలు అందించాలని మాజీ మంత్రి,%మీూ% జగదీష్ రెడ్డి గారు వకీల్ సాబ్ కు హితబోధ చేసి.. అభినందనలతో ఆశీర్వాదం అందించారు.??????

## యాదాద్రి దేవస్థాన ఉద్యోగుల బదిలీలు నిలిపివేలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి



యాదగిరిగుట్ట,జూలై22(నిజంచెపుతాం)

యాదాద్రి దేవస్థానం లో పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీలను నిలిపివేయాలని కోరుతూ. రాష్ట్ర దేవాలయ ఉద్యోగుల సంఘం జేఏసీ చైర్మన్ గజ్వేల్లి రమేష్ బాబు ఆధ్వర్యంలో దేవాలయ ఉద్యోగులు సోమవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను వారి నివాసంలో కలిసి ముఖ్యమంత్రి తొ మాట్లాడి తమా బదిలీల విషయమే చర్చించి నిలుపుదల చేయవలసిందిగావిజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి.అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి న్యాయం చేస్తానని అన్నారు.దేవస్థాన ఉద్యోగులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ఏఈవోలు,పర్యవేక్షకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఖబర్దార్ బీర్ల ఐలయ్య

కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు

స్వెక్రా బాధితులతో త్వరలో ధర్నా

బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య



యాదగిరిగుట్ట,జూలై22(నిజం చెపుతాం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్యఅన్నారు.సోమవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో ఒక్కనాడు జై తెలంగాణ అనని బీర్ల ఐలయ్య, ఉద్యమ నేత కేసీఆర్ ను నిందించడం సిగ్గు చేటు అని మండిపడ్డారు.నీకు ఎమ్మెల్యే హెూదా వచ్చిందంటే అది కేసీఆర్ పుణ్యమేనని గుర్తుంచుకోవాలన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి యాదగిరిగుట్ట ను కేసీఆర్ అభివృద్ధి పరిస్తే ఇప్పుడొచ్చి కోట్ల అభివృద్ధి మీ బంధువులతో చేయిస్తున్న సంగతి ప్రజలు గమనిస్తున్నారని.ప్రభుత్వం వచ్చి 8 నెలలు గడుస్తున్నా గుట్టకు రూపాయి కేటాయించకపోవడం దారుణమని అన్నారు. స్వెక్రా వెంచర్ లో మీరు చేసిన అక్రమాలు త్వరలో బయటకు తీస్తామని తెలిపారు.ఎంతో మంది అమాయకులు స్వెక్రా వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసి,అవి దొరకక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని. త్వరలో బాధితులతో గుట్ట లో ధర్నాకు చేస్తున్నట్లు తెలిపారు.పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.తెలంగాణా తల్లి విగ్రహం వద్ద షెడ్డుల నిర్మాణాన్ని అడ్డుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను సస్పెండ్ చేయాలని కోరితే స్పందన లేదన్నారు.వారిని చర్యలు తీసుకునే వరకు ఊరుకునేది లేదన్నారు.బీర్ల ఐలయ్య తన ఇంట్లో రేవంత్ రెడ్డి పోటో కాదు,కేసీఆర్ పోటో పెట్టుకుని పూజించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, పెరబోయిన సత్యనారాయణ, కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ బాబా, మిట్ట వెంకటయ్య,చిత్తర్ల బాలయ్య, ఆరే శ్రీధర్,కల్వకోలన్ సతీష్ బట్,కన్న రాజు, తాళ్ల రాజేశ్వర్ రెడ్డి,చిరంజీవి, మల్లేష్, ఆకుల రాజేష్, బిట్టు వెంకటేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలిలి ఎమ్మెల్యేకు మధ్యాహ్న భోజన కార్మికుల వినతి



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 22 (నిజం చెపుతాం)

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనం, గుడ్డు బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం 10వేలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వంట చేసేందుకు అవసరమైన గ్యాస్ కు సబ్సిడీ ఇవ్వాలని, సామాజిక భద్రత కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని అక్షయపాత్ర లాంటి సంస్థలకు అప్పగించరాదని చెప్పారు. కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలను ప్రస్తావించి పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మికుల యూనియన్ నాయకులు కరీమున్నీసా, మంగ, సైదమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న నాగరాజు గౌడ్

మునుగోడు జులై 22 (నిజం చెబుతాం): మునుగోడు మండలం చీకటి మామిడి గ్రామ తాజా మాజీ సర్పంచ్ తాటికొండ సంతోష సైదులు చిన్నారుల నూతన పట్టు వస్త్రలంకల మహెూత్సవం కార్యక్రమం మునుగోడు లోని పి ఆర్ ఆర్ గార్డెన్లో నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ఉజ్వల రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు బొడ్డు నాగరాజ్ గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలుదశ ఉద్యమ నాయకులు మేడి అశోక్, బక్క భాస్కర్, మొహమ్మద్ సాజిద్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు...

## భువనగిరిలోని మొబైల్ షాపులో 30 లక్షల విలువ గల టచ్ ఫోన్ లు చోరీ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 22(నిజం చెపుతాం

భువనగిరి పట్టణంలోని స్థానిక వినాయక చౌరస్తా సమీపంలో ఆదివారం రాత్రివేళ దొంగలు సెల్ ఫోన్ దుకాణం షటర్లను ఇనుపరాడుతో తొలగించి షాపులోకి చొరబడ్డారు. సెల్ ఫోన్ షాపులో ఉన్న నగదు టచ్ ఫోన్ లు సుమారు 30 లక్షల విలువ చేసే సెల్ ఫోన్ లను ఎత్తుకెళ్లిన సంఘటన భువనగిరి పట్టణంలో సంచలనంగా మారింది. షాప్ యజమాని చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రోజు హాలిడే సెలవు దినం కావడంతో సోమవారం తమ షాపును రోజువారీగా తెరవడానికి షాపు వద్దకు వచ్చిన సమయంలో షెటర్లు తొలగించి కనిపించడం జరిగిందని, షాపు లోపటికి వెళ్లేసరికి ఫ్రంట్ అద్దాలను బ్రేక్ చేసి పగులగొట్టి షాపులోని సెల్ ఫోన్లు చార్జర్లు ఎత్తుకెళ్లినట్టు తెలిసిందని వెంటనే జరిగిన సంఘటనను పోలీస్ అధికారులకు సమాచారం అందజేసినట్లు తెలిపారు. వెంటనే పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పోలీస్ క్లూస్ టీంతో జరిగిన దొంగతనంపై సీసీ ఫుటేజ్ లను పరిశీలించి వివరాలను సేకరించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

## ఆర్డీవో కు వినతి పత్రం అందజేస్తున్న కిష్టరాయన పల్లి భూ నిర్వాసితులు...



చింతపల్లి. జూలై 22 నిజం చెపుతాం.

డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా కిష్టరాయన పల్లి ప్రాజెక్టు కింద భూములు కోల్పోయి నిర్వాసితులైన గ్రామ రైతులు, ఈదుల గండి గ్రామ బాధితులు సోమవారం దేవరకొండ ఆర్డీవో శ్రీరాములకు తగిన అన్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిష్టరాని పల్లి గ్రామం లోని ఈదుల గండిలోని కిష్టారాయన పల్లి రిజర్వాయర్లు సుమారు వెయ్యి ఎకరాల భూములు కోల్పోయామని, అదేవిధంగా 100 కుటుంబాలు పూర్తిగా గ్రామాన్ని వదిలి నిలువ నీడ లేకుండా బయటికి వెళ్లిపోయామని ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు కిష్టరాయనపల్లి ప్రాజెక్టు కింద 25 మందికి మాత్రమే ఎకరాకు 4 లక్షలు 50 వేల చొప్పున అందజేసి మిగతా వారిని పట్టించుకోలేదు అని ఆర్డీవోకు విన్నవించారు. ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకటించి, ప్రస్తుతం ఉన్న ధర ప్రకారం పది నుండి 20 లక్షల వరకు ఒక్కో ఎకరానికి రైతులకు అందించి ప్రతి ఒక్క నిరుపేద రైతును ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు నేరటి వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ గొ డ్డేటి రమేష్, చక్కని యాదగిరి, కృష్ణయ్య, శ్రీను, నగేష్, యాదయ్య, అంజయ్య, భాస్కర్, భద్రయ్యశ్రీనివాస్,విష్ణు, ఏర్పుల యాదగిరి, తదితరులు ఆర్డీవోను కలిసిన వారిలో ఉన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో ఐలయ్య ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటన చెపించాలి



ఆలేరు జులై 22 (నిజం చెపుతాం)

గత అక్టోబర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో తము అధికారంలోకి వస్తే ఆలేరును రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయిస్తామని ఆలేరు ప్రజలకు హామీ ఇవ్వడం జరిగినది.అలాగే ఎన్నికల ప్రచార సభలలో యాదగిరిగుట్ట మరియు ఆలేరు సభలలో రేవంత్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేపిస్తామని ప్రకటించడం జరిగినది.ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఐలయ్య ఎమ్మెల్యేగా గెలిచి దాదాపు 8 నెలలు కావస్తున్నా ఇంతవరకు ఎలాంటి స్పందన లేదు ఆలేరు అభివృద్ధి జరగాలంటే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయితే తప్ప వేరే అవకాశమే లేదనీ ఆలేరు ప్రజల చిరకాల కోరిక నెరవేరాలంటే ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు ప్రజలకు హామీ ఇచ్చిన ప్రకారము జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఆలేరును రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కు అధికారిక ప్రకటన చేయించాలని అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపునూరి వీరేశం,కో కన్వీనర్లు రాచకొండ జనార్ధన్,చెక్కా వెంకటేష్,మొరిగాడి చంద్రశేఖర్,కేమెడీ ఉప్పలయ్య,కల్లెపు అడవయ్య,పంగ రవి,మల్ రెడ్డి సాంబిరెడ్డి,మొరిగాడి శ్రీశైలం,ఎండి.సలీం,కామిటికారి అశోక్,బాంబే రవి,సముద్రాల సత్యం,బేతి కృష్ణ హరి,అయిత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి



పీ.సి.ఎస్.యు రాష్ట్ర కోశాధికారి మహేష్ డిమాండ్

ఆలేరు జులై 22 (నిజం చెపుతాం)

వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి బడ్జెట్ లో 30 శాతం నిధులు కేటాయించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు రాష్ట్ర కోశాధికారి మామిడాల మహేష్ డిమాండ్ చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని న్యూడెమక్రసి కార్యాలయంలో జరిగిన పిడిఎస్యు డివిజన్ ముఖ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ల ఫీజు రిబర్స్మెంట్ ను విడుదల చేసి,విద్యార్థులను ఆదుకోవాలని కోరారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే జాబ్ క్యాలెండర్ %అబ% విడుదల చేయాలని,ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేయాలని కోరారు.యూనివర్సిటీలకు పర్మినెంట్ విసి లను నియమించాలని కోరారు.ఈ సమావేశంలో ఏం.మధు,ఏం.ప్రవీణ్,నాని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించిన మునుగోడు ఎమ్మెల్యే-




చౌటుప్పల్ బాలికల గురుకుల పాఠశాలలో తెలంగాణలోని నెంబర్ వన్ స్థానంలో అభివృద్ధి చేస్తా

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్,జులై22 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 20వ వార్డు బంగారుగడ్డలో ఉన్న తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలను మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అధ్యక్షతన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోమవారం సందర్శించారు. ఎమ్మెల్యే పాఠశాలను మొత్తం తిరిగి విద్యార్థులకు ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు కావలసినటువంటి మౌలిక వసతులు కల్పించడంలో కృషి చేస్తానని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటిస్తే తప్పదని,ఈ గురుకుల పాఠశాలనీ తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండే విధంగా అభివృద్ధి చేస్తామని అన్నారు.11ఎకరాలలో ఉన్న ఈ పాఠశాలను విద్యార్థులకు వెసులుబాటుగా ఉండే విధంగా తరగతి గదులను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎలాంటి సమస్య తలెత్తకుండా పాఠశాలను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.అనంతరం వన మహెూత్సవంలో భాగంగా ఎమ్మెల్యే కళాశాల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండి బాబా షరీఫ్,పోలోజు శ్రీధర్ బాబు, సందగళ్ళ విజయ సతీష్,ఊడుగు శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,పబ్బు రాజు గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, తాడూరి పరమేష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సరోజిని, మరియు ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను అభినందించిన ఎస్సై వెంకట శ్రీను




ఆలేరు జులై 22 (నిజం చెపుతాం)

హైదరాబాద్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండో స్టేడియంలో ఆదివారం నాడు జరిగిన 1వ ఇంటర్నేషనల్ మారిటల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2024 కరాటే,కుంపు,టైక్వాండో ఈవెంట్స్ లో ఇంటర్నేషనల్ కరాటే పోటీలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఎం.హరిత, బి.భావన, జీ.తేజ్ పాల్ రెడ్డి గోల్డు మెడల్ సాధించారు.సెకండ్ ప్లేస్ సిల్వర్ మెడల్ ఇద్దరూ విద్యార్థులు సమీర్ రహేమన్,ఏ.మనోజ్ లు సాధించారు.వీరికి చదువు తో పాటు,ఆత్మ రక్షణ కోసం కరాటే కూడా అవసరమని ఆలేరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట శ్రీను అన్నారు.అనంతరం వారిని పత్యేకంగా అభినందించి వీరికి శిక్షణ ఇచ్చిన మాస్టర్ దర్శనం క్రాంతి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ పోటీలలో ఇతర దేశాల నుండి కూడా హాజయ్యారని దాదాపుగా 2000 మంది విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారని క్రాంతి తెలిపారు.

# ఘనంగా మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు జయంతి వేడుకలు



తుంగతుర్తి ప్రతినిధి జులై 22 నిజం చెబుతాం

తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు జయంతి వేడుకలను తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి మాట్లాడారు. నిజం ప్రభువును ఎదిరిస్తూ అనేక పోరాటాలు చేసి రచనలు రచించారని, నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి ఈనాటి ఉద్యమానికి ప్రేరణనందించిన మహానీయుడని కొనియాడారు. దాశరథి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్ గౌడ్, బొంకూరి శ్యామ్, లకావత్ యాకు నాయక్, తడకమళ్ల రవికుమార్, మల్లెపాక వెంకన్న, గునిగంటి సంతోష్ గౌడ్, కొండగడుపుల వెంకటేష్, బొజ్జ సాయికిరణ్, గోపగాని వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నా ప్రతి అడుగు ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ..



పదేళ్లుగా పరిష్కారం కానీ ప్రతి సమస్యపై ప్రత్యేక దృష్టి

మార్నింగ్ వాక్ లో దామన్నలిలిలి

సూర్యాపేట్ జూలై 22 నిజం చెపుతాం న్యూస్ ::

మార్నింగ్ వాక్ లో భాగంగా సోమవారం ఉదయం పట్టణంలోని 20,21,36 వార్డుల్లోని పుల్లారెడ్డి చెరువు బ్రిడ్జ్ పరిశీలించి అక్కడికి నుండి 7, 22వ వార్డుల్లో రాజీవ్ నగర్ ప్రాంతాలలో పర్యటించి ట్రీట్మెంట్ ప్లాంటును పరిశీలించి ప్రజా సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించి మాట్లాడారు. పదేండ్ల పాలనలో శివారు ప్రాంతాలు వెనుక పడ్డాయని ఇక్కడ ప్రజలు సమస్యల పై వినతి పత్రాలు సమర్పించిన స్పందించలేదన్నారు. రెండు నెలలపాటు సూర్యాపేట మున్సిపాలిటీపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం కానీ ప్రతి సమస్యను పరిష్కరిస్తానన్నారు. వర్షాకాలం వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుంట అధికారులు అప్రమత్తమై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా శివారు ప్రాంతమైన మందుల వాడ ప్రజలకు పారిశుధ్య సమస్య లేకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే 22వ వార్డులో 11 కెవి వైర్లు ప్రమాదకరంగా ఇండ్లపై నుంచి వెళుతున్నాయని గతంలో ఈ సమస్యను చెప్పినప్పటికీ పరిష్కరించలేదని తెలుసుకొని అక్కడికక్కడే విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. జమ్మిగడ్డ లోని ట్రీట్మెంట్ ప్లాంటును పరిశీలించి నాలలో మురుగు నీరు ఆగకుండా సక్రమంగా ట్రీట్మెంట్ నిర్వహించి ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా చేయాలని సూచించారు. దామన్న వార్డుల్లో తిరుగుతూ కనిపించిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరిస్తుండడంతో పదేళ్లుగా పరిష్కారం కానీ ప్రతి సమస్య పరిష్కారం అవుతుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# పోలీసు కళాభృందం తో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం



గరిడేపల్లి జూలై 22 (నిజం చెపుతాం)

కస్తూర్బా పాఠశాల కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సోమవారం రోజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ ఈట సైదులు మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ లో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఎటిఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు, ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైనపాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎస్వో శైలజా, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, హొంగార్డ్ సత్తయ్య కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి, గురులింగం, క్రిష్ణ, చారి, నాగర్జున మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పెన్ పహాడ్ కు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కి విచ్చేసిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి కి ఘన స్వాగతం



పెన్ పహాడ్ జులై 22 నిజం చెబుతాం:

మూడవసారి సూర్యాపేట శాసనసభ్యుడిగా ఎన్నికైన మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి ని ఘనంగా స్వాగతం పలికి సన్మానించిన పెన్ పహాడు టిఆర్ఎస్ నాయకులు పెన్ పహాడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూర్యాపేట అభివృద్ధి ప్రదాత హ్యాట్రిక్ ఎమ్మెల్యే శ్రీ గుంట కండ్ల జగదీశ్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినందుకు వారికి స్వాగతం పలుకుతున్న మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగంధర్, మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, మాజీ జెడ్పిటిసి మామిడి అనిత అంజయ్య , సూర్యాపేట జిల్లా తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు ,సింగిల్ విండో చైర్మన్లు నా తల జానకిరామ్ రెడ్డి ,వెన్న సీతారామరెడ్డి పార్టీ నాయకులు జూలకంటి వెంకట్ రెడ్డి, ఉర్లకొండ రాధాకృష్ణ,చెన్ను శ్రీనివాస్ రెడ్డి నెమ్మది నగేష్, భూక్య రవీందర్, వెంకన్న, రామినేని కృష్ణయ్య,మామిడి సుధాకర్ ,మీసాల లచ్చయ్య ,మామిడి వెంకన్న, ఎస్కే కాసిం, పేర్ల లింగయ్య మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

# వరి నాటు యంత్రముతో.... రైతుకు లాభం



కూలీల బాధ పోయిందంటున్న రైతులు... ఎకరాకు 4000 ఖర్చు

కూలీలయితే ఎకరాకు.... 8000 రూపాయలు.

తుంగతుర్తి ప్రతినిధి జులై 22 నిజం చెపుతాం

తుంగతుర్తి మండలంలోని రైతులు ఖరీఫ్ సీజన్లో సరికొత్త వరి నాటు యంత్రముతో భిన్న పద్ధతిలో మొదటగా వరి విత్తనాల ఎకరాకు 15 కేజీలు సేకరించి, మల్ల లో ప్రత్యేకంగా జాబు కాగితాల పై నారుమడి చేసి, వరి నారు తయారు చేసుకుని అనంతరం పెద్ద పెద్ద మడులుగా తయారు చేసుకుని వరి నారును వరి నాటి యంత్రము యాజమాన్యం వారే ముందస్తుగా ట్రేలు ఇచ్చి ట్రేలు నాటును పెట్టుకుని, నాటు యంత్రములు ఫిక్స్ చేసుకొని మల్ల లో ట్రాక్టర్ ద్వారా నాటు వేస్తున్నారు. దీనితో రైతుకి కేవలం ఎకరాకు 4000 రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుందని రైతు ముత్యాల వెంకన్న తెలిపారు. గతంలో ఎకరాకు 5000 రూపాయలు నాటు కట్టు నారపీకినందుకు ?2,000 నారు మల్లెలకి మోసినందుకు 1500 రూపాయలు, సాయంత్రం పని ముగియగానే కూలీల కోసం కూల్ డ్రింకులు మరియు అదనంగా రవాణా ఖర్చు తో సుమారు ఎనిమిది వేల రూపాయలు ఖర్చవుతుందని, ప్రస్తుతం కేవలం ఎకరాకు 4000 రూపాయలతో పూర్తిగా నారు వేసి వెళ్ళిపోతున్నట్టు తెలిపారు. వరి నాటు వేసే యంత్రముతో ప్రతి రైతుకు ఎకరాకు 4000 రూపాయలు మిగులుతుందని, ప్రతి రైతుకు లాభాదాయకంగా ఉంటుందని తెలిపారు

# ప్రజా ఉద్యమాలకు ఊపిరిలూదండి




ప్రజా సంఘాల బాధ్యులకు దిశా నిర్దేశం చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్

సూర్యాపేట జూలై 22 నిజం చెపుతా%శీ% న్యూస్ :

జిల్లా వ్యాప్తంగా ప్రజానీకం ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం పట్ల అధ్యయనం చేసి సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల బాధ్యులు ఆయా వర్గాల ప్రజలను సమీకరించి ఉద్యమాల బాట పట్టించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్.....పార్టీ ప్రజాసంఘాల బాధ్యులకు దిశా నిర్దేశం చేశారు

సోమవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం ధర్మభిక్షం భవన్ లో జరిగిన పార్టీ సబ్ కమిటీల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.... సమాజంలో విద్యార్థుల సమస్యలైన ఫీజు రియంబర్స్మెంట్ సమస్యలు,,హాస్టల్ సమస్యలు,, అధిక ఫీజుల పై నియంత్రణ లేని పరిస్థితిఉన్నదని, అలాగే నిరుద్యోగులకు భృతి ఇస్తామన్న ప్రభుత్వ వాగ్దానం తక్షణమే అమలు చేయాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేసి దశాబ్దాలుగా నిరుద్యోగంతో కునారిల్లి పోతున్న యువతకు భవిష్యత్తు పట్ల భద్రత కల్పించాలని, మహిళలకు నెలకు ?2,500 ఇస్తామని గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిందని..ప్రకటించిన విధంగా అమలు చేయాలని, రైతాంగానికి మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, ఉపాధి హామీ పథకానికి అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం కూడా అండగా నిలిచి వ్యవసాయ కూలీలకు జీవన భద్రత కల్పించాలని ఇలా ఎన్నో సమస్యలు అపరిష్కృతగా ఉన్నందున ఈ సమస్యల పరిష్కారం కోసం ఆయా వర్గ ప్రజల ను సమీకరించి ఉద్యమాల బాట పట్టించాలని ఆయన కోరారు.

సమావేశంలో జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళధనుంజయ నాయుడు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, మహిళా సభ్యత్వ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, గీత పరివారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ కోటయ్య ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లయ్య దొంతగాని సత్యనారాయణ ఏఐవైఎఫ్ బాధ్యులు శ్రీకాంత్, ఫయాజ్ మూరగుండ్ల లక్ష్మయ్య రెమిడాల రాజు దొడ్డ వెంకటయ్య రావుల సత్యం బాదే నరసయ్య ఉప్పతల కోటమ్మ,, ఏ లక్ష్మి,అలివేలు, రేగట్టె లింగయ్య అల్లిక లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి.




పుల్లూరి సింహాద్రి పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడులిలి

సూర్యాపేట జులై 22 నిజం చెపుతా%శీ% న్యూస్ ::

-రేపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిచే బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు సింహాద్రి డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులతో ర్యాలీ తీసి అనంతరం కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1964లో కొఠారి కమిషన్ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపితం చేయాలంటే కేంద్ర బడ్జెట్లో 10 శాతం నిధులు, ఆయా రాష్ట్రాలలో 30% నిధులు విద్యకు కేటాయించాలని సూచించారు. కమిషన్ వచ్చి 60 సంవత్సరాలు దాటుతున్న నేటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు తక్కువ బడ్జెట్ కేటాయించడం వలన ప్రభుత్వ విద్యను నీరు కారుస్తున్నాయి. కానీ నేటి కూడా ఈ కమిటీ యొక్క సిఫార్సులు అమలు కావడం లేదు. అందువలన ప్రభుత్వ విద్య పూర్తిగా ప్రవేట్ పరం అవుతుందని తద్వారా పేద విద్యార్థులు విద్య నేర్చుకోవడంలో వెనుకబడుతున్నారు. వీళ్లకు విద్య చెప్పించే పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాలుగా రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 6 శాతం నిధులు కూడా కేటాయించ కుండా ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. నూతనంగా ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వీటిని సమీక్షిస్తామని ప్రకటించారు. కానీ నూతన ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడుస్తున్నా విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 8 వేల కోట్లకు పైగా స్కాలర్షిప్స్,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే ఒకే విడతలో విడుదల చేయాలి. విద్యా కమిషన్ ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు మరియు యూనివర్సిటీల సమస్యలపై అధ్యయనం చేసి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పి.డి.ఎస్.యు నాయకులు సంధ్య వర్షిని, శైలజ, మమత, శార్వాణి, మధు వినయ్ నవీన్ పవన్ మహేష్, పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ ప్రక్రియను పరిశీలన...

బ్యాంకర్లు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి....లిలిలిలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్...లిలిలిలిలి

సూర్యాపేట జులై 22 నిజం చెపుతాం న్యూస్ :::

సూర్యాపేట పట్టణంలోని నాగార్జున గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎడిబి బ్యాంకు లో జరుగుతున్న రుణమాఫీ ప్రక్రియను కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. బ్యాంకులో రైతు ఖాతాలో జమవుతున్న రైతు రుణమాఫీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బ్యాంకు సిబ్బంది చూడాలని తేలిపారు. గ్రామీణ బ్యాంకు నందు కేసారం గ్రామంలో వచ్చిన మేరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తో కలెక్టర్ మాట్లాడారు రుణమాఫీ రైతు ఖాతాలో ఎంత జమ అయిందో కలెక్టర్ పరిశీలించారు. ఖాతాలో 95,650 రూపాయలు రైతు రుణమాఫీ క్రింద జమ అయినవని రైతు కలెక్టర్కు తెలిపారు. అనంతరం ఎస్బిఐ ఎడిబి బ్యాంకు ను కలెక్టర్ పరిశీలించారు. రైతు రుణమాఫీ వాల్య తండా గ్రామానికి చెందిన ధరావత్ నాగులు 81,057, రుణమాఫీ కింద లోన్ తీసుకోనగా ప్రభుత్వం పూర్తిగా 81,057 రుణమాఫీ చేసిందని నాగులు కలెక్టర్కు వివరించారు. పిల్లలజగ్గు తండా గ్రామానికి చెందిన గుగులోతు సాజి క్రాప్ లోను ద్వారా 94, 148 రూపాయలు తీసుకొనగా రుణమాఫీ కింద ప్రభుత్వం 94,148 రూపాయలు జమ చేసిందని సంతోషంగా కలెక్టర్కు వివరించారు. బ్యాంకర్లు రైతులకు రుణమాఫీ ఆధార్ అనుసంధానం చేసిన ఖాతాలో జమైనది వివరంగా తెలపాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట లీడు బ్యాంకు మేనేజర్ చింతల బాబుజి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ అధికారి దినకర్, బ్యాంకు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మన్నెం ను పరామర్శించిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి



సూర్యాపేట్ జులై 22 నిజం చెపుతాం న్యూస్ :::

సూర్యపేట జిల్లా కేంద్రంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మన్నెం సదాశివ రెడ్డి ని మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి సోమవారం ఉదయం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.

# పేద ఆడపిల్లల కోసమే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం



ఆత్మకూర్ ఎస్ జూలై 22 (నిజం చెబుతాం):

నిరుపేదలు ఆడపిల్లల పెండ్లిలు చేయడం భారంకావడం తో అలాంటి పేద ప్రజల తల్లిదండ్రులను ఆదుకోవడానికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అందించాలన్న ఆలోచన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ దే అని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 87 మంది లబ్ధిదారులకు 87 లక్షల 10వేల 092 రూపాయల చెక్కులను అందజేసి మాట్లాడారు. ఆడపిల్లల పెండ్లి లు చేయాలంటే తల్లిదండ్రులు అప్పులు తెచ్చి, అప్పులు తీర్చలేక ఇబ్బందులు పడుతున్నారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించి మొదట ఎస్సీ ఎస్టీ కుటుంబంలో ఆడపిల్ల పెళ్లికి 20వేల కల్యాణ లక్ష్మి ప్రవేశపెట్టారు. అటు తర్వాత 20 వేలు చాలావని దానిని 50 వేలు చేశారు. ఎస్సీ ఎస్టీ తో పాటు బీసీలలో మైనారిటీలలో పేదవారు ఉంటారని ఈ పథకాన్ని వారికి కూడా వర్తింపచేయాలని 75 వేలకు పెంచారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని మొదట పెళ్లికూతురు పేరుమీద అందించామని. ఆ పథకాన్ని 1 లక్ష 116 రూపాయలు పెంచి పెళ్లికూతురు తల్లి పేరు మీద అందించి పేద కుటుంబాలను ఆదుకున్న మహా వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కుతుంది అన్నారు. పేద ప్రజల కోసం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ప్రవేశ పెట్టాలని ఆలోచన మాజీ ముఖ్యమంత్రి తప్ప మరెవరికి రాలేదన్నారు. కళ్యాణ లక్ష్మి చెక్కులతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేసే తులం బంగారం ఇస్తే బాగుండని కార్యక్రమాలు పాల్గొన్న ఆర్డీవోను అన్నారు. తులం బంగారం పథకం గురించి ఎలాంటి సమాచారం రాలేదని ఆర్డీవో సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణు మాధవరావు, తహసిల్దార్ వినోద్ కుమార్, ఎంపీడీవో ఎండి హసీం, పి ఎ సి ఎస్ చైర్మన్ కొనతం సత్యనారాయణ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, ఆర్ ఐ రమేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ తక్షణమే రూపొందించాలి

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబ డిమాండ్

తుంగతుర్తి ప్రతినిధి జులై 22 నిజం చెపుతాం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు కింది విషయాలపై తుంగలో తొక్కారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లె పాక సాయి బాబా ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బిసి డిక్లరేషన్ పూర్తిస్థాయిలో చేయాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బిజెపి నాయకులతో కలిసి తాసిల్దార్ కంటమయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరిజర్వేషన్లు : ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని ఎకౌంట్లో వేస్తామన్న హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారు. ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని, కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు గాని తీసుకోలేదు.. క్షణమే ముఖ్యమంత్రి బీసీ డిక్లరేషన్ రూపొందించుటకు ప్రణాళికలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు గడ్డం ఉప్పలయ్య , కత్తుల నరేష్, ఉప్పుల లింగయ్య, రాఫీక్, నాగయ్య, వెంకన్న, , పూసపెల్లి శ్రీనివాస్, బొంకూరి నవీన్, లింగస్వామి, మనోజ్, కాశయ్య, తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి మహిళకు 2500 పింఛన్ ఎప్పుడు ఇస్తారు

ముసలమ్మకు ముసలయ్యేక పింఛను ఎక్కడ అడ్రస్ లేని తులం బంగారం

మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

పెన్ పహాడ్ జూలై 22 నిజం చెబుతాం:

ప్రతి మహిళకు 2500 ఎప్పుడు ఇస్తారు? ముసలమ్మకు ముసలయ్యకు ఇద్దరికి పింఛన్ ఇస్తానన్నారుగా? తులం బంగారం అడ్రస్ ఎక్కడ? వ్యవసాయ పెట్టుబడి ఎప్పుడు ఇస్తారు ?ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పరిస్థితి ఆగమనగోచరంగా ఉన్నదని సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి కుంతకండ్ల జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం పెన్ పహాడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ 63 మంది లబ్ధిదారులకు వివిధ గ్రామాల వారికి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారం వస్తుందని కొత్తగా పెళ్లైన వారు ఆశపడ్డారని వారి ఆశలు అడియాశలయ్యాయన్నారు. తీరా చూస్తే గత ప్రభుత్వ హయాంలో జారీ అయిన చెక్కులే ఇచ్చారన్నారు. ఎన్నికల సమయంలో హామీలను అమలు చేయాలని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, జానకిరామ్ రెడ్డి, తాసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి, ఎంపీడీవో జంజనాల వెంకటేశ్వరరావు, జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు నెమ్మది బిక్షం, మామిడి అనిత అంజయ్య, దొంగరి యుగేందర్, జూలకంటి వెంకటరెడ్డి, మామిడి వెంకన్న, బిట్టు నాగేశ్వరరావు, భూక్య రవీందర్, కొండేటి సుధాకర్, చెన్ను శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## మా గోడు పట్టించుకునే వారు ఎవరు..?



**- డ్వాక్రా సంఘాల ఆవేదన**
**- మహిళ సంఘాల్లో మగ వివోఏ ల పెత్తనం పట్టించుకోని సీసీ లు**
**- అవసరానికి అందని డ్వాక్రా సాయం**
**- ప్రభుత్వ శాఖలో ఒకే వ్యక్తులకు రెండు జీతభత్యాలు**
**- ఉపాధి లేక పలువురు నిరుద్యోగులు విలవిల**

జిల్లా ప్రతినిధి: జులై 22 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలోని డ్వాక్రా మహిళ సంఘాల ఆవేదన. పట్టించుకోని సీసీ లు, అందుబాటులో లేని వివోఏ ల వల్ల, డ్వాక్రా సంఘ సభ్యులు ఋణాల కోసం వివోఏ ల ఇండ్ల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. వివోఏ లు మాత్రం సొంత పనులకే ప్రాధాన్యత ఇస్తూ.. సంఘ సభ్యులకు ఎలాంటి మీటింగ్ లు పెట్టకుండా.. ఎటువంటి తీర్మానాలు వ్రాయకుండా.. నెల నెల సంఘా ల వద్ద నుండి ప్రతి తీర్మానం పేరుతో డబ్బులు వసూలు చేస్తూన్నారు. కానీ సంఘాలకు బ్యాంకు లింకేజీలు, గ్రామ సంఘాల అప్పు గాని ఎటువంటి ఋణాలు ఇప్పించ కుండా.. సభ్యత్వాలు, వాటాదనం పేరుతో విచ్చల విడిగా వెయిల రూపాయలు డ్రా చేసుకోవడం, సభ్యుల వద్ద వెయిల కు వెయిలు వసూలు చేసి అమాయక సంఘ సభ్యులను మోసం చేస్తున్నారు. రకరకాలుగా ఇలా తీర్మాణాల పేరుతో డబ్బులు వసూలు చేయడం ఏమిటని సంఘ సభ్యులు తమ ఆవేదనను వెళ్లగక్కుతున్నారు.

**- సీసీ ల వద్దకే డ్వాక్రా సంఘాలు..**

కనీసం సీసీ లకైనా మొరపెట్టుకుంటే సంఘ సభ్యుల సమస్యలు తీరుతాయని, చంట్టి పిల్లలను వదిలేసి ఆఫిసుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయింది. ఎంతసేపటికి సీసీ ల వద్దకు సభ్యులు రావడం లేదని, సంఘ సభ్యులనే నిలదీస్తున్నారు తప్పా.! గ్రామాల్లో పనిచేయని వివోఏ లపై, అందుబాటులో లేని వివోఏ లపై ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. గ్రామాలలో సంఘాలకు చేరువలో సెర్ప్ సేవలు అందించాలనే ఉద్దేశ్యం తో నేరుగా ఏ గ్రామానికి ఆ గ్రామంలో పలు గ్రామ సంఘాలు, సంఘాలు(గ్రూపులు)గా ఏర్పాటు చేసి, సేవలు అందించాలని నిబంధనలు ఉన్నా.. వాటిని మరిచి, గ్రామ సంఘాలే సీసీ ల చుట్టూ తిరగడం, తిప్పించుకోవడం విడ్డూరంగా ఉందని పలువురు సంఘ సభ్యులు మాట్లాడుకుంటున్నారు.


**- అవసరానికి అందని డ్వాక్రా సాయం..**

ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరు మండలంలో డ్వాక్రా ఋణాలు ఎంతగానో ఉపయోగపడతాయని, అవసరానికి ఆసరాగా డ్వాక్రా సంఘాలు నిలుస్తాయని భావించిన సంఘ సభ్యులకు నిరాశ ఎదురవుతుంది.కనీసం వ్యవసాయ సీజన్ కు పెట్టుబడుల సాయం అందిస్తారని మరికొందరు ఎదురు చూస్తున్నా.. కొంతమంది వివోఏ లు మాత్రం అందుబాటులో లేకుండా.. డ్వాక్రా సంఘాలను వదిలేసి సొంత పనులు చేసుకుంటున్నారని సంఘ తెలియ జేశారు.

**- వ్యక్తి ఒక్కరే.. ప్రభుత్వ జీతం మాత్రం రెండు..**

ముఖ్యంగా.. ఈ రోజులలో ఉద్యోగ ఉపాధి లేక యువత ఎన్నో సమస్యలతో సతమతమవుతుంటే.. కొందరు ఐకేపీ వివోఏ లు మాత్రం పలు ప్రభుత్వ కార్యాలయాలలో అక్కడా.. ఇక్కడా.. నేనే ఉంటా.. అన్నట్లుగా., రెండు మూడు విధాలుగా ప్రభుత్వ జీతాలు ఒక్కరే తీసుకుంటున్నారు. ఇది ఏ జీవో ప్రకారం వారికి సాధ్యం అవుతుందో.. సంబంధిత అధికారులకే తెలియాలి. డ్వాక్రా సంఘాలకు సంఘ సభ్యులు దూరం అవ్వడానికి కారణం మగవారి పెత్తనం ఎక్కువ అవ్వడం. పేరుకి మహిళ మండల సమైక్య లుగా పిలవబడుతున్నా.! గ్రామాల్లో చేసేది మాత్రం మగవారు. అందువల్ల మహిళల పట్ల చిన్న చూపు, చులకన భావం ఎక్కువై.. కొందరు వివోఏ లు పట్టించుకోకపోవడం. సంఘాలు కూడా మగవారిని ఎదిరించలేక సాయం కోసం ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొన్నదని డ్వాక్రా గ్రూపు సభ్యులు ఆవేదన మొరపెట్టు కుంటున్నారు.

## పునరావస కేంద్రాలు ఏర్పాటు.. తహసిల్దార్ఎం. శ్రీనివాస్



చర్ల జూలై 22 (నిజం న్యూస్ ) గోదావరి నీటిమట్టం47. 05. అడుగుల మేర పెరుగుతున్న దృశ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లోతట్టు ప్రాంతాల ప్రజల కొరకు ముందస్తు చర్యల భాగంగా 10 పునరావస కేంద్రాలను ఏర్పటు చేసినట్లు తాహసిల్దార్ ఎం శ్రీనివాస్ సోమవారం తెలిపారు మండలంలోని రాళ్ల గూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల. చర్లలోని జూనియర్ కళాశాల. జిపి పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల. తేగడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల. కలివేరు రైతు వేదిక. సత్యనారాయణపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల రైతు వేదిక. కుదునూరు మామిడిగూడెం దేవరపల్లి లో పునరావస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు

## బూర్గంపహాడ్ సొంపల్లి కి మధ్య రాకపోకలు బంద్



**- మ్రోగిన 2వ ప్రమాద హెచ్చరిక ఘంటికలు..**

భద్రాచలం జూలై 22( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ సొంపల్లి కి మధ్యలో ఉన్నా దోమల వాగు సమీపంలో రోడ్డు పైకి వచ్చి చేరిన వరద నీరు దీంతో ఆ రెండు గ్రామాలకు మధ్యలో రాకపోకలు నిలిచిపోయాయి. 2వ ప్రమాద హెచ్చరిక అయిన 48 అడుగులకు చేరుకున్న గోదావరి. పోలవరం వద్ద గోదావరి వరద దిగువకు వెళ్తూనే ఉంధి. శబరి ఎగపోతు కారణంగా గోదావరి ఉరకలు,ఎగువ వరద అందితే గోదావరి మరింత పెరిగే అవకాశం గోధ గోదావరి రేపు ఉదయానికి 3వ ప్రమాద హెచ్చరిక అయిన 53 అడుగులు చేరుకొనే అవకాశం ఉంది. ఇదే తరుణంలో గోదావరి పెరిగి 53 అడుగులు చేరితే భద్రాద్రి జిల్లాలో మరికొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయే అవకాశం ఉంది. ఇప్పటికే జిల్లాలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది మండల స్థాయి సమావేశాలు పెట్టీ ముందస్తు చర్యలు చేపడుతున్నారు.

# పెద్దవాగు నిర్వాసితులందరినీ ఆదుకుంటాం

- రెవిన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.
- ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ గృహాలు కట్టిస్తాం
- ఇసుక మేట వేసిన 400 ఎకరాల రైతులకు పరిహారమిస్తాం
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులకు నోటీసులిచ్చాం
- ప్రాజెక్ట్ మరమ్మతులకు తక్షణ సాయం రూ.8కోట్ల కేటాయింపు
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పెద్దవాగు ప్రాజెక్ట్ గండి పరిశీలన
- 51 మంది ముంపు నిర్వాసితుల ఇళ్లకు వెళ్లి పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం





జిల్లా ప్రతినిధి: సత్యనారాయణ జులై 22 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ నెల 18వ తేదీన వరద ఉప్పొంగి గుమ్మడపల్లి గ్రామం వద్ద పెద్దవాగు ప్రాజెక్టు గండి పడి కట్ట తెగిన ప్రాంతాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం పరిశీలించారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి ధ్వంసమైన ప్రాజెక్ట్ ప్రదేశంలో కలియతిరిగి చూసి ప్రాజెక్ట్ కు ఇంతటి గండి పడటం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక అధికారుల ద్వారా పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కోయరంగాపురం, గుమ్మడవల్లి, కొత్తూరు గ్రామాల్లో 51 మంది వరద ముంపు నిర్వాసితుల ఇళ్లకు మంత్రి పొంగులేటి స్వయంగా వెళ్లి పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. కొత్తూరు గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మరణించిన శివ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయా ప్రాంతాల్లో నిర్వాసితులను ఓదారుస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. కోయరంగాపురం గ్రామంలో విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడారు. ఆ వివరాలు ఇలా.. ఎకరానికి రూ.10వేలు..నష్టం జరిగిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అదుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. 400 ఎకరాలు ఇసుక మేటతో పూడుకుపోయినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఎకరాకు రూ. 10 వేల చొప్పున తొలగింపు కోసం ఇస్తామని ప్రకటించారు. పత్తి, వరి పంటలు నష్టపోయిన రైతులకు విత్తనాలు ఉచితంగా ఇస్తామని తెలిపారు. వరదలో కొట్టుకుపోయిన ఒక్కో గొర్రె యజమానికి రూ.3వేలు, ఆవులు, గేదెలకు సంబంధించి యజమానికి రూ. 20,000వేలను ప్రభుత్వం ఇవ్వనుందని తెలిపారు. వరద వల్ల నీట మునిగి ఇళ్లను కోల్పోయిన వారందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తామని మంత్రి అభయమిచ్చారు. అధికారులకు నోటీసులిచ్చాం.. ప్రాజెక్టు మూడు గేట్లతో 40 వేల క్యూసెక్కుల వరద విడుదల అవుతుందని, 70 వేల క్యూసెక్కులు వచ్చినప్పుడు అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రాజెక్ట్ గండి పడిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. సరైన సమయానికి గేట్లు ఎత్తి ఉంటే ఇంతటి ముప్పు జరిగేది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులైన అధికారులకు ఇప్పటికే షోకాజు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ రోజు ఉదయం ముఖ్యమంత్రితో మాట్లాడి తక్షణ మరమ్మతుల కోసం రూ.8 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు.భూ కబ్జాలపై సర్వే చేయాలని కలెక్టర్ కు ఆదేశం పెద్దవాగు ప్రాజెక్ట్ భూములను కొందరు కబ్జా చేశారని స్థానిక రైతులు ఆరోపించగా మంత్రి పొంగులేటి వెంటనే స్పందించారు. వర్షాలు తగ్గాక పూర్తిస్థాయిలో సర్వే చేయించాలని కలెక్టర్ ను ఆదేశించారు.ఆంధ్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పొంగులేటి..41 మంది రైతు కూలీలను రక్షించేందుకు వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో మాట్లాడామని, హెలికాప్టర్ సహాయంతో వారిని కాపాడారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ సర్కారుకు తెలంగాణ ప్రభుత్వ%శీ% తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సి ఈ ఏ.శ్రీనివాసరెడ్డి రెడ్డి, ఎస్సీ ఎస్ శ్రీనివాస రెడ్డి,కొత్తగూడెం ఆర్డీవో మధు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, ఆర్ అండ్ బి ఈ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఎన్పీడీసీఎల్ ఎస్సీ బికం సింగ్, అశ్వరావుపేట తాసిల్దార్, డీఎస్పీ పాల్వంచ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ ప్రమాద హెచ్చరిక

**- ఏజెన్సీలో పెరుగుతున్న వరద భయం**
**- ఇతర రాష్ట్రాలకు రాకపోకలు బంద్**
**- ఎక్కడికి అక్కడ పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న అధికారులు**
**- పునరావాస కేంద్రాలుకు తరలి వెళ్లాలి : కలెక్టర్ జితేష్ వి.పాటిల్**



భద్రాచలం జూలై22 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పరిసర ప్రాంతాల్లోని ఏజెన్సీలో వరద భయం పెరుగుతుండడంతో టెన్షన్ టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇప్పటికే గోదావరి క్రమక్రమంగా పెరుగుతూనే ఉంది తప్ప ఎక్కడ శాంతించిన పరిస్థితులు ఇప్పటివరకు నెలకొనలేదు. కాగా ఆదివారం సాయంత్రం 6.51 సమయానికి భద్రాచలం వద్ద గోదావరి 43 అడుగులు దాటడంతో భద్రాచలం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసిన విషయం విధితమ. అయితే అప్పటినుండి క్రమక్రమంగా గోదావరి పెరుగుతూ సోమవారం 2.04 సమయానికి 48 అడుగులు మేరకు గోదావరి నీటిమట్టం చేరుకోవడంతో భద్రాచలం ఆర్డీవో రెండో ప్రమాద హెచ్చరికను సైతం జారీ చేశారు. ఇప్పటికే అధికారులు ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ పునరావస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. గత మూడు నాలుగు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు ఇప్పటికే ఎగువ ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రాజెక్టులన్ని గరిష్ట సాయి నీటిమట్టానికి వరదనీటితో నిండి ఉన్నాయి. ఈ మేరకు ఉన్నతాధికారుల సైతం ఆయా ప్రాజెక్ట్ నుంచి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఇప్పుడప్పుడే గోదావరి శాంతించే అవకాశాలు ఉన్నట్లు కనిపించడం లేదని పలువురు పేర్కొంటున్నారు. కొనసాగుతున్న వరద ఉధృతిఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వచ్చి చేరుకుతుంది. ఈ మేరకు గోదావరి వరదలను ప్రభావితం చేసే ప్రాజెక్టులు నీటిమట్టం గరిష్ట సాయి చేరుకోవడంతో సంబంధిత అధికారులు నీటిని దిగువకు వదులుతున్నారు. భద్రాచలం సమీపంలో ఉన్న తాలిపేరు ప్రాజెక్టు నుండి ప్రస్తుతం 25 గేట్లను ఓపెన్ చేసి 49,574 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఇతర రాష్ట్రాలకు రాకపోకలు బంద్ జిల్లాలో కురుస్తున్న వర్షాలకు గోదావరి నది తో పాటు వాగులు, వంకలు ఉప్పొంగి వరద నీరు రోడ్లపై చేరుతుండడంతో రవాణా వ్యవస్థ స్తంభించిపోతుంది. ఈ నేపద్యంలో ఇతర రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం డివిజన్ పరిసర ప్రాంతాల్లో ప్రధాన రహదారులపై కి వరదనీయ చేరుకోవడంతో చతిస్గడ్, ఆంధ్ర రాష్ట్రాలకు రాకపోకలు బంద్ అవుతున్నాయి. ఇప్పటికే భద్రాచలం నుండి కూనవరం వెళ్లే మార్గం పైకి వరద నీరు చేరుకోవడంతో ఆ మార్గం గుండ రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నందిగామ, మురుమూరు ప్రధాన రహదారిపై గోదారి ప్రవహిస్తుండడంతో అక్కడ సైతం రాకపోకలు సాగించే అవకాశం లేకపోయింది. కాదా బూర్గంపాడు మండల పరిధిలోని సోంపల్లి గ్రామానికి సైతం వెళ్లే అవకాశం లేకుండా రోడ్లపైకి గోదావరి వరద నీరు వచ్చి చేరింది. ఇదేవిధంగా దుమ్ముగూడెం, చర్ల, భద్రాచలం, బూర్గంపాడు మండలంలోని పలు లంక గ్రామాలకు వరద ముప్పు గంట గంటకు పెరుగుతూనే ఉంది. పునరావాస కేంద్రాలుకు తరలి వెళ్లాలి : కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఐఏఎస్.భద్రాచలం వద్ద గోదావరి నది ఉదృతంగా ప్రవహిస్తూ సోమవారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయానికి 48 అడుగుల వరకు నీటిమట్టం చేరుకోవడంతో రెండో ప్రమాద హెచ్చరిక అమలులో ఉంటుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. అధికారులంతా ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల సైతం అధికారుల సూచనల మేరకు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. కాగా భద్రాచలం కరకట్ట వద్ద బ్యాక్ వాటర్ ను గోదావరి లోకి వదిలేందుకు ఏర్పాటుచేసిన మోటార్లను కలెక్టర్ పరిశీలించారు.

## వర్షాకాలం వస్తే..లోతట్టు గ్రామాలకు వనుకే





**- వర్షాకాలంలో నానా ఇబ్బందులూ పడుతున్న ముంపు గ్రామాలు ప్రతిఏటా ఇదే తంట**
**- శాస్వత పరిష్కారం చూపని పాలకులు**

చర్ల జూలై 22 (నిజం న్యూస్) వర్షాకాలం వచ్చిందంటే చాలు లోతట్టు ప్రాంతాలకు చెందిన ప్రజలు వనికిపోతుంటారు.చినుకుపడితే చాలు కంటిమీద కునుకు కరువే అని చెప్పాలి, పాలకులు ప్రభుత్వాలు మారుతున్నప్పటీ ఆ గ్రామాల దుస్థితి మాత్రం మారడం లేదని చెప్పాలి.భారీ వర్షం వచ్చిందంటే చాలు ఇతర గ్రామాలకు రాకపోకలు బందుకావాల్సిందే!నిత్య అవసరా సరుకులు సైతం తెచ్చుకోలేని దయనీయమైన పరిస్థితి వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల, మండలం పరిధిలోని లోతట్టు ప్రాంతాల పరిస్థితీ కడుదయనీయంగా మారిందనే చెప్పాలి దాదాపు ఈ రెండు మూడు నెలలు ప్రాణాలను అరిచేతిలో పెట్టుకిని బతకాల్సిందే ఏ క్షణాన ప్రాణనష్టం వాటిల్లుతుందో తెలియదు! ఏ క్షణం ఏ రోగం చుట్టుముడుతుందో తెలియని పరిస్థితి.లింగాపురం, కొత్తపల్లి ,జీపీపల్లి,గొంపల్లి వాసుల కష్టాలు అన్నీ ఇన్ని కావనే చెప్పాలి.గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గొంపల్లి సమీపంలోని ఈతవాగు మునిగిపోయింది.కనీసం మండల కేంద్రానికి వెళ్ళి నిత్య అవసరా సరుకులు తెచ్చుకోవడానికి సైతం వీలులేకుండా పోయింది!ఆ గ్రామస్థుల పరిస్థితి దారుణం తాయరైంది ... ఏదైనా వచ్చిరాని రోగం వస్తే ఏటు వెళ్ళడానికి కూడా లేకుండా పోయిందని గ్రామస్తులు వాపోతున్నారు.. పాలకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న తమను పట్టించుకున్న పాపాన పోలేదని వాపోతున్నారు.

**వర్షాకాలం వస్తే లోతట్టు ప్రాంతాల్లో ముప్పే..**

వర్షాకాలం లోతట్టు గ్రామాల ప్రజలకు వాగుల వద్ద ముప్పే ప్రతి ఏటా ఇబ్బందులు తప్పడంలేదు. కానరాని రోగాలు వస్తే ప్రాణాలు గాలిలో కలిసి పోవాల్సిందే. కూలి వ్యవసాయ పనుల నిమిత్తం. నిత్యావసర సరుకులు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు

**హై లెవెల్ వంతెనలు ఏర్పాటు చేయాలి..**

వర్షాకాలం వస్తే వరదల కారణంగా లోతట్టు గ్రామాల ప్రజలు రోడ్లన్నీ ముంపు గురి అయి వాగుల వద్ద లో లెవెల్ సప్టలు మునిగిపోయి రాకపోకలు నిలిచిపోయి భద్రాచలం డివిజన్లో పలుచోట్ల వరదలకు రోడ్లు మునిగిపోయి రాకపోకలు దీంతో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు కానరాని రోగాలు వస్తే ఆసుపత్రుల పోలే నీ పరిస్థితి ప్రభుత్వం లోతట్టు ప్రాంతాల వద్ద హై లెవెల్ వంతెనలు ఏర్పాటు చేయాలని భద్రాచలం డివిజన్ ప్రజలు కోరుతున్నారు

## చిన్న బీరవల్లి లో ప్రత్యేక హెల్త్ క్యాంపు

**- డాక్టర్ ప్రవంతి**




బోనకల్, జూలై 22 , నిజం చెపుతా%శీ%చిన్న బీరవల్లి గ్రామము లో గ్రామ పంచాయితీ కార్యాలయం నందు హెల్త్ క్యాంప్ నిర్వహించటం జరిగింది. గ్రామంలో జ్వరాలు కారణంగా ఈ హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేసి, ప్రజలకు మందులు అందించడం, అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించారు, గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించటం జరిగింది. అనంతరం లైన్ డిపార్ట్మెంట్ లతో కలిసి డి వాటరింగ్ చేయడం జరిగింది, గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో బ్లీచింగ్ జల్లించడం జరిగింది. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వారంలో ఒకసారి ఫాగింగ్ మరియు శానిటేషన్ పనులు జరిపించవలసిందిగా ఆదేశించడం జరిగింది. ప్రజలు కూడా వర్షాలు బాగా పడుతున్న నేపథ్యంలో ఇంటి చుట్టూరా, పరిసరాల పరిశుభ్రత పాటించి వారి ఇళ్లల్లో ఎక్కడా నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తగా ఉంచుకోవాల్సిందిగా సూచించడం జరిగింది, గ్రామంలో వారంలో రెండుసార్లు అనగా మంగళవారం మరియు శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు జరుగుతాయి కావున సిబ్బంది కి అందరూ సహకరించవలసిందిగా కోరటం జరిగిందిఈ కార్యక్రమంలో లో ఎమ్మార్వో పున్నాం చందర్, ఎంపీడీ వో,లకావత్ రాజు, డాక్టర్ స్రవంతి, మెడికల్ ఆఫీసర్ సిహెచ్ఓ శ్రీనివాసరావు, ఎం పి ఓ శాస్త్రి, ఆర్ ఐ లక్ష్మణ్, పిహెచ్సి సూపర్వైజర్ ధానయ్య, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎమ్ లు, ఆశ వర్కర్లు, పంచాయతీ, సిబ్బంది పాల్గొన్నారు

## గిరిజన క్రీడాకారునికి ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ,భద్రాచలం మిమ్స్ డాక్టర్స్ ఆర్థిక సాయం








**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్.**

భద్రాచలం జూలై 22 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములుగు జిల్లా వాజేడు మండలం ఇప్పగూడెం కు చెందిన మోడెం వంశీ 8 సంవత్సరాల క్రితం అనగా 2016లో దినసరి కూలీ స్థాయి నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కోచింగ్ మరియు సహాయ సహకారాలతో ఇప్పుడు అంతర్జాతీయ పోటీలకు భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదిగిన నేపథ్యంలో క్రీడాకారునికి అంతర్జాతీయ స్థాయిలో జూనియర్ పవర్ లిఫ్టింగ్ విభాగంలో పోటీలో పాల్గొనుటకు గాను ఆర్థిక సాయం మరియు ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో, ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ జమాల్ ఖాన్ 10,000 పదివేల రూపాయల ఆర్థిక సాయం, మరియు భద్రాచలం మిమ్స్ డాక్టర్స్, డాక్టర్ భవిశెట్టి శ్రీకర్ ( రేడియాలజిస్ట్) 20,000 ఇరవైవేల రూపాయల ఆర్థిక సాయం, డాక్టర్ రోశయ్య ( రేడియాలజిస్ట్) 5 వేల రూపాయల ఆర్థిక సాయం, భద్రాచలం వాసి భోగాల వీరారెడ్డి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది.ప్రభుత్వం ద్వారా అనగా ఐటీడీఏ పిఓ ద్వారా లక్ష రూపాయలు సాయం అందితే, భద్రాచలం లోని డాక్టర్స్ ఏ మిగతా లక్ష రూపాయలు సహాయం అందించినట్లు అయ్యింది.గిరిజన క్రీడాకారుడికి సహాయం అందించిన డాక్టర్లు అందరికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ , కోశాధికారి మహంతి కృష్ణాజి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నిర్మాణంలో ఉన్న బ్రాహ్మణపల్లి బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం జులై 22, నిజం న్యూస్. పెద్దపల్లి:రామగుండం నియోజకవర్గంలోని,అంతర్గాం మండలంలో బ్రాహ్మణపల్లి గ్రామం నుండి వివిధ గ్రామాలకు వెళ్లే ప్రధాన మార్గంలోని బ్రిడ్జి పనులు జరుగుతుండగా, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆ బ్రిడ్జిని పరిశీలించి,నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంభందిత (ఆర్ అండ్ బి )అధికారులను ఆదేశించడం జరిగింది.ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,వివిధ గ్రామాల అధ్యక్షులు,మండల స్థాయి నాయకులు, మరియు ఆర్%డ%బి అధికారులు ఉన్నారు.

## రామగుండం నియోజకవర్గం లోని మండలాల బాట పట్టిన ఎమ్మెల్యే



రామగుండము జులై 22, నిజం న్యూస్.రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం,పాలకుర్తి మండలాల రైతుల పక్షాన అసెంబ్లీలో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తా...రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నియోజకవర్గంలోని అంతర్గాం, పాలకుర్తి మండలాల్లోని వివిధ గ్రామాల్లోని మండల కేంద్రంలో,వేంనూర్,కుక్కల గూడూరు పుట్నూరు లల్లో పర్యటించి రైతులతో, కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ..వరంగల్ వేదికగా లోక్ సభా పక్ష నేత రాహుల్ గాంధీ ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ పథకంలో భాగంగా, ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఈనెల 18న రైతుల ఖాతాల్లో లక్ష రూపాయల లోపు అప్పు మాఫీ అయ్యిందని, మొదటి దఫాగా దాదాపుగా 7,000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, రానున్న 15 రోజుల్లో లక్షన్నర అప్పుకు రుణమాఫీ చేస్తామని,ఆగష్టు 15లోపు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని,ఇంకా ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అమలు చేసిన రుణమాఫీ పథకాన్ని ప్రజల్లోకి తీసుకొని పలు కార్యక్రమాలు చేయాల్సిందిగా సూచించడం జరిగింది.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మండల, గ్రామ స్థాయి, నాయకులు కార్యకర్తలు మరియు రైతులు ఉన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కలెక్టర్ సత్య శారద దేవి**



వరంగల్ ప్రతినిధి జూలై 22 నిజం న్యూస్ భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి అన్నారు. గత రెండు మూడు రోజులు కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వర్షం సమయంలో ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు ఇంట్లోనే ఉండండి అత్యవసరమైతేనే బయటికి వెళ్ళండి వర్షాల వల్ల తడిసిన కరెంటు స్తంభాలు విద్యుత్తు తీగలు ఇనుప స్తంభాలు తాకకుండా జాగ్రత్తగా ఉండండి. వర్షాల వల్ల తలచిన కరెంటు స్తంభాలు విద్యుత్తు తీగలు ఇనుప స్తంభాలు తాకకుండా జాగ్రత్తగా పాటించండి. రైతులు పొలాల్లో విద్యుత్తు స్తంభాలు తగలకుండా దూరంగా ఉండండి ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలో చెరువుల వద్దకు వెళ్ళకండి. ముఖ్యంగా పిల్లలు వృద్ధులు బయటకు రాకుండా చూసుకోవాలి. వాహనదారులు రోడ్డు మార్గం నుండి ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి వర్షానికి రోడ్లు కుట్టుకుపోయి గుంతలు ఏర్పడి అందులో నీరు నిలువ ఉండే ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయి ప్రాణం నష్టం జరిగే ప్రమాదం ఉంది కావున జాగ్రత్తగా నిమ్మదంగా చూసుకొని ప్రయాణించండి వర్షాకాలం సమయంలో కాలువలు చెరువులు కుంటల వద్దకు వెళ్లకూడదు వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారద దేవి నగర ప్రజలకు అధికారులకు చెప్పడం జరిగింది.

## 46వ డివిజన్ లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



రామగుండం జూలై 22, నిజం న్యూస్.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య ఆధ్వర్యంలో.. 46వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో ని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సమీపంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్. కార్యక్రమంలో నగర మేయర్ అనిల్ కుమార్,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. గతంలో రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడమైనదని గుర్తు చేస్తూ.. రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి అందరు సహకరించాలని కోరారు..

## ఇంచార్జ్ ఎమ్మార్వో బి.రాజేష్ కి బీసీ డిక్లరేషన్ పై మెమోరాండం అందచేత



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 22 ( నిజం న్యూస్ ) భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు గౌడ్ ఆధ్వర్యంలో.. నర్సంపేట లిఇంచార్జ్ ఎమ్మార్వో బి.రాజేష్ గారికి భారతీయ జనతా పార్టీ నర్సంపేట లిపట్టణ ప్రధాన కార్యదర్శి కొంపల్లి రాజు గూడూరు సందీప్ బీసీ డిక్లరేషన్ పై మెమోరాండం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా..... స్థానిక నర్సంపేట ఎమ్మార్వో గారికి మెమొరడం ఇవ్వడం జరిగింది అని వారు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ఈ విషయాలపై హామీ ఇచ్చారు..రిజర్వేషన్లు: ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగనన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23% నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్ మెయింటెనెన్స్ కాంట్రాక్టర్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు.గొల్ల కురుమలకు అధికారంలోకి వచ్చినాక 100 రోజులలో రెండవ దశ గొర్ల పంపిణీ సంబంధించి రెండు లక్షల రూపాయల లబ్ధిదారుని అకౌంట్లో వేస్తామని హామీ ఇచ్చి మరిచి గొల్ల కురుమలను మోసం చేశారు బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు.ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదు.అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్ను ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించేందుకు మరియు ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా పూచికత్తు లేకుండా పది లక్షల రూపాయల రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారు.బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్ మెంట్ 6 నెలల్లో గా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగ అర్హతకు లేకుండా చేస్తున్నారు. సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మృత్య సంఘాల చేప పిల్లల పంపిణీ చేయకుండా బిల్లు ఆహ్వానించి వందకోట్ల రూపాయల వరకు అవినీతికి తెరలేపినట్లుగా అర్థమవుతుంది ముదిరాజ్ ,గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక, సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు గాని తీసుకోలేదు. పై విషయాలకు నిరసనగా లిభారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ తద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం అయినది. అని వారు అన్నారు.దీనిపై ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో పై విషయాల పైన చర్యలు ప్రారంభించక పోతే లక్ష మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు నిరసనలు దీక్షలులి చేపడతామని హెచ్చరించడం అయినది. ఇట్టి కార్యక్రమంలో ఓబిసి మోర్చా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము ఓబిసి మోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షులు తౌటం నిశాంత్ యువమోర్చా నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ కొంకీస విగ్నేష్ గౌడ్, ఐటీ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ కోమండ్ల సప్తగిరి బిజెపి సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ గౌడ్, బాల్నే జగన్, వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చాకో కన్వీనర్ కూనమల్ల పృథ్వీరాజ్ , బిజెపి నర్సంపేట మహిళా మోర్చా అధ్యక్షురాలు సంధ్యారాణి ,ప్రతిక్ష సింగ్, బిజెపి సోషల్ మీడియా నర్సంపేట ఇంచార్జ్ సామల ప్రవీణ్ కుమార్ బిజెపి యువమోర్చా కార్యదర్శి చిలువేరు అన్వేష్, బిజెపి నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ శివాంజన్ సింగ్, మల్లాజి నరేందర్ ,కందికొండ శీను, బిజెపి నర్సంపేట పట్టణ కార్యదర్శి ఠాగూర్ విజయ్ సింగ్, చేను నరేష్, చిలుక కుమార్, ముత్యాల శ్రీనివాస్, కాసుల నాగేందర్ బాబు , వరంగంటి రాజ్ కుమార్, మాస్ స్వామి తదితరులు పాల్గొన్నారు

## నాటిన ప్రతి మొక్కను కంటికి రెప్పలా కాపాడాలి

**- పట్టణంలో లక్ష 8 వేల మొక్కలు నాటడనే లక్ష్యం.**
**- నర్సంపేట పట్టణంలో వనమహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే మాధవరెడ్డి.**
**- జడ్పీహెచ్ఎస్ బాయ్స్ స్కూలుకు వాటర్ ప్యూరిఫైడ్ బోర్ మంజూరిచేసిన నర్సంపేట ఎమ్మెల్యే**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 22(నిజం న్యూస్ )నర్సంపేట పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో మున్సిపాలిటీ అధికారులు ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను కంటికి రెప్పలా కాపాడాలని ఈ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా వనమోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు అధికారులు ఇట్టి కార్యక్రమంలో పూర్తిస్థాయిలో భాగస్వాములు కావాలని కోరారు అనంతరం హైస్కూల్ పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు విద్యార్థుల అభ్యర్థన మేరకు తాగునీటి కొరకు ప్యూరిఫైడ్ మిషన్ తో పాటు బోరు మోటారు తక్షణమే సాంక్షన్ చేయిస్తున్నట్లు ప్రకటించారు . విద్యార్థిని విద్యార్థులు శ్రద్ధగా విద్యను అభ్యసించి నర్సంపేటకు, మన జిల్లాకు పేరు తీసుకురావాలని కోరారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,పాఠశాల ఎంఈఓ ఉపాధ్యాయులు,మహిళా సంఘాల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్



రామగుండం జూలై 22,నిజం న్యూస్ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో ఏఎస్ఐ గా పనిచేస్తూ ఎస్ఐ గా పదోన్నతి పొందిన 07 మంది, హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తు ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన 06 మంది, కానిస్టేబుల్ గా పని చేస్తూ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతులు పొందిన 16 మంది సిబ్బందిని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ శ్రీనివాస్ ఐపిఎస్,(ఐజి) వారి కార్యాలయంలో అభినందించి వారి వారి ర్యాంక్ ల వారిగా పదోన్నతి చిహ్నాంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు,ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్,ఏ ఓ అశోక్ కుమార్,ఆర్ఐ లు దామోదర్,మల్లేశం, మధులు, సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి సందీప్, మనోజ్ కుమార్, సంధ్య,లు,సిసి గౌస్ , రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

## దాశరథి కృష్ణమాచార్య జయంతి ఉత్సవాలు

**- చిన్న గూడూరు మండల కేంద్రంలో ని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసినివాళులర్పించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్**



మహబూబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 22,( నిజం న్యూస్). మహాకవి దాశరథి కృష్ణమాచార్య శత జయంతి సందర్భంగా సోమవారం నిర్వహించిన శత జయంతి ఉత్సవాలలో భాగంగా దాశరథి స్వగ్రామమైనమహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఏర్పాటుచేసినసమావేశంలో,ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ,మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ,ఎమ్మెల్సీ, కవి, రచయిత, గాయకుడు దేశపతి శ్రీనివాస్ ,ఎమ్మెల్సీ, శత జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు,మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి ,వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న ,ప్రజాప్రతినిధులు, కవులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలోభాగంగా రామగుండం ఎమ్మెల్యే పలు సమస్యలకు తక్షణ పరిష్కారం



రామగుండం జులై 22, నిజం న్యూస్.ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, గోదావరిఖనిలో సోమవారం రోజు రామగుండం నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ తమ సమస్యల గురించి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కి వివరించగా వారి వారి సమస్యలపై తక్షణమే స్పందించి దీర్ఘకాలిక సమస్యలకు కూడా పరిష్కారం చూపడం జరిగినది. సమస్యలపై వచ్చిన ప్రజలంతా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సేవలు అభినందనీయమని, సమస్య చెప్పడంతోనే పరిష్కార మార్గం చూపారని ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన చాతాళ్ళ రమేష్ మాదిగా



వరంగల్ సంగెం మండలం మొంద్రాయి గ్రామంలో లక్క మరి కాపు నిరుపేద కుటుంబానికి చెందిన ఏడాకుల లింగమూర్తి పది రోజుల క్రితం కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగా లేక ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగింది. ఆ నిరుపేద కుటుంబానికి ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ ఆధ్వర్యంలో బియ్యం అందజేయడం జరిగింది. రమేష్ మాదిగ మాట్లాడుతూ రమేష్ మాదిగ మాట్లాడుతూ ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన లింగమూర్తి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఇంకా ఆ కుటుంబానికి ముందు ముందు ఎలాంటి సహాయ సహకారాలు ఉన్న కూడా ఎమ్మార్పీఎస్ తరపున ఆ కుటుంబానికి ఎల్లవేళలా ఏ ఆపద వచ్చిన ఆదుకుంటామని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు పరికి ఆకయ్య అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పరికి యాకయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు ఏలియా సారయ్య రాములు మురళి చంద్రమౌళి దయాకర్ కిషన్ కుమారస్వామి హరికృష్ణ రాజేందర్ నవీన్ పెదబాబు చిన్నబాబు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## బీ ఆర్ ఎస్ పార్టీ 50 డివిజన్ల లో సామాజిక సేవా కార్యక్రమాలు



రామగుండం జూలై 22, నిజం న్యూస్. ఈనెల 24వ తేదీ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా.. రామగుండం కార్పొరేషన్ లోని 50 డివిజన్లలో గిఫ్ట్ ఏ స్మైల్ సేవా కార్యక్రమాలు నిర్వహించుచున్నట్లు, మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరిఖని టిఆర్ఎస్ కార్యాలయంలో.. మేము సైతం కేటీఆర్ బాటలో అనే వాల్ పోస్టర్ ను పార్టీ శ్రేణులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో.. బిఆర్ఎస్ నాయకులు మురళీధర్ రావు, అచ్చ వేణు, గాదం విజయ, జాహేద్ పాషా, రవీందర్ రెడ్డి, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను పరిష్కరించాలి

**- రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 22, (నిజం న్యూస్)ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన ధరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్అన్నారు.సోమవారం ఐ.డి.ఓ.సి లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి ధరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా రెవెన్యూశాఖ(55), జిల్లా గిరిజన సంక్షేమ శాఖ(11),జిల్లా పంచాయతీ శాఖ(2),జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ(2), ఇతర శాఖలకు సంబంధించిన మొత్తం(84) ధరఖాస్తులను సంబంధిత అధికారులకు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్.పి. ఇంచార్జి సీఈఓ నర్మద, డి.పి.ఓ హరిప్రసాద్, సి.పి.ఓ సుబ్బారావు, ఏ.డి సర్వేల్యా%శ%డ్స్ అధికారి నరసింహమూర్తి, ఇతర శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన ఇరవై ఒక్క హామీలను వెంటనే అమలు చేయాలి



వరంగల్ ప్రతినిధి జూలై 22 నిజం న్యూస్ పరకాల బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర పార్టీ పిలుపు ఓ బి సి అనుమకొండ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణ చారి ఆధ్వర్యంలో జరిగినటువంటి బిసి డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన ఇరవై ఒక్క హామీలు వెంటనే అమలు చేయాలని పరకాల పట్టణ ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించిన పరకాల నియోజకవర్గం ఇన్చార్జి బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాలకాళీ ప్రసాద్ మాట్లాడుతూ బీసీలకు ఇచ్చిన ఇరవై ఒక్క హామీలు వెంటనే అమలు చేయాలని మాట తప్పకూడదని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్ పరకాల నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ మల్క ప్రసాద్ పరకాల రూలర్ ప్రెసిడెంట్ ముష్కు దేవేందర్ తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## పిడిఎస్యు ఆధ్వర్యంలో అవగాహన సదసు



**- నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి.**
**- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.**

బయ్యారం :జులై.21.(నిజం చెపుతాం )మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థులకు శాస్త్రీయ విద్యావిధానం గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం విద్య కాషాయికరణ చేస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు. అంతే కాదు శాస్త్రీయ విద్యావిధానాన్ని అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు సమాన విద్య అందించాలని డిమాండ్ చేశారు. సాధారణ ప్రజానీకం నుండి ప్రధాన మంత్రి వరకు ఒకే రకమైన విద్యను అందించినప్పుడే శాస్త్రీయ విద్యావిధానం పూర్తిస్థాయిలో అమలైనట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధు, చింటూ, వినేష్, శ్రీదేవి, హనుమంతు, ప్రకాష్, రహీం, వెంకన్న, దినేష్, కావ్య, జీవనజ్యోతి, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**- ప్రజలకు మెరుగైన సత్వర వైద్య సేవలు అందించాలి**
**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 22,( నిజం న్యూస్).ప్రజావాణి కార్యక్రమం తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆర్డిఓ నరసింహారావు, సంబంధిత అధికారులతో కలిసి (గ్రీవెన్స్) నిర్వహించారు ,తొర్రూరు డివిజన్ పరిధిలోని వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరిస్తూ సంబధిత శాఖల అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు,తొర్రూరు మండలం, అమ్మపురం గ్రామానికి చెందిన చింతకుంట్ల విజయ, తమ వ్యవసాయ భూమి సర్వే నెంబర్లు తప్పుగా పడ్డాయని వాటిని సరి చేయాల్సిందిగా దరఖాస్తు చేశారు,తొర్రూరు గ్రామం, మండలం కు చెందిన సర్వే బిక్షపతి, తమ యొక్క భూమి రికార్డులలో తక్కువగా నమోదు అయినందున సర్వే చేసి సరి చేయగలరని దరఖాస్తు చేశారు,వంతడుపుల గ్రామం, నరసింహుల పేట మండలం, కు చెందిన ఐనాల వెంకటనర్సు, తమభూమి ఎస్సారెస్పీ కాల్వ క్రింద పోయిందని ఇప్పటివరకు నష్టపరిహారం డబ్బులు రాలేదని ఇప్పించుటకు దరఖాస్తు చేసియున్నారు, మున్సిపల్ చైర్ పర్సన్ మంగళ పెల్లి రామచంద్రయ్య, తొర్రూరు పట్టణ ప్రజల సౌకర్యార్థం డంపింగ్ యార్డ్ కోసం ఐదు ఎకరాల స్థలంకేటాయించుటకు కోరియున్నారు,తొర్రూరు డివిజన్ పరిధిలో పూర్తయిన రెండు పడకల గదుల ను కేటాయించి, అసంపూర్తిగా ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని తొర్రూరు జడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్, దరఖాస్తుచేసిఉన్నారు,అధికముగా భూ సమస్యల పరిష్కారం నిమిత్తం దరఖాస్తులు వచ్చాయని, మొత్తం కలిపి (50) దరఖాస్తులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చాయని, అట్టి దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు, అనంతరం శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు, తొర్రూర్ పురపాలక సంఘం పరిధిలో అంతర్గత పనులు, సానిటేషన్, బిల్డింగ్ పర్మిషన్, పన్నుల వసూలు, పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలనీ ప్రతివారం మున్సిపల్ పరిధిలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు,డివిజన్ పరిధిలో వ్యవసాయ శాఖ అప్రమత్తంగా ఉంటూ నిత్యం ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేయాలని, రైతు రుణమాఫీ పథకం అమలులో అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు, అనంతరం తొర్రూరు ఏరియా హాస్పిటల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, హాస్పిటల్ పరిధిలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధుల గురించి ఆరా తీశారు, ఓపి పేషెంట్లకు అందిస్తున్న సేవల గురించి స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు, హాస్పిటల్ లోని ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషెంట్స్ వార్డ్స్, ఫార్మసీ, లను స్వయంగా పరిశీలించారు, ఏరియా హాస్పిటల్ పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్స్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ నిత్యం అందుబాటులో ఉండాలని, విధులలో ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని తెలిపారు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రం తనిఖీ చేసి లబ్ధిదారులకు అందిస్తున్న సేవలు గురించి అక్కడికి వచ్చిన లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వం సూచించిన పథకాల వివరాల నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి నరసింహారావు, ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఎడిఎ శోభన్ బాబు, అన్ని విభాగాల డివిజనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ద్వారా వచ్చిన భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించాలి



**- కలెక్టర్ ను కోరిన బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్**

మహబూబాబాద్ బ్యూరో జూలై 22 (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో పాల్గొని రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ మండలం వీఎస్ లక్ష్మీపురం గ్రామం హజారియా తండా కు చెందిన లంబాడి కుటుంబాలకు 2008వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం కింద వి ఎస్ లక్ష్మీపురం రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 260 లో ఎ 3.22 గుంటలు, 345/ఎ లో 6 ఎకరాల భూమిని ఎకరం 60000 చొప్పున మొత్తం తొమ్మిది 9.22 ఎకరాలకు ఐదు లక్షల 73 వేల రూపాయలు చెల్లించి పేద గిరిజన రైతులకు రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది కానీ భూమి అమ్మిన రైతులు తన అంగ బలం రాజకీయ బలం ఆర్థిక బలాన్ని ఉపయోగించి మాజీ ప్రజా ప్రతినిధుల అండదండలతోటి ఆ భూమిని గిరిజన పేద లంబాడి రైతులకు అప్ప చెప్పకుండా అతనే సాగు చేసుకుంటున్నాడు ఈ విషయంపై గత పది సంవత్సరాల పాటు జిల్లా కార్యాలయం, ఐటీడీఏ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న కూడా అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు అవినీతికి పాల్పడి వారిచే డబ్బులు తీసుకుంటూ మమ్ములను మోసం చేస్తున్నారు మా భూముల పై మేము పోతే మాపైన క్రిమినల్ కేసులు నమోదు చేపిస్తున్నారు. అట్టి సి సి నెంబర్ 400/2023. మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కావున కలెక్టర్ గారు దీనిపై స్పందించి వెంటనే ఐటీడీఏ ద్వారా గిరిజన కుటుంబాలకు కేటాయించిన భూములను గిరిజన లంబాడి కుటుంబాలకు స్వాధీన పరిచి పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పద్మ, గంసి, బాలకృష్ణ, రవీందర్, రవి నాయక్, భూ బాధితులు తదితరులు పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై యుద్ధం తప్పదు...

**- భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్**



స్టేట్ బ్యూరో జూలై 22 (నిజం న్యూస్) స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేంతవరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై యుద్ధం తప్పదని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి చేశారు సివిల్స్ లో దివ్యాంగులకు రిజర్వేషన్లు అవసరమా అంటూ దివ్యంగుల కోటపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ పై సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని ఆమెను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలని వర్ధన్నపేట నియోజకవర్గ ఇల్లంద గ్రామాల్లో జరుగుతున్న రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ కళ్ళకు నల్లగంతలు కట్టుకొని వినూత్న నీతిలో నిరసన తెలిపిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ.స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేంతవరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై యుద్ధం తప్పదని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు.వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం ఇల్లంద గ్రామంలో జరుగుతున్న భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశానికీ ముఖ్య అతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ, వికలాంగులకు ఉన్న హక్కులను చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా, వికలాంగుల సమాజాన్ని అడుగడుగున విస్మరిస్తున్నారని సివిల్స్ లో దివ్యాంగులకు రిజర్వేషన్లు అవసరమా అంటూ, దివ్యాంగుల కోటపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ పై సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని, ఆమెను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేసి వికలాంగుల హక్కుల చట్టం 2016 92 సెక్షన్ ప్రకారం తగు చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,వికలాంగుల పట్ల స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్న నీతిలో నిరసన తెలిపారు.తక్షణమే ఐఏఎస్ స్మితా సబర్వాల్ , వికలాంగుల సమాజానికి బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు .సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మొహమ్మద్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో,సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు,సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి, సంఘం వర్ధన్నపేట మండల అధ్యక్షులు జట్టబోయిన శ్రీనివాస్, సంఘం రాయపర్తి మండల అధ్యక్షులు ఇస్లావత్ బాలకృష్ణ, సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు చిన్నపాక మత్స్యగిరి,సంఘం నల్గొండ జిల్లా నాయకురాలు సరిపల్లి షారుణ్, సంగం చండూరు మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న సంఘం మునుగోడు మండల ఉపాధ్యక్షులు వంటెపాక ముత్తయ్య, రమేష్, హరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపి నర్సంపేట నగర కార్యవర్గం ఎన్నిక






**- నర్సంపేట నగర కార్యదర్శిగా రాకం రాకేష్**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 22(నిజం న్యూస్ )అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో నగర కమిటీ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎబివిపి వరంగల్ విభాగ్ కన్వీనర్ అయిత నిఖిల్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎబివిపి 1949 జూలై 9 న ఢిల్లీ యూనివర్సిటీలో ఐదుగు విద్యార్థులతో మొదలైన ఎబివిపి నేడు 60 లక్షల మంది విద్యార్థుల సభ్యత్వంతో ఉంది అని ఇది ఎబివిపి కి గర్వకారణం అని అన్నారు. ఏబివిపి విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతుంది అని, అలగే కలశాల స్థాయి విద్యార్థులను జాతీయ వాదులుగా తీర్చుతుంది అని అన్నారు, విద్యార్థులకు ఎబివిపి మంచి ప్లాట్ ఫాం అని అన్నారు, వ్యక్తి నిర్మానంతోనే జాతీయ పునర్నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా అయిత నిఖిల్ నగర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా ఆయన నగర కార్యదర్శిగా రాకం రాకేష్ ను ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా రాకం రాకేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతా అప్పగించిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు అలాగే ప్రతీ విద్యార్థికి న్యాయం జరిగే వరకూ కొట్లాడుతానని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ డీ జిల్లా కన్వీనర్ తిప్పారపు గణేశ్, కార్యకర్తలు గణేశ్, హరీష్, కిరణ్, వెంకటేష్, శశి, దీపక్ మరియు విద్యార్థులు పాల్గోన్నారు.

## కమిషనర్ అశ్విని తానాజీ కి సర్వ సభ సమావేశం ఏర్పాటు గురించి వినతి పత్రం సమర్పించిన కార్పొరేటర్లు

వరంగల్ ప్రతినిధి జూలై 22 నిజం న్యూస్ వరంగల్ నగర పాలక సంస్థ సర్వసభ సమావేశం జరిగి 8 మాసాలు కావాస్తున్నప్పటికీ ఇంతవరకు మళ్లీ సర్వ సభ సమావేశము ఏర్పాటు చేయకపోవడంపై అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని మేయర్ గుండు సుధారాణిని సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయాలని తేదీ. 26-2-2024 రోజున 34 మంది కార్పొరేటర్లు వినతి పత్రం ఇచ్చినప్పటికీ ఆరు మాసాలు కావస్తున్న సమావేశం ఏర్పాటు చేయనందున ఈరోజు కమిషనర్ గారైన తమరు జోక్యం కల్పించుకొని సాధారణ సమావేశం ఏర్పాటుకు చొరవ చూపాగలర ని ఈరోజు కార్పొరేషన్ లో కమిషనర్ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్పొరేటర్లు మాట్లాడుతూ గత రెండు మూడు రోజులలో వర్షాకాలంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధి లో భారీగా కురుస్తున్న వర్షాల వలన అనేక లోతట్టు ప్రాంతాలు జలమయమైనాయని అన్ని డివిజన్లో అంటువ్యాధులు ప్రబలి ప్రజలు ఆసుపత్రి పాలగుతున్నారని ముందస్తుగా అధికారులు ప్రణాళికలు తయారు చేయలేకపోయారని లోతట్టు ప్రాంతాల్లో నీటితో నిండి పోయిందని అన్నారు. అధికారులు డివిజన్లో పర్యటించినప్పుడు కనీసం కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వడం లేదని కమిషనర్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది అన్నారు. కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే స్పందిస్తూ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం నా పరిధిలో లేదని మేయర్ సమావేశం ఏర్పాటు చేసే అధికారం ఉందని మేయర్ ను కలవండి అని అన్నారు. డివిజన్లో ఏమైనా సమస్యలు ఉన్నచో రాతపూర్వకంగా ఇచ్చిన పరిస్థితి ఇస్తామని కమిషనర్ తెలిపినారు. సర్వసభ్య సమావేశం జరిగి ఎనిమిది మాసాలు కావస్తున్నప్పటికీ మేయర్ పట్టించుకోకపోవడం దురదృష్టకరమని కార్పొరేటర్లు అన్నారు. ఈరోజు కమిషనర్ను కలిసిన కార్పొరేటర్లు మరుపల్లి రవి పల్లం పద్మ రవి గుగులోతు దివ్య రాజు భోగి సువర్ణ సురేష్ , తదితరులు పాల్గొన్నారు

## జ్వరం తో బాధపడుతున్న ఊరు అనే శీర్షిక కు స్పందించిన అధికారులు -నిజం న్యూస్ ఎఫెక్ట్



**- నేలవంచ లో వైద్య సేవలు ఏర్పాటు చేసిన అధికారులు**
**- 108 పైలట్ కత్తి అనిల్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ రవి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన ఊరి ప్రజలు .**

గూడూరు మండల రిపోర్టర్ జులై 22 ( నిజం న్యూస్ )గూడూరు మండలం లోని మట్టేవాడ గ్రామం నేలవంచ లో విష జ్వరాల తో బాధపడుతున్న పల్లెను చూసి నిజం న్యూస్ లో వెలువడిన జ్వరం తో బాధపడుతున్న ఊరు అనే శీర్షిక ప్రచురించడమైనది. ఈ కథనానికి స్పందించిన అయోధ్య పురం వైద్య అధికారి యమున స్పందించి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామం లో లక్షణాలు ఉన్న వారి అందరికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. అలాగే రక్త నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించారు. ఇంటి ఇంటికి తిరిగి అవగాహనా కార్యక్రమం నిర్వహీంచారు.వైద్య సేవలు మా ఊరిలో పెట్టడానికి కారణమైన 108 వాళ్ళ కి, పత్రిక మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ నరేష్, హెల్త్ అసిస్టెంట్ సర్ధార్ బాబు, ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణ,ఏ ఎన్ ఎం లు, ఆశ లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్ యాకయ్య మృతి




డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూలై 22 నిజం న్యూస్ మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు ఆఫీసర్ జటంగి యాకయ్య ( 37) సోమవారం తెల్లవారుజామున ఖమ్మం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బంధువులు తెలిపిన కథనం ప్రకారం జిల్లాలోని దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన జటంగి యాకయ్య యాదవ్, రెవిన్యూ డిపార్ట్మెంట్ లో వీఆర్వో గా పనిచేశారు. ఇటీవల కాలంలో రెవెన్యూ సిబ్బందిని మరిపెడ మున్సిపాలిటీకి ప్రభుత్వం కేటాయించగా, 4వ వార్డ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం డ్యూటీ చేసిన యాకయ్య ఆయన సతీమణి గ్రూప్ వన్ పరీక్ష లు రాయడానికి ఆయన సతీమణి తో కలిసి ఇద్దరు భార్యకు హైదరాబాదులో , ఆయనకు ఖమ్మం పరీక్ష కేంద్రం పడింది, ఆయన భార్యను బస్సు ఎక్కించటానికి బస్టాండ్ వైఫ్ వెళ్లగా మద్యం మత్తులో ఉన్న కారు డ్రైవరు అతివేగంతో వచ్చి బైక్ ను ఢీకొట్టినట్లు తెలిపారు. దీంతో వెనకాల ఉన్న యాకయ్యభార్య తొంటికి , తలకు తీవ్ర గాయాల కాగ ఆమె స్పృహ కోల్పోగా, యాకయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతునికి ఇద్దరు చిన్న కూతుర్లు ఉన్నట్లు వివరించారు.

**-యకయ్య మృతికి అధికారుల సంతాపం..**

ఖమ్మంరోడ్డు ప్రమాదంలో జటంగి యాకయ్య యాదవ్ మృతి చెందడం పట్ల మున్సిపాలిటీ, రెవెన్యూ ఉద్యోగులు దిగ్భ్రాంతి కి గురయ్యారు. విషయం తెలిసిన వెంటనే హుటా హుటిన మున్సిపల్ కమిషనర్ కుమారస్వామి, తాహసిల్దార్ డీ సైదులు ఖమ్మం వెళ్లి యాకయ్య మృతదేహాన్ని సందర్శించారు. పోస్టుమార్టం అనంతరం ఆయన పార్థ దేహాన్ని స్వగ్రహమైన దాట్లకు తరలించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన మృతికి సంతాపం తెలిపి నివాళు లర్పించారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

**- ఏ ఐ ఎఫ్ డీ ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 22(నిజం న్యూస్ )నర్సంపేట పట్టణంలో సమావేశం లో పాల్గొని వారు మాట్లాడుతూ... ఈనెల 23 నుంచి జరగబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలు యూనివర్సిటీలో గురుకులాలలో సంక్షేమ హాస్టల్లో. మోడల్ స్కూల్ అనేక సమస్యలతో వెనుకబడి ఉన్నాయని వీటికి అధిక నిధులు కేటాయించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ డీ ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గూడ సాయిరాం నర్సంపేట డివిజన్ కార్యదర్శి మార్తా నాగరాజ్ రాకేష్ వంశీ అజయ్ పాల్గొన్నారు.

## రామచంద్రాపురం మరియూ చినగంగారం గ్రామాల్లో జ్వర సర్వే



వెంకటాపురం(నూగూరు) జూలై/22 వెంకటాపురం మండలంలోని ఆరోగ్యా శాఖ సిబ్బంది ఎదిరా పి హే సి సిబ్బంది రామచంద్రాపురం గ్రామాల్లో మరియు చిన్నగంగారంలో వైద్య శిబిరం నిర్వహించారు, ఇంటింటికి వెళ్లి జ్వరాల సర్వే నిర్వహించారు. గ్రామం లోని ప్రతి ఒక్కరికీ మలేరియా పరీక్ష మరియు రక్త పరీక్షలు చేశారు,రామచంద్రాపురంలో 45 మందికి మరియు చిన్న గంగారాంలో 56 మందికి పరీక్షించారు.డాక్టర్ సోహెల్ మరియు డాక్టర్ ఆశిష్ ఈ శిబిరంనూ నిర్వహించారు.వైద్య సిబ్బంది వీరభద్రాపురం మరియు చొక్కల గ్రామాల్లో సందర్శించి, ఈ వర్షా బావ పరిస్థితుల్లో ఎల్లపుడూ సిబ్బందిని అందుబాటులో ఉండమని ఆదేశించారు .మరియు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల యన్ హ్ యం పనితీరును మెరుగుపరచాలని వారికి సూచించారు.

## ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం





**- హెచ్ డబ్ల్యు ఓ బి.పద్మ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీగా ర్యాలీ.**

కురవి,నిజంచెపుతాం,జూలై 22:కురవి మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఆవరణలో పాఠశాల గెజిట్ ప్రధానోపాధ్యాయులు డి.సి.ఎస్,శర్మ వన మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.అందులో భాగంగానే ర్యాలీ నిర్వహించి మొక్కలపై నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు.పాఠశాల నూతన ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ బి.పద్మ , ఉపాధ్యాయులు వెంకన్న, బద్రు,పి.డి అనిల్ కుమార్,రవి,మంగీలాల్,కరంచంద్,గోవర్ధన్,ధర్మ, బాలరాజు,ఎఎన్ఎం నాగమణి,మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో బేంబేలెత్తుతున్న మణుగూరు ప్రజలకు ప్రభుత్వం బాసటగా నిలవాలి వరద ముంపును నివారించాలి



**- ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందనకి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు**

జిల్లా ప్రతినిధి: జులై 22 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం భారీ వర్షాలతో బేంబేలెత్తుతున్న మణుగూరు ప్రజలకు ప్రభుత్వం బాసటగా నిలవాలనీ వరద ముంపును నివారించాలనీ కోరుతూ సోమవారం జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందనకి మణుగూరు సామాజిక సేవకులు వినతిపత్రం అందజేశారు, భారీ వర్షాలు అంటేనే మణుగూరు ప్రజల గుండెజారి గల్లంతవుతోందని రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా ఎడతెరిపి కురుస్తున్న కుండ పోత వర్షాలకు మణుగూరు తో పాటు పినపాక నియోజకవర్గం కూడా అతలాకుతలం అవుతోందని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మణుగూరుకు వరద ముంపును నివారించాలని ప్రజలకు భరోసా ఇవ్వాలని రైతుల ఇబ్బందులను పరిష్కరించాలని బాబురావు కోరినట్లు తెలిపారు, బాబురావు ఇచ్చిన ఫిర్యాదుని మేడం గారు నిశితంగా పరిశీలించి సంబంధిత ఇరిగేషన్ డిఈ అధికారులకీ ఆదేశాలు చేస్తూ బ్రిడ్జి లు, కాలువలు ఏ విధంగా ఉన్నాయో చూసి మూడు రోజుల్లో సమగ్ర నివేదిక అందజేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు, దీంతోపాటు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో గల చాకలి ఐలమ్మ నగర్ గ్రామంలో సుమారు 30 కుటుంబాలు నివాసం ఉంటున్నాయనీ చినుకు పడితే చాలు రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు, లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణం సరిగ్గా లేకపోవడం వల్ల అత్యవసర పరిస్థితి అయినా 108 అంబులెన్స్ రావడానికి కూడా దారి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు, వరదల సందర్భంగా ఇండ్లు ముంపుకు గురై మణుగూరు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి విషయాన్ని అతనపు కలెక్టర్ విద్యా చందన మేడం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు,పంచాయతీలు, మున్సిపాలిటీ పరిధిలో చెత్త పేరుకుపోవడం వల్ల మురుగు నీటి కాలువలు (డ్రైనేజీలు) సరిగ్గా లేక వరద నీరు అంతా ఇళ్లల్లో కి చేరి దుర్వాసన వస్తుందన్నారు, దోమలగూడ ప్రబలుతున్నాయన్నారు, దానికి తోడు వీధిలైట్లు లేక గ్రామాలు అన్ని చిమ్మ చీకటిలో ఉన్నాయన్నారు, సంవత్సరం ఎంతో ఓపికగా విని పరిష్కారానికి క్రింది అధికారులకు ఆదేశాలు ఇవ్వడం పట్ల అదనపు కలెక్టర్ విద్యా చందనకి కర్నే బాబురావు కృతజ్ఞతలు తెలిపారు.

# లోతట్టు ప్రాంత ప్రజల అప్రమత్తంగా ఉండాలి బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత



భద్రాచలం జూలై 22 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లోని ఎస్సీ కాలనీలో బూర్గంపాడు మండలం జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ వర్షాల గోదావరి వరదల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు సమీపంలోని వాగులు వంకలు, పొంగి ప్రవహిస్తున్నాయి గోదావరి వరద కూడా రెండో ప్రమాదిక హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు, అత్యవసరమైతే తప్ప ఇంట్ల నుండి ఎవరు బయటకి రావద్దని వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని గోదావరి వరదను చూసేందుకు రావద్దని ఆమె చూసించారు లోతట్టు ప్రాంత ప్రజలు వరద మంపు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అధికారులు ఏర్పాటు చేసిన పునరవాస కేంద్రాలకు వెళ్లాలని ఆమె సూచించారు, వర్షాలతో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందందున అధికారులు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారులు చికిత్సకు అవసరమయ్యే మందులు అందుబాటులో ఉంచాలని ఆమె కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల బిఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు గోనెల నాని, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సాదిక్ పాషా, పలువురు పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెలలో ఇందిరమ్మ ఇండ్లు

**- పేద ప్రజల సంక్షేమమేసర్కార్ లక్ష్యం**
**- ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రుణమాఫీ**
**- వర్షాలనేపథ్యంలో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి.**
**- కలెక్టరేట్లలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలి**
**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




జిల్లా ప్రతినిధి: జులై 22 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం వచ్చేనెలలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అర్హుల ఎంపిక ప్రాసెస్ కొనసాగుతు న్నదని తెలిపారు. రైతులకు రూ.31వేల కోట్లతో రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా దేశంలో, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రుణమాఫీని అమలు చేస్తున్నట్టు స్పష్టం చేశారు.జిల్లా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపిక ప్రాసెస్ జరు గుతోందని, ఇండ్లు తప్పకుండా అందిస్తామన్నారు. ఆదివారం హైదరాబాద్ లో రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా మువ్వా విజయబాబు బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..విజయ బాబు తన పదవికి న్యాయం చేస్తాడనే నమ్మకం ఉన్నదన్నారు. దేశంలో, ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా రుణమాఫీ అర్హు లందరికీ ప్రభుత్వం చేస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో విస్తృతంగా కురుస్తున్న వర్షాల నేపథ్యం లో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి ఆదేశిం చారు. అన్ని జిల్లాల్లో వరద పరిస్థితులపై సమీక్షించారు. జిల్లా యంత్రాంగం సహాయ పునరావాస చర్యల్లో నిమగ్నమై, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవా లని ఆఫీసర్లను ఆదేశించారు. ప్రజలకు ప్రాణ, ఆస్తి నష్టం జర గకుండా రెస్క్యూ టీమ్ లు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను వినియో గించాలని సూచించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పనిచే యాలన్నారు. జిల్లాల్లో కలెక్టరేట్లలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేయాలని, పోలీస్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు.

# బట్ట మల్లయ్య గుంపులో ఆషాడమాస బోనాలు

**- దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బోనాల జాతర**
**- దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా**




జిల్లా ప్రతినిధి: జులై 22 (నిజం చెపుతాం) భద్రాద్రి జిల్లా అశ్వాపురం మండలంలోని బట్ట మల్లయ్య గుంపు గ్రామాల్లో బోనాల జాతర దానధర్మా ట్రస్ట్ ఆధ్వర్యంలో అంగరంగ వైభోగంగా జరిగింది. బట్ట మల్లయ్య గుంపు గ్రామం నుండే కాకుండా ఇతర చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.బోనాల ఉత్సవాన్ని కన్నులారా తిలకించడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రజలు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేకగా నిలిచే ఆషాడమాస బోనాలను బట్ట మల్లయ్య గుంపులో ప్రారంభించడం ఆనందంగా ఉందని, ఆషాడం అంటేనే బోనాల సీజన్ అని పల్లెల్లో అయితే ఇంటింటా పండుగే అని గంగమ్మ, పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ బోనాలతో పల్లె, పట్నం అనే తేడాలేకుండా ప్రతి గ్రామంలో ప్రతి చోటా బోనాల ఉత్సవాలు నిర్వహించుకుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.. ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని బట్ట మల్లయ్య గుంపులో బోనాల జాతరలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్, గ్రామ పెద్దలు ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ ... ఎమ్మెల్యే . కోరం




టేకులపల్లి జూలై 22 (నిజం చెబుతాం న్యూస్):టేకులపల్లి మండల కేంద్రంలోని ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం .కనకయ్య కళ్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. మండల పరిధిలోని 36 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఎస్ టి ,ఎస్ సి, బిసి లకు సంబంధించి 71 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పేద మహిళలకు పథకాన్ని కొనసాగించడం సంతోషకరమన్నారు. ఈ డబ్బులను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ మౌనిక, పిఎసిఎస్ చైర్మన్ లక్కీనేని. సురేందర్ రావు, టేకులపల్లి మండల తాసిల్దార్ .నాగభవాని, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బదిలీ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి





**- రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణ**

భద్రాచలం జూలై 22 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు అందరిని ఒకేసారి బదిలీ చేయటం ఆశ్చర్యానికి గురి వేస్తుందని ఏజెన్సీలో వైద్య రంగాన్ని బలోపేతం చేయాలంటే ఇప్పుడు ఉన్న డాక్టర్లతో పాటు నూతనంగా కొత్తవారిని నియమించి వైద్య సౌకర్యాలు భద్రాచలం మెరుగుపరిచే దశగా ప్రభుత్వం ఆలోచన చేయాలి కానీ ఉన్నటువంటి వైద్యులందరినీ ఒకేసారి బదిలీ చేయడం ద్వారా ఏజెన్సీ లో వైద్యం పేద ప్రజలకు అందక ప్రజలు నానా ఇబ్బందులు పడతారని తక్షణం బదిలీల ప్రకారం నిలిపివేసి భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యులను నియమించాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణ లు కోరారు.

# గోదావరి ముంగిట్లో పొంచి ఉన్న గ్రామం సంద్రపుల్లారెడ్డి నగర్



జిల్లా ప్రతినిధి: జులై 22 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బుర్గంపాడు మండలం. ఆ ప్రాంతాన్ని సిపిఎం పార్టీ బృందం ఆ గ్రామాన్ని సందర్శించారు టైం జరిగింది.ఆసందర్భంగా బూర్గంపాడు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సారపాక ప్రాంతంలో భాస్కర్ నగర్ దగ్గర ఎస్టి కాలనీ సంద్ర పుల్లారెడ్డి నగర్ గోదావరి ముంగిట్లో మునిగే మొదటి గ్రామం అని అన్నారు ఆ ప్రాంతాన్ని సందర్శిస్తున్న సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజా పొంద నాయకులు ముత్యాల సత్యనారాయణ గోదావరి వరదలకు మునిగే ప్రాంతంలో ఐటీడీఏ అధికారులు బూర్గంపాడు తాసిల్దారు గతంలో ఈ లోతట్టు ప్రాంతంలో చూపించి చేతులు దులుపుకున్నారని అన్నారు అందుకు మొదటిసారిగా గోదావరి వరదలకు 55 అడుగులు గోదావరి వస్తే మొదటిగా మునిగేది మేమే అని సిపిఎం పార్టీ బృందానికి తెలిపారు అందుకు అధికారులు వెంటనే ఆ ప్రాంతాన్ని సందర్శించాలని ఇప్పటికే గోదావరి 48 అడుగులు వచ్చిందని ఇంకా ఏడు అడుగులు గోదావరి వస్తే ఆ ప్రాంతాన్ని ముంచేస్తుందని ఆ గ్రామాన్ని పునరావస్తా కేంద్రాలకి పంపించాల్సిన అవసరం ఉంది అని అధికారులు ఆ ప్రాంతాన్ని సందర్శించాలని కోరుతున్నాం అదేవిధంగా సారపాక ప్రాంతంలో పాత సారపాక బసప్ప క్యాంపు ముందుగ గోదావరి పడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులూ ఆదురి నరసరావు రావుల పెల్లి ఈశ్వరరావు పసుపులేటి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు

# గర్భిణీ స్త్రీలను ఏరియా ఆసుపత్రికి తరలింపు



**- జిల్లా ఆరోగ్య శాఖ అధికారి.. భాస్కర్ నాయక్**

చర్ల జూలై 22 (నిజం న్యూస్) అధిక వర్షాల కారణంగా ముంపు ప్రాంతాలను ముందస్తు చర్యలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి భాస్కర్ నాయక్ ఆదేశాల మేరకు మండలంలోని సత్య నారాయణ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నెల రోజులలో కాన్పు సమయం ఉన్న గర్భిణీ స్త్రీలను డా.దివ్య నయన నేతృత్వం లో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి సోమవారం 12 మంది గర్భిణీలను తరలించడం జరిగిందన్నారు.వివిధ గ్రామాలనుండి క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఏజెన్సీ మండలాలకు ఇవ్వాలి,రోల్లపాడు చెరువును రిజర్వాయర్ గా మార్చాలని కోరుతూ తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన న్యూడెమోక్రసీ




టేకులపల్లి జూలై 22 (నిజం చెబుతాం న్యూస్):అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం దగ్గర కట్టిన సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ మండలాలకు వచ్చేటట్టుగా చూడాలని టేకులపల్లి మండలం రోల్లపాడు చెరువును రిజర్వాయర్ గా మార్చి ప్రతి ఎకరాకు నీళ్లు అందిటట్టుగా ఏజెన్సీలో చూడాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా రెండు న్యూడెమోక్రసీలు టేకులపల్లి తహసిల్దార్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం లిసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కామ్రేడ్ కల్తీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు డి.ప్రసాద్,న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి భూక్య హార్జ్యా, సొసైటీ చైర్మన్ లక్కీనేని సురేందర్ మాట్లాడుతూ పాత డిజైన్ ప్రకారం ఏడు లక్షల ఎకరాలకు ఈ జిల్లాలో సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లు వచ్చేటట్టు ఆరోజు చేశారని కానీ ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఒక్క చుక్క నీరు కూడా ఇవ్వకుండా ఈ ముగ్గురు మంత్రులు కలిసి గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే మళ్లీ ఈ నీళ్లను ఖమ్మం జిల్లా మైదాన ప్రాంతం తరలించడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని అందులో భాగంగానే జూలూరుపాడు మండలం వినోబా నగర్ గ్రామం దగ్గర హడావుడిగా 100 కోట్లతో కాలువ మంజూరు చేపించి ఈ సీతారామ ప్రాజెక్టు నీళ్లను తీసుకెళ్తున్నారని వారన్నారు. నీళ్లు నిధులు నియమకాల గురించే ఆంధ్ర వాళ్ళతో కోట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఆరోజు తెలంగాణ పార్టీ అన్యాయం చేసిందని దాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ కూడా ఆందోళన చేసి ఈరోజు కాంగ్రెస్ కూడా అధికారంలోకి వచ్చాక మైదాన ప్రాంతానికి నీళ్ళను తరలించడంలో అంతర్యం ఏమిటో చెప్పాలని వారు అన్నారు.సీతారామ ప్రాజెక్టు నీళ్లు జల సూత్రాలకు భిన్నంగా న్యాయ సూత్రాలకు భిన్నంగా ఎందుకు తరలిస్తున్నారు ఈ ముగ్గురు మంత్రులు చెప్పాలని వారి ప్రశ్నించారు.ముగ్గురు మంత్రులు మహిధన ప్రాంతానికి చెందిన వారు కావడంతో వారి భూముల కోసం సౌలభ్యం కోసం ఇక్కడున్న నీళ్లను ఇక్కడ ప్రజలకు కాదని అక్కడికి తీసుకు పోవడం ఏంటని ఏజెన్సీ మండలాల మీద ప్రజల మీద ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని వారి సందర్భంగా గుర్తు చేశారు.ఏజెన్సీలో చుట్టూ నీరు ఉన్న చుక్క దొరకని ఎడారి పంటగా భూములు మారిపోతుంటే ఇక్కడ అభివృద్ధి చేయాల్సిన మంత్రులు అభివృద్ధి నీళ్లను మళ్ళించడం ఏంటి అని వారన్నారు. టేకులపల్లి మండలం రోల్లపాడు చెరువును అటు బయ్యారం చెరువును రిజర్వాయర్ గా మారిస్తే ఏజెన్సీ మండలాలకు భద్రాద్రి కొత్తగూడెం మహబూబాద్ జిల్లాలకు నీరు అందించి ఏజెన్సీ ప్రాంతాలని మూడు పంటలు పండే విధంగా సస్యశ్యామలం చేయెుచ్చని వారు అన్నారు.తక్షణమే సీతారామ ప్రాజెక్టు నీళ్లను మైదాన ప్రాంతానికి పోనివ్వకుండా అధికారులు మంత్రులు పూలుకోవాలని ఏజెన్సీ మండలాలకు నీరు ఇచ్చిన తర్వాతనే మిగిలిన నీళ్ళని బయటకు తీసుకెళ్లాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు ఎట్టి నరసింహారావు గుగులోతు రామచంద్ర నర్సింగ్ వెంకట్రావు బీక్లా పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కూలి నిరాశ్రయులైన నిరుపేద కుటుంబానికి ఆశ్రయం కల్పించిన నవీన్ బాబు





జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జులై 22 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం విట్టల్ రావు నగర్ గ్రామంలోని గొంగళ విజయలక్ష్మి ఇళ్లు కూలిపోవటం తెలుసుకున్న నవీన్ బాబు తక్షణమే వారి కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం 50కేజీ ల బియ్యం నిత్యవసర సరుకులు ఇస్తూ కూలిన ప్రదేశంలోనే వారు ఉండుటకు ఒక రూము రేకుల షెడ్డు ఏర్పాటు చేస్తానని ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు అలాగే ప్రస్తుతం ఆ కుటుంబం నివసించడానికి ఇంటి కిరాయి కూడా అందిస్తానని ధైర్యం చెప్పారు.

# కరకగూడెం మార్గం మధ్యలో బంగారుగూడెం వద్దఉద్ధృతంగా ప్రవహిస్తున్న దుప్పితోగు వాగు



పినపాక జులై 22(నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక ఏడుల్లాబయ్యారం క్రాస్ రోడ్ నుండి కరకగూడెం వెళ్లి మార్గం మధ్య లో కరకగూడెం మండలం పినపాక మండలం సరిహద్దు ప్రాంతం బంగారుగూడెం, గోవిందాపురం మార్గమధ్యలో ఉధృతంగా ప్రవహిస్తున్న దుప్పితోగు వాగు, రహదారిపై ట్రాక్టర్ నిలిపివేసి ముందస్తుగా రాకపోకలు నిలిపివేసిన అధికారులు.రెవిన్యూ మరియు పోలీస్ శాఖ ల వారూ

## ప్రభుత్వ స్కూళ్లలో కంప్యూటర్ విద్యను పునః ప్రారంభించాలి



జూలై 22 నిజం చెపుతాం న్యూస్ వైరా వైరా నియోజకవర్గ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతంలో 2013 నుంచి కనుమరుగైన కంప్యూటర్ విద్యకాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనైనా ప్రభుత్వ బడిలో చదువుకునే ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విద్యను నేర్పించాలిపాడైపోయిన కంప్యూటర్లను తక్షణమే బాగు చేయాలిజూలూరుపాడు మండలంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఈ ఓగారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దెబ్బెందుల సాయికుమార్ మాట్లాడుత ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు కంప్యూటర్ విద్యను నేర్పించే దాంట్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు 2008 సంవత్సరంలో నాటి ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ హై స్కూల్ బడిలో చదువుకునే ప్రతి పేద విద్యార్థికి కంప్యూటర్ విద్యను అందించాలని,ప్రతి పాఠశాలకు 11కంప్యూటర్ల చొప్పున ఇచ్చిందని శిక్షణ ఇచ్చేందుకు ఒక వ్యక్తిని నియమించిందని ఈ వ్యవహారం అంతా ఒక కాంట్రాక్ట సంస్థకు అప్పజెప్పారని అన్నారు 2008 నుంచి 2013 వరకు కుదుర్చుకున్న ఒప్పందం మేరకు కాంట్రాక్టు సంస్థ 2013 వరకు ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ విద్య విద్యార్థులకు అందించారని అనంతరం టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కంప్యూటర్ విద్య ఊసే లేదని అన్నారు నిర్వహణలో లేని కారణంగా కంప్యూటర్లన్నీ తుప్పు పట్టి బూజు పట్టి పోయాయని పనిచేయడం లేదని అన్నారు నాటి నుంచి నేటి వరకు ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించడం లేదని ఇది అత్యంత దుర్మార్గం అని అన్నారు ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ ఎస్టీ బీసీ ఎంబీసీ మైనారిటీ ఓసీల్లోని నిరుపేదలు అధిక సంఖ్యలో ఉంటారని ఆ కుటుంబాలకు చెందిన విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారని ఆ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని సోయి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు ప్రస్తుత పరిస్థితుల్లో పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విద్య తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం వస్తుందని అన్నారు కాబట్టి ప్రజా ప్రభుత్వమని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రతి ప్రభుత్వ హై స్కూల్ పాఠశాలకి 50 కంప్యూటర్ లను ఇవ్వాలని శిక్షణ ఇచ్చేందుకు ముగ్గురు ఉపాధ్యాయులను ప్రభుత్వమే నియమించాలని ఈ బాధ్యత మొత్తం కాంట్రాక్టు సంస్థలకు అప్పగించకుండా ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు పాడైపోయిన కంప్యూటర్లను తక్షణమే బాగు చేయాలని ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రాల పవన్ కుమార్ మాదిగదిబ్బెందుల సాయికిరణ్ చాపల మడుగు చింటూ తదితరులు పాల్గొన్నారు


## రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగించాలి



**- మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రంగారెడ్డి**

భద్రాచలం జూలై 22 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాయల చంద్రశేఖర్ 50 ఏళ్లు పాటు భారత విప్లవోద్యమంలో ప్రజల కోసం ముఖ్యంగా రైతులు ఆదివాసీలు ఇతర పేదల కోసం అనేక త్యాగం చేశారని, ఈ క్రమంలో ఆయన నమ్మిన సిద్ధాంతం పాటుపడ్డారు . సోషలిజం కోసం కార్యకర్తలు, ప్రజలు పోరాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రంగారెడ్డిపిలుపునిచ్చారు.సోమవారం స్థానిక భద్రాచలం పార్టీ కార్యాలయంలో ఆకాల మృతి చెందిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, ఎక్స్ ఆఫీషియో మెంబర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్ చిత్ర పటానికి పుష్పగుచ్చాలుంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కే.రంగారెడ్డి,కల్పన.మాట్లాడుతూ. అమరుడు రాయల చంద్రశేఖర్ బాల్యం నుండే ఆయన పెదనాన్న రాయల వెంకట నారాయణ, సోదరుడు రాయల సుభాష్ చంద్రబోస్ బాటలో నడిచాడని, ఆనాటి నుండి నేటి వరకు 50 ఏళ్ల పాటు విప్లవొద్యమంలో కొనసాగరని తెలిపారు. 1972లో ఖమ్మంలో ఎస్సార్ అండ్ బీజేఎస్ఆర్ కళాశాలలో విద్యార్థి సంఘ ఎన్నికలలో సహాయ కార్యదర్శిగా గెలిచి, పి డి ఎస్ యు లో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని వారు తెలిపారు. 1975లో ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితం గడిపి పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దలాలలో పనిచేస్తూ పోడు భూముల కోసం పోరాటాలు చేశాడని వారు అన్నారు. పార్టీ ఇచ్చిన బాధ్యతల ప్రకారం ఖమ్మం, వరంగల్, పశ్చిమగోదావరి గుంటూరు, హైదరాబాద్ జిల్లాలలో బాధ్యతలు నిర్వహించాడని వారు తెలిపారు. ఎన్నో ఎన్కౌంటర్లో నుండి తప్పించుకున్నాడని, ఎల్లన్న ఎన్కౌంటర్ సందర్భంగా కూడా ప్రజలకి ధైర్యం చెప్పి నిలబెట్టాడని, ముఖ్యంగా ఇల్లందు ప్రాంతంలో చెరగని ముద్ర వేశారని ఆయన తెలిపారు. కాచనపల్లి, ముస్సి ఎన్కౌంటర్లో ఐదుగురు అమరులు చనిపోయినప్పుడు ప్రజలను నిలబెట్టరని వారు చెప్పారు. చంద్రశేఖర్ అన్న నమ్మిన సిద్ధాంతం కోసం ఆశయాల కోసం ప్రజలు కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు మునిగాల శివ ప్రశాంత్, కుమారి, కొట్టక్క మహేశ్వరి .తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ అరవింద నగర్ లో వ్యక్తి ఆత్మహత్య




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 22,( తెలంగాణ పత్రిక )రామంతపూర్ అరవింద నగర్ కాలనీలో నివాసముండే సంద మల్ల నగేష్ కు ముగ్గురు కుమారులు ఒక కూతురు ఉన్నారు కూతురు పెళ్లి అయిందని గత రెండు సంవత్సరాలుగా అరవింద నగర్ కాలనీలో ఉంటూ చందు మల్ల భాను ప్రకాష్ నగేష్ 30 సం చిన్న కుమారుడు వృత్తిరీత్యా డ్రైవర్ గా పనిచేస్తున్నాడు, వ్యక్తిగత కారణాల చేత సోమవారం సాయంత్రం ఏడు గంటలకు ఉరి వేసుకున్నట్లుగా తండ్రి సమాచారం ఇచ్చారని పోలీసులు తెలిపారు, అనంతరం పోస్టుమార్టం నిమిత్తము గాంధీ హాస్పిటల్కు శవాన్ని తరలించామని తెలిపారు,

## ప్రాంతంలో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**- అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించిన మంత్రి పొంగులేటి**

భద్రాచలం జూలై 22 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెండో ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తున్న భద్రాచల గోదావరి పరివాహక ప్రాంతాన్ని ఈరోజు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు .లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించలని,వారికీ కావాల్సిన సదుపాయాలని ఏర్పాటు చేయాలని.గోదావరి నది ఒడ్డున ఎన్డిఆర్ఎఫ్ బలగాలను లాంచీలు నాటు పడవలను అత్యవసర పరిస్థితి కోసం ఏర్పాటు చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొండీశెట్టి కృష్ణమూర్తి,రత్నం రమాకాంత్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, రాహుల్ గాంధీ సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, బంబోతుల రాజీవ్, యూత్ నాయకులు గాడి విజయ్,భాను తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఇన్నోవేటర్- 2024 పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ బ్యూరో జులై 22( నిజం చెబుతాం ప్రతినిధి) సోమవారం రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో 'ఇంటింటా ఇన్నోవేటర్ -2024' ఆరవ విడత కార్యక్రమపు పోస్టర్ ను కలెక్టరేట్ సమావేశం మందిరంలో అధికారులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలనుండి నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. సమస్య పరిష్కారానికి నూతన ఆవిష్కరణలు పుట్టుకొస్తాయని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆవిష్కర్తల మధ్య ఆరోగ్యవంతమైన పోటీ ఏర్పడుతుందని అన్నారు. ఆసక్తిగలవారు తమ నూతన ఆవిష్కరణలను ఆగస్టు 3వ తేదీ లోపు 9100678543 అనే నంబరుకు ఆవిష్కర్త యొక్క పేరు, చిరునామా, ఆవిష్కరణకు సంబంధించిన వివరాలు, ఫోటోలు, సంబంధిత వివరాలను వీడియో రూపంలో తీసి వాట్సప్ చేయాలని తెలిపారు. కలెక్టరేట్ లో ఆగస్టు 15వ తేదీన ఆవిష్కరణల యొక్క ప్రదర్శన, ఉత్తమ ఆవిష్కరణలను ఎంపిక చేసి బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని, నూతన ఆవిష్కర్తలను ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, డీఆర్డివో విజయలక్ష్మి, డీఏవో అంజి ప్రసాద్, డీఈవో రవీందర్ రెడ్డి, డిపిఆర్వో విష్ణువర్ధన్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి




**- రైతు సహకార బ్యాంకు చైర్మన్ మంచె పాండు యాదవ్.**

మహేశ్వరం, జూలై 22 నిజం, న్యూస్ ప్రతినిధి:షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని మహేశ్వరం రైతు సేవా సహకార బ్యాంకు చైర్మన్ మంచె పాండు యాదవ్ అన్నారు. సోమవారం రైతు సేవా సహకార సంఘం ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో 6476 మంది రైతులు 42 కోట్ల రుణాలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. మొదటి దాపాగా కేవలం 2034 మంది రైతులకు మాత్రమే 10, 75,99000 రూపాయల రుణ మాఫీ కావడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు 25 శాతం మాత్రమే పంట రుణాలు తీసుకొని రుణమాఫీకి అర్హత ఉండి కూడా ప్రభుత్వం విధించిన వివిధ కారణాల వల్ల అనేక మంది రుణమాఫీ పొందలేకపోతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం రుణమాఫీ విషయంలో షరతులు పెట్టి రైతులకు పంగనామాలు పెట్టే యోచనలో ప్రభుత్వం ఉందని ఆయన ఆరోపించారు. జూన్, జూలైలో రైతులకు రుణమాఫీ పేరుతో రైతుబంధును ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందని ఆయన తెలిపారు. రైతు బంధును సుమారు 7500 కోట్లు రైతుల ఖాతాలో జమ చేసేదని ఆయన అన్నారు. ఇప్పుడు రైతుబంధు ఇవ్వకుండా అందులో నుండి కేవలం 6098 కోట్లు మాత్రమే రుణమాఫీ చేసి రైతులకు మేలు చేస్తున్నట్లు గొప్పలు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటున్నారని ఆయన తెలిపారు. ఇది రైతులను వంచించడమేనని ఆయన పేర్కొన్నారు. రైతు బంధును, రైతు రుణ మాఫీని ఎటువంటి షరతులు లేకుండా రైతుల అకౌంట్లో నేరుగా వేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలో అందరూ రైతులకు రుణమాఫీ నుండి విముక్తి కలిగే వరకు రైతుల పక్షాన పోరాటాన్ని ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కడమోని ప్రభాకర్, పోల్కం బాలయ్య వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## స్మిత సబర్వాల్ వికలాంగులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి



**- ఆర్.పి.ఐ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ కో-ఆర్డినేటర్ టి. పద్మారావు.**

**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్.**

మహేశ్వరం, జూలై 22 నిజం, న్యూస్ ప్రతినిధి:ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ వికలాంగులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆర్.పి.ఐ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ కో-ఆర్డినేటర్ టి. పద్మారావు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్మితా సబర్వాల్ ఆమె మాటలు చట్టాలను, కోర్టులను తప్పుపట్టే విధంగా ఉన్నాయని వారు అన్నారు. వికలాంగులపై అవమానకరంగా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయని వాటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు అన్నారు. ముంబై కి చెందిన ప్రముఖ ఆంకాలజిస్ట్ సురేష్ అద్వానీ గురించి మీకు తెలుసా ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు పొందిన జైపాల్ రెడ్డి గురించి మీకు తెలియద మొదటి ర్యాంకర్ హీరా సింగల్ మీకు తెలియదా స్టీఫెన్ హాకింగ్ గురించి మీకు తెలియదా పైన పేర్కొన్న వారందరూ దివ్యాంగులే నని వారు అన్నారు. వారందరూ ఒక్కొక్క నైపుణ్యతతో పట్టుదలతో ఉన్నతమైన పదవులు పొందడమే గాక ఐఏఎస్, ఐపీఎస్ లకు ఆదర్శంగా నిలిచారని వారు అన్నారు. వారందరూ అద్భుతమైన నైపుణ్యాన్ని కలిగి ఉన్నారని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు ప్రత్యేక చట్టాలు రిజర్వేషన్లు కల్పిస్తున్న ఈ రోజులలో మీరు ఒక ఐఏఎస్ గా ఉన్నతమైన పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సబబు కాదని వారు తెలిపారు. అందచందాలను చూసి పదవులు ఇవ్వరని, వారి తెలివితేటలు నైపుణ్యాన్ని చూసి పదవులు ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. 2016 వికలాంగుల చట్టం ప్రకారం స్మిత సబర్వాల్ యావత్ వికలాంగులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా దళిత సంఘాలు, వికలాంగులతో కలిసి ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు.

## 26 లక్షల వ్యయంతో నూతన మంచినీటి పైప్ లైన్ పనుల కు శ్రీకారం



గండిపేట్, జులై 22 (నిజం చెపుతాం): గుడిమల్కాపూర్ డివిజన్లో 26 లక్షల వ్యయంతో మంచినీటి పైపు లైన్ పనులకు బిజెపి నాయకుడు దేవర వంశీ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్లోని ప్రజల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, నామ యాదగిరి, గంగాధర్, సుధాకర్ యాదవ్, సందేశ్ యాదవ్, శ్రీధర్ తో పాటు బస్సు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరికి ఇరువైపులా శాశ్విత ప్రాతిపదికన వరద ముంపు నివారణ చర్యలు చేపట్టండి



**- జిల్లా మంత్రివర్యులందరికీ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి విజ్ఞప్తి**

భద్రాచలం జూలై 22 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతీ సంవత్సరం వర్షాకాలం లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి తో పాటు వాగులు, వంకలు పోంగి పోర్లడం, భద్రాచలం పట్టణం తో పాటు గోదావరి నదికి ఇరువైపులా పంటపొలాలు ముంపుకు గురౌడం, ప్రజలు ఇబ్బందులు పడడం, జాగ్రత్తలు పాటించండి అంటూ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేయడం, ముఖ్యమంత్రుల ఆదేశాల మేరకు ముంపుకు గురైన నిర్వాసితులకు అధికారులు వసతి భోజన సౌకర్యాలు కల్పించడం అభినందనీయమే కానీ, మంత్రులు ముఖ్యమంత్రి రావడం అదిచేస్తాం ఇదిచేస్తాం అని గొప్పగా చెప్పడం వాగ్ధానాలు అమలుచేయకపోవడం, వానాకాలం తరువాత పట్టించుకోక పోవడం నాయకులకు పరిపాటిగా మారింది తప్ప ఈ ప్రాంతానికీ ప్రజలకు ఒరిగిందేమీ లేదని భద్రాద్రిప్రాంత పరిరక్షణసమితీ అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి పేర్కొన్నారుఅధికారులు మారుతున్నారు, ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప, కొత్త సీసాలో పాత సారాయిలాగా ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా నాయకులు వారే వుంటున్నారు కాబట్టి ఇప్పటికైనా వానలు వరదలు వాగ్దానాలు షరా మామూలే అని ప్రజలు భావించకుండా ప్రస్తుత కాంగ్రేసు ప్రభుత్వం లో కూడా కొనసాగుతున్న మంత్రి వర్యులు భద్రాద్రి ప్రాంతానికి శాశ్విత ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపజేసి, వరద ముంపు కు గోదావరి నదీ పరివాహక ప్రాంతాలు గురి కాకుండా భద్రాచలం పట్టణం వైపుతో పాటుగా, గోదావరి నదికి బూర్గంపహాడు రెడ్డిపాలెం సారపాక మోతే ఇరువెండి వైపు కూడా కరకట్ట నిర్మాణం చేపట్టి, శాశ్విత ప్రాతిపదికన నివారణ చర్యలు తీసుకోవలసినదిగా, పోలవరం ప్రాజెక్ట్ ముంపుకు గురౌతున్న బూర్గంపహాడ్ మండల ప్రాంతానికి ఆర్ఓఆర్.ప్యాకేజీవర్తింపజేసేందుకూ, తద్వారా భద్రాద్రి ప్రాంతాన్నీ ప్రజానీకాన్నీ కాపాడాలని ప్రస్తుత ప్రాతినిధ్యం వహిస్తున్న అవిభాజ్య ఖమ్మం జిల్లా మంత్రివర్యులందరికీ భద్రాద్రిప్రాంత పరిరక్షణసమితీ అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## జిల్లా ప్రజల సమస్యలను వెనువెంటనే పూర్తి చేయాలి



**- కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ బ్యూరో జూలై 22( నిజం చెబుతాం ప్రతినిధి) ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లాకలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆమె అర్జీలను స్వీకరించారు. విద్య, వైద్య, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, అలాగే సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా కోర్టు కేసులకు సంబంధించిన వివరాలను సమర్పించాలని అన్నారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ వారి హెచ్చరికల నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండి జిల్లా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గడ్ చందాలో పట్టపగలు ఇంట్లో దొంగతనం

లోకేశ్వరం , జూలై 22 (నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని గడ్చందా గ్రామానికి చెందిన అంబకంటి లావణ్య అనే ఆమె తన ఇంటికి తాళం వేసి ఆదివారం ఉదయం11.30 గంటల సమయంలో తన కుమారుని చూడడానికి ముధోల్ వెళ్లింది. అయితే సాయంత్రం 6 గంటలకు తిరిగి ఇంటికి రాగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి ఇంటి లోకి ప్రవేశించి బీరువా యొక్క తాళం పగలగొట్టి బీరువాలోని 35 గ్రాములు బంగారం మరియు నగదు రూ. 20000 మొత్తం విలువ రూ. 1,50,500 లను దొంగలించారు. అంబకంటి లావణ్య ఫిర్యాదు మేరకు లోకేశ్వరం ఏఎస్ఐ దిగంబర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అంబేద్కర్ నగర్ నూతన కమిటీ అధ్యక్షులుగా మాతాంగి రమేష్ కుమార్




గండిపేట్, జులై 22 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ అంబేద్కర్ నగర్ నూతన కమిటీ అధ్యక్షుడిగా మాతంగి రమేష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా అల్వాల నరేందర్ రావు, కోశాధికారిగా గడ్డం దర్శన్ గా ఎన్నికైనట్లు నూతన కమిటీ అధ్యక్షుడు మాతంగి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ బస్తీ కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్థానిక బస్తీవాసులు పాల్గొన్నారు.

## స్మితా సబర్వాల్ క్షమాపణ చెప్పాలి

**- జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు బొడ్డు శంకర్..**



మాడ్గుల 22 జులై (నిజం చెపుతాం):సివిల్ సర్వీసెస్ లో వికలాంగుల కోటపై అనుచిత వ్యాఖ్యలు చేసి వికలాంగులను అవమానించిన ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ వికలాంగులకు క్షమాపణ చెప్పాలని రంగారెడ్డి జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు బొడ్డు శంకర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం నిజం న్యూస్ తో మాట్లాడుతు సివిల్ సర్వీసెస్స్ ఉద్యోగాలకు వికలాంగులు అనర్హులని మాట్లాడటం సివిల్స్ లో వికలాంగుల కోట గురించి స్మితా సబర్వాల్ చేసిన వాఖ్యలను ఖండిన్నస్తున్నామని,వికలాంగుల రిజర్వేషన్ల గురించి మాట్లాడటానికి ఆమె ఎవరని ప్రశ్నించారు. ఎంతోమంది వికలాంగులు సివిల్స్ కు ఎంపికై సమాజానికి సేవలు అందిస్తున్నారని,అన్ని రంగాల్లో వికలాంగులు ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధించారని అన్నారు.ప్రపంచంలో గొప్ప సైంటిస్టుల్లో ఒకరు స్టీఫెన్ హాకింగ్ దివ్యాంగుడే,ఈరా సింఘాల్ అనే వికలాంగురాలు సివిల్స్ లో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించారని అన్నారు, ఎంతో అనుభవం ఉన్న ఒక ఐఏఎస్ అధికారి వికలాంగులపై అనుచిత వాక్యాలు చేయడం చాలా బాధాకరమని స్మితా సబర్వాల్ వాఖ్యలు వికలాంగులను కించపరిచే విధంగా ఉన్నాయని,సమస్త వికలాంగుల మనో భావాలు దెబ్బతిన్నాయని వెంటనే వికలాంగులకు స్మిత సబర్వాల్ క్షమాపణ చెప్పాలని బొడ్డు శంకర్ డిమాండ్ చేశారు.

## బస్సు సర్వీసును ప్రారంభించిన భీం భరత్






చేవెళ్ల, జూలై 22 (నిజం న్యూస్) :చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామం నుంచి మడికట్టు, సంకెపల్లి, అంతప్ప గూడెం, పర్వేద గ్రామాల మీదుగా శంకర్ పల్లి వరకు వెళ్లే ఆర్టీసీ బస్సు సర్వీసును కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీం భరత్ సోమవారం లాంఛనంగా పున: ప్రారంభించారు. రెండు, మూడేళ్ల నుంచి బస్సు సౌకర్యానికి నోచుకోని ఆ రూట్లలోని గ్రామ ప్రజలు బస్సు సర్వీసు మొదలు కావడంతో ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాల, కళాశాలలకు వెళ్లే తమ పిల్లలకు బస్సు సర్వీసు వల్ల చాలా మేలు జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. బస్సు సర్వీసును ప్రారంభించిన అనంతరం తంగడపల్లి స్టేజీ నుంచి ప్రయాణికులతో కలిసి శంకర్ పల్లి వరకు టికెట్టు కొనుగోలు చేసి అదే బస్సులో ప్రయాణించి ప్రయాణికులల్లో ఆనందం నింపారు. ఈ సందర్భంగా భీం భరత్ మాట్లాడుతూ.. తంగడపల్లి నుంచి శంకర్ పల్లి వరకు గతంలో ఆర్టీసీ బస్సు సర్వీసు నడిచేదని, రెండేళ్ల క్రితం నుంచి ఈ రూటులో బస్సు సర్వీసు రద్దయిందని, ప్రజల సౌకర్యం కోసం తిరిగి ఆ రూటులో బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మారుమూల గ్రామాల ప్రజలకు కల్పించాల్సిన రోడ్డు రవాణా సౌకర్యాలను గాలికొదిలేసిందని విమర్శించారు. ఈ బస్సు సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్య నారాయణ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల పీఎసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, నాయకులు అనంత్ రెడ్డి, శంకర్ పల్లి మండల కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, శంకర్ పల్లి మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకుల ఆరోపణలా



మాడ్గుల జులై 22(నిజం చెపుతాం):కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత పది సంవత్సరాల పాలనలో దేశంలో,రాష్ట్రంలో రైతులకు, నిరుద్యోగులకు, ఉద్యోగులకు ఎనలేని నష్టం జరిగిందని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలైన పియం కిసాన్ యోజన పథకానికి ఐటీ లను ముడిపెట్టి,ముక్కుపిండి సబ్సిడీ గ్యాస్,నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయకుండ కేంద్రం, రాష్ట్రంలో ఉద్యోగాలు నింపకుండ నీళ్ళు,నిధులు,నియామకాల పేరుతో,అధికారంలోకి వచ్చి,నీళ్ళ పేరుతో దోపిడి,నిధులు దుర్వినియోగంతో అప్పుల పాలు చేసి,నియామకాలను తుంగలో తొక్కి,కాలయాపనతో మభ్యపెట్టి ప్రజలను వంచించారని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కాట్ల యాదయ్య గౌడ్,కలకోండ తాజా మాజీ సర్పంచ్ రవిందర్ రెడ్డి ఆరోపించారు.వారు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మీ పరిపాలనతో ప్రజలు విసుగు చెంది ప్రస్తుత పాలన ప్రజాదీవెనతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి మాట తప్పని మడమ తిప్పని సర్కారు ఇచ్చిన హామీలను అంచెలంచెలుగా నెరవేరుస్తూ మన్ననలు పొందుతూ,ప్రజలు పాలాభిషేకాలు చేస్తుంటే,ఓర్వలేక అవాకులు చవాకులు విసురుతున్న మిమ్మల్ని ప్రజలు క్షమించరని వారు అన్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీల కతీతంగా ఇస్తున్న పథకాలు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, ఋణమాఫీ ఆరోగ్య శ్రీ, గృహ లక్ష్మి, లాంటి పథకాలు మీ కుటుంబాలు పొందడం లేదా అనిప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలాభిషేకంతోనే కాదని పట్టాభిషేకం ఇచ్చిన ప్రజలకు సేవ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి మీరు సహకరించక పోయినా పర్వాలేదు,కానీ అసత్యపు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ, గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ 3600 రోజులలో చేయని అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి 300 రోజులలోపే అమలు చేస్తే జీర్ణించుకోలేక అర్థరహితంగా మాట్లాడటం మీ అవివేకానికి నిదర్శనం అని వారు అన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఎదగాలి



చేవెళ్ల, జూలై 22 (నిజం న్యూస్) : యువత స్వయం ఉపాధితో ఎదగాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీం భరత్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో హైదరాబాద్ రోడ్డులో విజయ్, అజయ్ అను బ్రదర్స్ నూతనంగా ఏర్పాటు చేసిన మెడికేర్ ఫార్మసీ అనే మెడికల్ షాపును స్థానిక కాంగ్రెస్ నాయకులతో సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యమైన మందులు, సేవలతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. వినియోగదారులను చిరు నవ్వుతో పలకరిస్తూ వారి అభిమానాన్ని చూరగొనలన్నారు. షాపు యజమానులైన అన్నదమ్ములు విజయ్, అజయ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి, సొంత వ్యాపారంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల పీఎసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ గుప్తా, టేకులపల్లి శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, తిరుపతి, ఫార్మసీ నిర్వహకుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుదాం

**- తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ కాంటే కార్ మధుమోహన్.**



మహేశ్వరం, జూలై 22 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులోని రావిరాల లో మొక్కల పంపిణీ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ వెంకటరాముతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల్లలోని రెండో వార్డులో హెూం సీడ్ మొ క్కలను తుక్కుగూడ మున్సిపాలిటీ గ్రీన్ బడ్జెట్ ద్వారా ప్రతి ఇంటికి ఉచితంగా మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మొక్కలు మానవాళికి జీవనోపాదులని అన్నారు. నేడు సమాజంలో ఆక్సిజన్ లేక ఎంతోమంది వివిధ రకాల రోగాల బారిన పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి ఇంటికి రెండు మొక్కలను నాటి గ్రీన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్ రామ్ నాయక్, మేనేజర్ పర్వతాలు, ఏఈ భార్గవ్ రెడ్డి, ఆర్వో జంగయ్య, వార్డ్ ఆఫీసర్ మనోహర్, మరియు మున్సిపాలిటీ బిల్ కలెక్టర్, మహిళా సంఘాల ప్రతినిధులు గ్రామ మహిళలు యువకులు పాల్గొన్నారు.

## గద్దగూటి ఎట్టయ్య ముదిరాజ్ టీసీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక



మహేశ్వరం, జూలై 22 నిజం,న్యూస్ ప్రతినిధి: తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ ఎన్జీవో రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షునిగా మహేశ్వర%శీ% మండలంలోని మహేశ్వర%శీ% గ్రామ నివాసి తెలంగాణ హైకోర్టు ప్రముఖ న్యాయవాది గద్దగూటి ఎట్టయ్య ముదిరాజ్ ని ఎన్నిక చేసినట్టు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ నేడు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. సోమవారం తెలంగాణ టిసిసి కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణ సిటిజన్ కౌన్సిల్లో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణ, శాంతి, మతసామరస్యం, జాతీయ సమైక్యత, న్యాయపరమైన శిబిరాలలో పాల్గొన్నారు. న్యాయ శాస్త్రంలో ఉస్మానియా యూనివర్సిటీ లో ఎల్ఎల్ఎం, పీజీ పట్టా పొందారు. గతంలో రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ 104 లో న్యాయ సేవలు అందించారు. సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ, కంపెనీ, వినియోగదారుల ఫోరం, లేబర్ కోర్టు, బ్యాంకింగ్ ట్రిబ్యునల్ మరియు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు లో ఎంతో ప్రఖ్యాతి పొందారు. గ్రామీణ ప్రాంత యువతకు, విద్యార్థులకు విద్యావ్యాప్తికై ఉచిత విద్యాబోధన, న్యాయ సలహాలు అందిస్తూ వారిని చైతన్యవంతం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుడిగా విద్యార్థి విభాగంలో చురుకుగా తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్నారు.ప్రముఖ ప్రభుత్వ బ్యాంకింగ్ సంస్థలకు, ప్రైవేటు బ్యాంకింగ్ సంస్థలకు ప్యానల్ అడ్వైజర్ గా మరియు న్యాయ సలహాదారులుగా ఉన్నారు. ప్రస్తుతం హిందూ ఆచార్య సభ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా మహేశ్వరం మండల్ ముదిరాజ్ సంఘం ప్రచార కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ సభ్యులు గద్దగూటి ఎట్టయ్య ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీల డిక్లరేషన్ ఇవ్వాలని ఎమ్మార్వోకు వినతి

**- ఉప్పల్ ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ రావుల బాలకృష్ణ గౌడ్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 22,( నిజం న్యూస్)ఉప్పల్ నియోజకవర్గం బీజేపీ.ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ బీసీలకు ఎలక్షన్స్ కి ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని.. బిజెపి ఓబిసి మోర్చా ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ రావుల బాలకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎంఆర్ ఓ వాణి రెడ్డిని కలిసి వారికి విజ్ఞాపన పత్రాన్ని అందజేయడం జరిగింది. ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ మోర్చా ఉప్పల్ ఇంచార్జ్ సదానందం ముదిరాజ్ విచ్చేసి బీసీల డిమాండ్లపై వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈకార్యక్రమంలో ఉప్పల్ మాజీ వైస్ చైర్మన్ గొరిగె కృష్ణ.ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహంకాళి లక్ష్మణ్,బొంగు రమేష్ గౌడ్ గొనెఅంజయ్య.కార్పొరేటర్లు బండారు శ్రీవాణి,కక్కిరేణి చేతన,బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్.గీతాసెల్ రఘుపతి గౌడ్.డివిజన్ బిజెపి.ఓబిసి అధ్యక్షులు రెడ్డి గారి రెడ్డి,గోనె శ్రీకాంత్.వేముల తిరుపతయ్య. సురేష్.వర్కల రాజేందర్ గౌడ్.భరత్ రెడ్డి.రావుల.అంజయ్య.పటేల్.స్వామి యాదవ్.యాదగిరి.అశోక్.రమేష్ గౌడ్. రామరాజ్ గౌడ్.వీరస్వామి. బీజేపీ ఓబీసీ మోర్చా ఉప్పల్ నియోజకవర్గం నాయకులు.కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక వర్షాలకు కూలిన... ఇంటి గోడ





చర్లజూలై 22 (నిజం న్యూస్ ) ఎడతెరపులేని వర్షాలకు మండల గొల్ల గట్ట గ్రామానికి చెందిన బచ్చు లక్ష్మీనారాయణ నిరుపేద రేకుల ఇల్లు గోడ ఆదివారం రాత్రి కూలిపోయింది సమాచారాన్ని తెలుసుకున్న తహసిల్దార్ ఎం శ్రీనివాస్ సిబ్బందిని పంపి బాధితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు ఇంటి యజమాని రాజమ్మ తెలిపిన వివరాల ప్రకారం ఇంటి పక్కన ఉండే జెసిబి తో సుమారు 5 అడుగుల లోతు కాలువ తీయడంతో మట్టి కుంగి గోడ కూలిపోయినట్లు ఆమె తెలిపింది నిరుపేద కుటుంబానికి ప్రభుత్వాన్ని సహాయం అందేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.. సమాచారాన్ని ప్రభుత్వం దృష్టికి చేస్తామని నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా నా వంతు కృషి చేస్తానని తహసిల్దార్ తెలిపారు

## కొడుకు పుట్టినరోజు వేళా.. ఆలయ అభివృద్ధికి విరాళం



చేవెళ్ల, జూలై 22 (నిజం న్యూస్) : తన కొడుకు పుట్టినరోజును పురస్కరించుకుని ఓ తల్లి ఆలయ అభివృద్ధికి రూ.50 వేలు అందజేసి భక్తిని చాటారు. చేవెళ్ల మండల కేంద్రానికి చెందిన అత్తెల్లి భాగ్యమ్మ ఆధ్యాత్మిక చింతన కలిగినవారు. ఈ నేపథ్యంలో చేవెళ్ళ మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సోమవారం తన కొడుకు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రూ.50 వేలను దేవాలయ అర్చకులు అయ్యవారి వెంకటాచార్యులు, శేషాద్రిలకు విరాళంగా అందించారు. ఆలయ అభివృద్ధికి విరాళం చేసిన వారిని, వారి కుటుంబ సభ్యులను ఆ గ్రామస్తులు అభినందించారు. అనంతరం వారికి, వారి కుటుంబ సభ్యులకు శాలువాలు కప్పి సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు శ్రీనివాస్ గౌడ్, పాత్రికేయులు రఘు, సురేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత కోసమే మై ఆటో ఈజ్ సేఫ్ కార్యక్రమం



జిన్నారం జులై 22(నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం స్టేషన్ పరిధిలో సురక్షిత ప్రయాణం కోసం మై ఆటో ఈజ్ సేఫ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సి.ఐ సుధీర్ కుమార్, ఎస్.ఐ నాగలక్ష్మి ప్రయాణికులకు ఆటో డ్రైవర్ ఆటో డ్రైవర్ అనుచిత ప్రవర్తన లేదా వేధింపులు వంటి ఏవైనా సమస్యలు ఎదురైతే, వారు డ్రైవర్ సీటు వెనుక ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయవచ్చు. ఇది వారి మొబైల్ ఫోన్లలో ఆటో డ్రైవర్ గురించి సమాచారాన్నిస్తుంది. వివరాల స్క్రీన్‌షాట్ తీసుకొని ఫిర్యాదును సమర్పించడం ద్వారా, ప్రయాణికులు తమ సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చూసుకోవచ్చు అని తెలిపారు.

## ఎక్కడ చూసినా గంజాయి ఆవా




శేరిలింగంపల్లి, 22 జులై ( నిజాం చెపుతాం ) :- గంజాయి తరలిస్తున్న ముఠా అరెస్ట్ రెండు మూడు కిలోల గంజాయి స్వాదీనం మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను మియాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి దగ్గర నుంచి రెండు కిలోల గంజాయితోపాటు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ దుర్గా రామలింగ ప్రసాద్ తెలిపారు. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి మెట్రో స్టేషన్ దగ్గర పెట్రోలింగ్ లో భాగంగా ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన జగన్నాథ తార, లలిత్ బురిడీ, గోవింద్ బురిడీ గా చెప్పారని మియాపూర్ సీఐ అన్నారు. వీరు ఒరిస్సా నుంచి తీసుకొచ్చి నగరంలో అనేక చోట్ల గంజాయి విక్రయిస్తున్నట్లు ఆయన తెలిపారు.వీరిని అదుపులోకి తీసుకొని మరింత లోతుగా విచారణ చేపడుతున్నట్లు ఆయన అన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



చేవెళ్ల, జూలై 22 (నిజం న్యూస్) : హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారి మార్గంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం చెన్‌గోముల్ పోలీసు స్టేషన్ పరిధిలో లభ్యమైనట్లు చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆదివారం సాయంత్రం జాతీయ రహదారి పక్కన గల మిర్జాపూర్ గేటు సమీపంలోని మార్గంలో వెళుతున్న కొందరు ఓ వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. ఈ విషయమై పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు సుమారు 30 నుండి 35 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. మృతి చెందిన వ్యక్తి నల్లని ప్యాంటు, బ్లూ, గ్రీన్ గీతలు గల షర్టు ధరించి ఉన్నట్లు తెలిపారు. మృతుడిని ఎవరైన గుర్తిస్తే చెన్‌గోముల్ పోలీస్ స్టేషన్ నంబర్ 8712670024 కు సమాచారం ఇవ్వగలరని తెలిపారు. అతడి మృతికి గల కారణాలను ఆ పోలీసు స్టేషన్ వారు సేకరిస్తున్నట్లు సీఐ తెలిపారు.

## బీసీ డిక్లరేషన్ హామీ ఏమైంది



**- భారతీయ జనతా పార్టీ , ఓబీసీ మోర్చా నసురుల్లబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో ని రెవెన్యూ అధికారికి వినతిపత్రంఅందజేశారు**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం జులై 22 (నిజాం చెపుతాం న్యూస్)కామారెడ్డి జిల్లా నసురుల్లబాద్ మండలం భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మండల శాఖ ఆధ్వర్యంలో నసురుల్లబాద్ మండల తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి హనుమాండ్లు మాట్లాడుతూ..ఏడు నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి బీసీ డిక్లరేషన్ చెయ్యకుండా కాలయాపన చేస్తున్నాదాని అన్నారు..గొల్ల కురుమలకు అధికారం వచ్చిన తర్వాత వంద రోజుల్లోనే రెండవ దశ గొర్ల పంపిణీ చేస్తామని అన్నారు చెయ్యలేదు అని బిజెపి మండల అధ్యక్షులు సున్నం సాయిలు అన్నారు, బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బీసీ డిక్లరేషన్ ఏమంది. ఎంబీసీ కులాలకు ప్రభుత్వ మంత్రిత్వశాఖ ఏర్పాటు ఏమైంది,, బీసీ కులాలకు సమగ్ర అభివృద్ధి ఏమైంది.. గంగ పుత్రులకు చేపపిల్లల పంపిణీ ఏమైంది.. ముదిరాజ్.. గంగపుత్ర,, గౌడ్స్,,మున్నూరు కాపు,,పద్మశాలి,, రజక కులాలకు ఇచ్చిన హామీలు అమలు ఏమైనవి,,అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్,, కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి చందూరి హనుమాన్లు యాదవ్.. మండల అధ్యక్షులు సున్నం సాయిలు ముదిరాజ్.. ఓబీసి జిల్లా నాయకులు వడ్ల సతీష్.. ప్రధాన కార్యదర్శి మేకల రామన్నా యాదవ్..ఓబీసీ మండల అధ్యక్షులు అక్కం లక్షన్.. దళిత మోర్చా మోర్చా అధ్యక్షులు టీ, శేఖర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు యాదగిరి గౌడ్.. ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు.. భుత్ అధ్యక్షులు కంది పెద్ద మల్లేష్.. మనూరి సాయిలు,,టేకుర్లా పవన్.. బత్తిని రాజు.ఉశ్లేంగా గోపి.కొప్పుల సాయి తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## డివిజన్లో పర్యటించిన కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి

**- విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశం..**

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి.**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 22,( నిజం న్యూస్) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పలు కాలనీలలో స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పర్యటించారు.డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను సంబంధిత విద్యుత్ అధికారులకు వివరిస్తూ తక్షణమే సమస్యలు పరిష్కరించాలని అధికారులకు కార్పొరేటర్ ఆదేశించారు.కొన్ని కాలనీలలో విద్యుత్ అంతరాయం కలుగకుండా చెట్ల కొమ్మలను తొలగించాలని,అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు కొత్తగా వేయాలని , వర్షాలు పడుతున్న నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశిస్తూ, ప్రజలు వర్షాలు పడ్డప్పుడు అవసరమైతేనే బయటికి రావాలని, చిన్నపిల్లలు వృద్ధులు మహిళలు తగు జాగ్రత్తలు పాటించాలని డివిజన్ ప్రజలకు సింగిరెడ్డి పద్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.కార్పొరేటర్ తో పాటు విద్యుత్ అధికారులు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## వృక్షో రక్షితి రక్షితః నాకు నీవు (చెట్టు)రక్ష ,నేను నీకు( చెట్టు)రక్ష - ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ డా.ఆరిఫుద్దీన్.

**- మనం అందరం పర్యావరణ పరిరక్షణకు రక్ష.**

**- సమస్త మానవాళికి చెట్లే జీవనాధారం.**



కల్వకుర్తి జులై 22 ప్రతినిధి సిద్దిక్ (నిజం చెపుతాం ):-ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా చెట్లను పెంచాలని తద్వారా వాతావరణ సమతుల్యాన్ని పెంచడంతో పాటుగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యగా ఉండటానికి చెట్లు కృషి చేస్తాయని సామాజికవేత్త, ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఆరిఫుద్దీన్ సమస్త ప్రజానీకానికి తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ జన్మదిన సందర్భంగా, జాతీయ నాయకుల జయంతి,వర్ధంతి సందర్భంగా, ముఖ్య ,శుభ రోజుల సందర్భాలలో ,పండగ సందర్భాలలో ఏదో ఒక రోజు, ఏదో ఒక చోట కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని తెలిపారు. ఈ మహాయజ్ఞం లో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల తో పాటు అన్ని ప్రభుత్వ శాఖలు ముఖ్యంగా ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా వారు, యువత,విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు , పౌర సమాజం అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరినీ కోరారు. ఉన్నతమైన సమాజాన్ని నిర్మించడలో ప్రగతి ఫౌండేషన్ ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు.

## ఉప్పల్ ప్రాథమిక వైద్యశాలకు నూతన డాక్టర్గా సౌశీల్య



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 22, ( నిజం న్యూస్ ) ఉప్పల్ ప్రాథమిక వైద్యశాల యందు వైద్యాధికారిణిగా ఉన్న సౌందర్య లత స్థానంలో సౌశీల్య లాలాపేట్ నుండి ఉప్పల్ కు బదిలీపై వచ్చారు, ఇక్కడ పనిచేస్తున్న సౌందర్య లత ను మహబూబ్నగర్ కు ట్రాన్స్ఫర్ చేసినట్లుగా తెలిసింది,

## మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ పర్యటన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 22,( నిజం న్యూస్ ) హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ పలు అభివృద్ధి కార్యక్రమాల దృష్ట్యా జోనల్ కమిషనర్ కి అందించిన వినతిపత్రం దృష్ట్యా డివిజన్లో పర్యటించి ప్రభుత్వ స్థలాలను సందర్శించిన జోనల్ కమిషనర్. సోమవారము మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనుల దృష్ట్యా గౌరవ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కి డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ శనివారం నాడు సమర్పించిన వినతి పత్రం పరిశీలించి డివిజన్ పర్యటన చేసి ఆయా ప్రదేశాలను సందర్శించడం జరిగింది. ముఖ్యంగా హెచ్ బి కాలనీ మెయిన్ రోడ్డు లో శిధిలావస్థలో ఉన్న హెచ్ బీ కమ్యూనిటీ హాల్ భవనాన్ని డిస్మాండిల్ చేసి నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణం గురించి ఇంద్ర నగర్ కాలనీలో సిసి రోడ్లు, ఫేస్ వన్ రాజీవ్ పార్క్ లో పాడైనటువంటి జిమ్ పరికరాల స్థానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని బండబావి స్థలంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం గురించి తదితర అంశాలపై జోనల్ కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి వివరాలు తెలుసుకున్న జోన్ కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే కార్యచరణ చేపడుతామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ ముకుంద రెడ్డి, వార్డ్ ఆఫీసర్ షహనావాజ్, ఈఈ హరిలాల్ డీఈ రూప, ఏ ఈ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ చారి స్థానిక నాయకులు మధు ముదిరాజ్, వెంకటాచారి, ప్రతాప్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, నరసింహ గౌడ్, కృష్ణ, వాసు చారి, అంజి, చారి, శేఖర్ గౌడ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ డిక్లరేషన్ తక్షణమే అమలు చేయాలి

**- ఏనుగు సుదర్శన్ రెడ్డి**

**- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 నెలల్లోనే కులగణన చేస్తామన్న హామీ నెరవేర్చాలి,**

**- ఇచ్చిన మాట ప్రకారం బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చెయ్యాలి,**

**- బీసీ అభివృద్ధికి ఏటా ఇరవై వేల కోట్లు, ఐదేళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేస్తామన్న వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి,**

**- ప్రతి జిల్లాకు బీసీ భవనాన్ని ఏర్పాటు చేయాలి,**

**- అర్హులైన బీసీల అందరికీ రుణాలు ఇవ్వాలి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 22,( నిజం న్యూస్) కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ లో ప్రకటించినట్టుగా,తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన చేయాలని బిజెపి ఓబీసీ మూర్చ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ పిలుపుమేరకు ఘట్కేసర్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద గౌడ్ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రం రెడ్డి మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నుండే అమలయ్యే విధంగా ఇచ్చిన మాట ప్రకారం బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చెయ్యాలని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 నెలల్లోనే కులగణన చేస్తామని,స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు.కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య సాక్షిగా చేసిన కామారెడ్డి డిక్లరేషన్ లోని పై రెండు హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, పధఅధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ మండల, మున్సిపాలిటీల, కార్పొరేషన్ల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ జిహెచ్ఎంసి కార్యాలయంలో సీజనల్ డిసీజెస్ కంట్రోల్ పై అవగాహన

**- డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 22,( నిజం న్యూస్) సీజనల్ డిసీజెస్ కంట్రోల్ చేయడంలో భాగంగా జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో సోమవారం డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎంట మాలజీ విభాగం శానిటేషన్ విభాగం సిబ్బందిచే దోమలు అభివృద్ధి చెందుటకు అనుకూల పరిస్థితులు వాటి అభివృద్ధి నిరోధించుటకు కావలసిన చర్యలు దోమల వలన వచ్చే వ్యాధులు దోమకాటు భారీ నుండి రక్షించుకోవడానికి తీసుకోవలసిన చర్యల విషయమై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఫ్లెక్సీలు సంబంధిత అవగాహన వస్తువులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఇంటి పరిసరాలలో వర్షపు నీరు లేదా ఇతర మీరు నిలవకుండా టైర్లు పగిలిన కుండలు పగిలిన బకెట్లు కొబ్బరి చిప్పలు లాంటి వాటిలో వర్షపు నీరు నిలిచే ప్రమాదం ఉంది కావున రెండు మూడు రోజులకు ఒకసారి నీటిని తొలగించవలసిందిగా ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించవలసినదిగా దోమతెరలు వాడవలసినదిగా కిటికీలకు డోర్లకు మెష్ ఏర్పాటు తీసుకొని దోమల బారిన పడకుండా తద్వారా మలేరియా డెంగ్యూ లాంటి ప్రాణాంతక విష జ్వరాల బారిన పడకుండా సీజనల్ డిసీజెస్ బారిన పడకుండా మనల్ని మనము కాపాడుకోవలసిందిగా ఈ విషయాన్ని ఇరుగుపొరుగు వారికి స్నేహితులకు కూడా తెలియజేయవలసిందిగా తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తో పాటు శానిటేషన్ విభాగం చందన, ఎస్. డబ్ల్యూ. ఎం ఎం టమాలజీ విభాగం ఏ .ఈ . నరేష్ రెడ్డి , సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, ఎంట మాలజీ ఈఎఫ్ఏ అజయ్ కుమార్ పాల్గొన్నారు

## ఆల్ ఫోర్స్ స్కూల్లో బోనాల జాతర



మంచిర్యాల (నిజం చెబుతాం ) జులై 22 తెలంగాణ రాష్ట్రం సాంస్కృతికి బంగారు నిలయం అని మరియు పండుగల పట్ల ఉత్సాహాన్ని పెంపొందించేది తెలంగాణ రాష్ట్రమేనని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్థానిక కాలేజీ రోడ్లోని ఆల్ ఫోర్స్ స్మార్ట్ స్కూల్లో నిర్వహించినటువంటి బోనాల జాతరకు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు ప్రారంభానికి ముందు వారు మహంకాళి మాతకు పూజా కార్యక్రమాన్ని ఆచరించారు ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ దుర్గా దేవి చిత్రపటానికి మరియు బంగారు బోనానికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ఘనంగా ప్రారంభించారు వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి తల్లి పెద్దమ్మ దయవుంచమ్మా దీవెనలు ఇవ్వమ్మా, జగదాంబ భవాని శారద, పోతురాజుల విన్యాసాలు ఆకర్షింపచేశాయి పాఠశాల ప్రాంగణాన్ని వివిధ పూలతో మరియు బెలూన్లతో చాలా ఆకర్షణీయంగా అలంకరించారు సుమారు వందమంది వివిధ వేషాలతో విచ్చేసి పండుగ వాతావరణం తలపించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## భారీ వర్షాలకు ప్రజలు జాగ్రత్త వహించండి

**- నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్.**



నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయం జులై 22 ప్రతినిధి సిద్దిక్ (నిజం చెపుతాం ):-తెలంగాణ రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తున్న వేల నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రజలు తగ్గిన జాగ్రత్తలు నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాహనాలు సరైన స్థితిలో ఉండేలా చూసుకోవాలని, అధిక వేగంతో వాహనాలు నడపరాదని అన్నారు. లోతు ప్రాంతాలకు వెళ్లవద్దని, చెట్ల కింద పిడుగులు పడే అవకాశం ఉంది కాబట్టి చెట్టు కింద నిల్చో రాదని , ఎలక్ట్రిక్ పోల్స్ వద్ద అప్రమత్తంగా ఉండాలని, పొలం పనికి వెళ్లే వాళ్ళు గాని విష పురుగులు పాము కాటుకు గురై అవకాశం ఉంది కాబట్టి జాగ్రత్త వహించాలని అన్నారు. వర్షపు నీళ్ళు ఎక్కువగా ప్రవహించే మెయిన్ రోడ్ పక్కన ఉండే డ్రైనేజ్ మెయిన్ హోల్స్ వద్ద చిన్న పిల్లలు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. అని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ కోరారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన యెన్నం హాస్పిటల్స్ అధినేత డా.హరికాంత్ రెడ్డి



**- 4వ రోజు కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరాం.**

**- నిరుపేదలకు బాసటగా నిలుస్తూ నిస్వార్థంగా సేవలు చేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలు అభినందనీయం.**

కల్వకుర్తి వెల్దండ జులై 22 ప్రతినిధి సిద్దిక్ (నిజం చెపుతాం ):-కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలోని ఏ.వి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన యెన్నం హాస్పిటల్స్ అధినేత డా.హరికాంత్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల కోసం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిభిరం సేవలు అభినందనీయం అని, ఈనెల 27వ తేది వరకు ఈ కంటి వైద్య శిభిరం కొనసాగుతుంది అని,నియోజకవర్గ ప్రాంత ప్రజలు అందరు ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని,ఐక్యత ఫౌండేషన్ సేవలు ఇంకా ముందు ముందు మరిన్ని గొప్ప కార్యక్రమాలతో ముందుకు సాగాలని నిస్వార్థంగా సేవలు అందిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలు అభినందనీయం అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి తో పాటు ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,నరేందర్ గ ా డ ్ , వ ం ల ్ల య ్ ం య , ం ్ ఎ ే ం ష ్ నాయక్,కొండల్,గణేష్,హస్సన్,రఘు,శ్రీపతి,శేఖర్,శ్రీను,కళ్యణ్,మహేష్, రాహుల్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదగగా చెక్కుల పంపిణీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 22, (నిజం చెబుతాం):- ఆర్మూర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సోమవారం ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 146 మందికి చెక్కులను అందజేశారు. తమకు చెక్కులను అందజేసినందుకు గాను లబ్ధిదారులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రజావాణిలో చిలుక నగర్ స్మశాన వాటిక సమస్యపై డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుకు విన్నవించిన చిలుక నగర్ వాసులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 22,( నిజం న్యూస్ )సోమవారం ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జిహెచ్ఎంసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీజేపీ ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ ఆధ్వర్యంలో చిల్కానగర్ స్మశాన వాటికను మోడల్ స్మశాన వాటికగా నిర్మిస్తామని గత మూడు సంవత్సరాలుగా చెబుతున్నారే తప్ప పనులు ప్రారంభించడం లేదని, అక్కడ పరిస్థితులు అత్యంత దుర్భరంగా ఉన్నాయని, స్నానాల గదులు లేవని, నీళ్ళ వసతి లేదని, వర్షాకాలం వలన చెట్లు కాలు తీసి కాలు పెట్టే పరిస్థితి లేదని అధికారుల దృష్టికి తీసుకొని రావడం జరిగింది. వెంటనే పనులు చేపట్టని యెడల పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చిల్కానగర్ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు సానుకూలంగా స్పందిస్తూ జోనల్ కమిషనర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పనులు తొందర్లో మొదలుపెడతామని తెలియజేశారు. రానున్న బోనాల సందర్భంగా అక్కడక్కడ తవ్వి వదిలేసిన రోడ్లను, వెంటనే బాగు చేయాలని,ఓపెన్ నాలాలోని సిల్టును వెంటనే తీయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సంగి స్వామి యాదవ్, భరత్ రెడ్డి, రామరాజ్ యాదవ్ షామీర్పేట చంద్రయ్య, బోడ విద్యాసాగర్, పైడిపాల సాయిలు, పుప్పాల వెంకటేష్, వాసు, పురుషోత్తం రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## ఉప్పల్ మెట్రో స్టేషన్ లిఫ్ట్ వద్ద గోయి,పట్టించుకోని అధికారులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 22,( నిజం న్యూస్ ) ఉప్పల్ మెట్రో రైల్ స్టేషన్ దగ్గర లిఫ్ట్ ఎక్కడానికి ఏర్పాటు చేసిన ప్రధాన బస్సు దారిలో వర్షానికి రోడ్డు కొట్టుకుపోయి పెద్ద గోయిగా ఏర్పడి దాంట్లో వర్షం లేదు రహదారి వెంబడి నడిచే వారికి మెట్రో స్టేషన్ కు లిఫ్టో వెళ్లాలనుకునే వారికి చాలా ఇబ్బందిగా మారింది, నిత్యము వాహనాలు తెలుగే రోడ్డు కావడం చేత ్ర వ య ా ణి క ు ల క ు వాహనదారులకు చాలా ఇబ్బందిగా ఏర్పడిందని ,అయినా అధికారులు ఈ విషయాన్ని చూసి చూడనట్టుగా వదిలేశారని అంటున్నారు,